

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
+++

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ మంగళవారం 12-4-88 సంపుటం : 75 సంచిక : 12 పుటలు : 8 వెల : రు. 1.00

చర్మవ్యాధులకు
అతి గాఢంగా పనిచేసే
అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్
Amrutanjan Limited

పాక్ ప్రేలుడుపై ఉన్నతస్థాయిదర్యాప్తు

ఇస్లామాబాద్, ఏప్రిల్ 11 : సైదాబాద్ సైనిక శిబిరం ప్రేలుడు సంఘటన కారణాలు ఉన్నతస్థాయి సంఘం నిర్ధారించవలసి ఉంది. విద్రోహ చర్య ఈ ప్రేలుడుకు కారణమని తెలుస్తున్నది.

అఫ్ఘాన్ ముజాహిద్దీన్‌కు మందుగుండు సామాగ్రిని, ఆయుధాలు సప్లయి చేయడానికి ఈ శిబిరం ఉపయోగిస్తున్నారని తెలుస్తున్నది. ఈ ప్రమాదం జరిగిన సందర్భంలో అక్కడ పెక్కు ముజాహిద్దీన్ శిబిరాలు విలిచి ఉన్నాయట.

ఒక ట్రక్కులోని నింపుతున్న సామాగ్రికి నిప్పు అంటుకుని ఆ ప్రాంతానికి వ్యాపించి ప్రమాదానికి కారణమైంది.

విద్యుత్ కోతపట్ల అధికారులు మౌనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : రాష్ట్రంలో విద్యుత్ కోతపై అయోమయ పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ కోత గూర్చి ఆ శాఖ మంత్రి రాష్ట్ర విద్యుత్‌బోర్డు అధికారులను అడగగా వారు అసలు విషయాన్ని ఇదమిద్ధంగా చెప్పడం లేదు.

రోజూ సాయంత్రం 4నుండి 5-30 గంటల వరకు అగిపోయే విద్యుత్ సరఫరా గత రెండు రోజులుగా మధ్యాహ్నం 3గంటలకే ఆగిపోతోంది. ఈ కోతను పెంచారా అని బోర్డు అధికారులను ప్రశ్నిస్తుంటే వారు స్పష్టమైన సమాధానాలు చెప్పకుండా దాటవేస్తున్నారు.

వరంగల్‌లో అనధికారికంగా పెంచిన విద్యుత్ కోత ఫలితంగా అనేక పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి.

సాయంత్రం 5గంటల నుంచి 9 గంటలవరకు ఎయిర్ కండిషనర్లకు, వ్యాపార ప్రకటనలకు, ఫ్యాన్ ప్యాకెట్‌లకు విద్యుత్ సరఫరా ఉండదని ప్రకటించబడింది.

స్కూటరు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఏలూరు, ఏప్రిల్ 11 : శనివారం ఇక్కడ స్కూటరు మీద వెళ్తున్న ఇద్దరు వ్యక్తుల్ని బస్టాండ్‌వద్ద లారీ కొనగా వారు మృతి చెందారు.

చనిపోయినవారిలో మార్కండేయులు, కృష్ణమూర్తి వున్నారు. వారు సత్యంపాడునుంచి వస్తున్నారు. (వి)

శ్రీలంకలో ఎన్నికలు

కొలంబో, ఏప్రిల్ 11: శ్రీలంక అధికార యునైటెడ్ నేషనల్ పార్టీ తలపని తలంపుగా ఎన్నికలు జరిపించ కోరవచ్చునని మంత్రి శ్రీ సైలక్ సుదాని ఒక బహిరంగసభలో పేర్కొన్నట్టు వార్తాపత్రికలు నేడు ప్రచురించాయి.

1982లో నిర్వహించిన రెఫరెండంవంటిది ఇప్పుడు నిర్వహించడం ప్రభుత్వంకు అనుకూలమైనది కాదని ఆయన చెప్పాడు.

1977 లో ఎన్నికలు జరిగాయి. మూడునెలల క్రితం సీనియర్‌మంత్రి ఒకరు మంత్రి వర్గంనుండి రాజీనామా చేశారు. అధికారంలో ఉండే నైతిక అర్హత మంత్రి వర్గంకు లేదని అన్నారు. ఎన్నికలు 1988 డిసెంబరు 4, 1989 జనవరి 3వ తేదీకి మధ్య కాలంలో జరుగవచ్చు.

సార్వత్రిక ఎన్నికలకు మారుగా తాము రిఫరెండం నిర్వహించనున్నట్లు ఆయన అన్నారట.

సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రభుత్వ వ్యతిరేక శక్తులు విడిపోతాయి.

నాలుగు జాతీయ మండలాలకు ఎన్నికలు ఏప్రిల్ 28న జరుగవలసి ఉంది.

ఏలేరువద్ద కాలువలో శవం

ఏలేశ్వరం, ఏప్రిల్ 11 : ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్ట్ డి. సి. సి. సూయిడ్ కాలువ సమీపంలోని దానె గెడ్డ వాగువద్ద ఒక పురుష మృతదేహం ఉన్నట్టు పోలీసులకి సమాచారం అందింది.

జరుగుపు ఎత్తు ఉంది. ఇద్దరు బనీను, చుడ్డాలు, బంగ్యం కలిగి ఉన్నట్టు ఎస్.ఐ. శ్రీ టి. నాగేశ్వరరావు తెలిపారు. శవ మృతదేహం ఎవరిదయినదీ తెల్సుకోవడానికి పోలీసులు చర్యలు చేస్తున్నారు. శవ పరీక్షకు కాకినాడ ప్రభుత్వ వైద్యశాలకి తరలించినట్లు ఎస్.ఐ. తెలిపారు. (నబా)

ప్రభుత్వరంగ సంస్థలకు నష్టం వస్తే పదవులు ఖాళీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ఏ ప్రభుత్వ రంగ సంస్థకు నష్టం వచ్చినా అందుకు ఆ సంస్థ అధ్యక్షులు మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యత వహించాలనీ, అలాంటి వారిని తొలగిస్తామని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హెచ్చరించారు.

ప్రభుత్వ రంగసంస్థలు సమర్థవంతమైన పని చేయాలనే సదుద్దేశముతోనే మంచివారిని, విజ్ఞులను, నిపుణులను వాటికి అధ్యక్షులుగా ఎం. డి. లుగా నియమించామని గనుక బాధ్యత తరిగి వ్యవహరిస్తూ సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని ఆయన వారికి ఉద్బోధించారు.

వారివల్ల ఆ సంస్థకు ప్రయోజనం కలుగకపోగా నష్టాలు వస్తున్న పక్షంలో మంచానికి పట్టిన నల్లబంగారి ఆ సంస్థలను పట్టక పూర్వాని ఆ సంస్థలకు ద్రోహంచేస్తే మంచిదౌతుంది. అటువంటి వారు తమకుతామే ఆ పదవుల నుండి తప్పుకుంటే మంచిదని శ్రీ రామారావు స్పష్టంచేశారు.

ప్రభుత్వరంగ సంస్థల అధ్యక్షులు, ప్రధాన కార్యనిర్వాహకులు రాష్ట్రస్థాయి సమావేశం సోమవారం యిక్కడ జూబ్లీ హాలులో జరిగింది. ఈ సదస్సును ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ కార్మిక, గ్రామీణవర్గ సంక్షేమం, ప్రజాపంపిణీ, ప్రభుత్వరంగ సంస్థలు లాభకరంగా పనిచేయడమే తమ ధ్యేయమని చెప్పాడు.

ఈ సంస్థలలోని అధ్యక్షులు, ఎం. డి.లు, డైరెక్టర్లు తమ అధికారాలు, హక్కులగూర్చి ఆలోచించకుండా తమ సంస్థలు ఆదర్శప్రాయంగా పనిచేసేందుకు సమన్వయ భావంతో పనిచేయాలని మంచి పని చేసే హక్కు ప్రతివారికి వున్నదని ఆయన అన్నారు.

"నా ప్రభుత్వ" హితవును కోరేవాడు మీద, ప్రజలకు మీ వల్ల ఏ విధంగా మేలు జరుగుతుందో మీ మేధా శక్తితో చేయండి. ఈ నాటి అధికారముశాశ్వతం కాదు. అధ్యక్షులను అవమానించడం అన్యాయం. వారు సామాజిక వ్యక్తులు కాదు. సంస్థ నిర్వాహకులు ప్రతి పని యం అధ్యక్షులకు తెల్పారి, అవసరమైనప్పుడు సంస్థ పని తీరును వారు ప్రజలకు చెప్పగలిగి వుండాలి అని శ్రీ రామారావు అన్నాడు.

ప్రభుత్వ రంగంతో పరిశ్రమలు స్థాపించి, ఉద్దేశపూర్వకంగా వాటికి నష్టాలు తీసుకవచ్చే పరిశ్రమల యాజమాన్యాలను కార్మికులకు అప్పగించి నూతన శకాన్ని సృష్టించవలసిందిగా ముఖ్యమంత్రి వారిని కోరాడు.

ధనవంతులు, పలుకుబడిగల వారికి తొత్తులుగా వ్యవహరించే విధానం ఈ ప్రభుత్వానికి లేదని చెప్పే ధైర్యత మీపై వున్నదని ఆయన అన్నాడు.

ప్రభుత్వ రంగ సంస్థలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పిస్తూ ఈ సంస్థలు ఆదర్శం కావాలని అయితే కార్మికులకు సంస్థ నిర్వహణలోనేగాక యాజమాన్యంలో భాగస్వామ్యం యిచ్చినప్పుడే ఈ సంస్థ తనదనే అభిప్రాయం కార్మికులలో కలుగుతుందని ఆయన చెప్పాడు.

ప్రభుత్వరంగ సంస్థలను, వాటి పని తీరునుబట్టి కొత్త సంయుక్త రంగంకు అనగా వృత్తినిపుణులైన సమాజమాన్యం, వివిధ రకాలుగా కార్మికుల, ప్రభుత్వ సంయుక్త వాటాలతో నిర్వహించవలసి తాముకలలు గంటున్నట్లు శ్రీ రామారావు చెప్పాడు.

ఉత్పత్తినిబట్టి బోనసు చెల్లింపు విధానము వుండాలని ఆయన అన్నాడు. ఈ సంస్థలు ప్రతిఏటా ఆదాయ వ్యయాలను అడిట్ చేసుకోవడంలో తప్పేమిటని ఆయన ప్రశ్నిస్తూ, నష్టాలు రావడానికి గల కారణాలను తెలుసుకొని నష్టాలను అధిగమించడానికి కృషి చేయాలన్నాడు.

ఈ సంస్థలు యిష్టం వచ్చినట్లు ధనాన్ని వ్యయచేయకుండా పొదుపు చర్యలను పాటించాలని ఆయన కోరాడు.

పరిపాలనలో అన్నిరకాలుగా నూతన సాంకేతిక విధానాలను తీసుకురావాలని భావిస్తున్నామనీ, యిందుకు టెక్నాలజీ పర్చేసెస్ కార్పొరేషన్ ఏర్పాటుచేశామని, ప్రభుత్వరంగ సంస్థలు ఏ అధునాతన సాంకేతిక రంగాలలో ప్రవేశించాలో ప్రభుత్వరంగ సంస్థం నిర్వహణబోర్డు గుర్తించాలని ముఖ్యమంత్రి చెప్పాడు.

సిద్ధాంతాల ఆధారంగా స్వయం ప్రతిపత్తి ఇచ్చే విషయం నిర్ణయింపబడుతుందని, అయితే ప్రభుత్వ సంస్థలలో రాజకీయ జోక్యాన్ని ప్రభుత్వం సహించదని శ్రీ రామారావు స్పష్టంచేశాడు.

సంస్థలకు రావలసిన బకాయిలు సక్రమంగా వసూలుగాక కొన్ని సంస్థలు భారీలా పడుతున్నాయని ముఖ్యమంత్రి చెబుతూ బకాయిలవసూలుకు తగువర్యులు తీసుకోవాలని ఆయన కోరాడు.

ఈనాటి పరిస్థితిని వివరించానని, ఈ సంస్థలు సమర్థవంతంగా పని చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్‌కుమార్ స్వాగతం చెపుతూ ప్రభుత్వరంగసంస్థలపై రు 1000కోట్లు పెట్టుబడి పెట్టగా, అన్నీకలిపి రు.75 కోట్లు లాభాలను ఆర్జిస్తున్నాయని, ఇది తక్కువ మొత్తంకాదని అన్నాడు.

పి.ఐ.ఎం.టి. సత్యుడు శ్రీ యశస్వీ కూడా ప్రసంగించాడు. ఈ బోర్డు డైరెక్టర్ జనరల్ శ్రీ వేణుగోపాల్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. పబ్లిక్ పంపుతులు, రాష్ట్రప్రణాళిక అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు శ్రీ గోరంట్ల బుర్రయ్యచౌదరి హాజరయ్యారు.

ముఖ్యమంత్రి హెచ్చరిక

రాజ్‌కపూర్ — ఉత్తమ నటి అర్చన — ఉత్తమ నటుడు కమల్‌హాసన్

రాజ్‌కపూర్‌కు "దాదాఫాల్కే" అవార్డు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : భారత సినిమా పరిశ్రమకు చేసిన సేవకు గుర్తింపుగా యిచ్చే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఈ ఏడాది ప్రముఖ హిందీ చలన చిత్ర నటుడు, దర్శకుడు శ్రీ రాజ్‌కపూర్‌కు దక్కింది.

ఉత్తమ నటుడు అవార్డు కమల్ హాసన్‌కు, ఉత్తమ నటి అవార్డు అర్చనకు లభించాయి.

శ్రీ ఆదూరి గోపాలకృష్ణన్‌కు ఉత్తమ దర్శకుడు అవార్డు లభించింది.

35వ జాతీయ అవార్డులను సోమవారంనాడిక్కడ ప్రకటించారు.

"హలో ఢిల్లీ యా చేరాయేదాపోడన్ బాయ్" అనే మలయాళీ చిత్రానికి ఉత్తమ కథాచిత్రం అవార్డు లభించింది.

"నాయకన్" అనే తమిళ చిత్రం ద్వారా కమల్‌హాసన్‌కు, వీడు అనే తమిళ చిత్రంద్వారా అర్చనకు వరుసగా ఉత్తమ నటుడు, ఉత్తమనటి అవార్డులు లభించాయి.

సోమవారం నాడిక్కడ ఏర్పాటైన విలేఖరుల సమావేశంలో కేంద్రలేడియో, సమాచార శాఖామంత్రి శ్రీ హెచ్. కె. నగల్, జగన్ ఈ అవార్డులను ప్రకటించారు.

ఈ విలేఖరుల సమావేశానికి కథా చిత్రాల జ్యూరీ అధ్యక్షుడు శ్రీ క్యాంబెన్ శశి హాజరయ్యారు.

సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. కృష్ణకుమార్, కార్యదర్శి శ్రీ గోపీలరోహ చిత్రోత్సవాల డైరెక్టర్ దిల్లీలోగుప్త కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఉత్తమ సినిమా జర్నలిస్టు అవార్డు దిల్లీకి చెందిన ప్రా జేశ్వర్ మదన్‌కు దక్కింది.

కథాచిత్రాలకు సంబంధించి 115 చిత్రాలు, కథాచిత్రాలు కానివి 110 పోటీలో పాల్గొన్నాయి.

బెంగాలీ చిత్రం "ఏక్తి జిబన్"కు ఇందిరాగాంధీ అవార్డు లభించింది.

"స్వామి" టి.వి. చిత్రంలో నటించిన మంజునాథ్‌కు ఉత్తమ బాలనటుడి అవార్డు లభించింది.

మళయాళ చిత్రం "అనంతరం"కు దర్శకత్వం నెరపిన శ్రీ అదూరి గోపాలకృష్ణన్‌కు ఉత్తమ దర్శకుడు అవార్డు లభించింది.

'తమస్'కు నర్గిస్‌దత్ అవార్డు

దేశమంతటా వివాదానికి కారణమైన గోవింద్ నిహలానీ దర్శకత్వంలో రూపొందిన "తమస్" టి.వి. సీరియల్‌కు జాతీయ సమగ్రతపై తీయబడిన ఉత్తమ కథా చిత్రంగా "నర్గిస్‌దత్" అవార్డు పొందింది.

బంగారం పేరిట మోసం

కందుకూరు, ఏప్రిల్ 11 : ప్రకాశంజిల్లా కందుకూరు, పోలీసు సబ్‌డివిజన్‌కు పరిధిలోని పొన్నలూరు, కరిగిరి, దుబగుంట, పోకూరు, మహాదేవపురం, ఒంగోలు సబ్‌డివిజన్‌లోని చీమకుర్తి, దర్శి గ్రామాలకు చెందిన కొందరుమంది దొమ్మర, ఎరుకల కులాలకు చెందినవాడు బంగారం పేరిట ప్రజలను మోసగించి డబ్బుగడిస్తున్న సంఘటనలు తెలియవస్తున్నాయి.

వీరు నలుగురయిదుగురు ఒక ముఠాగా ఏర్పడి కొన్ని చెక్కదువ్వెనలు ఈరిపెనులు తయారు చేసుకొని మరికొంత సామాగ్రితో కడప, నెల్లూరు, గుంటూరు, ప్రకాశం, జిల్లా పేరాల పర్చూరు, అద్దంకి ప్రాంతాలకు, విజయవాడ, నాగార్జున సాగర్ ప్రాంతాలకు వెడతారు. దువ్వెనల అమ్మకం పేరిటవెడుతుంటారు. వీరు ఏగ్రామంవెళ్ళినాఅక్కడ నాలుగయిదురోజులు మించి ఉండరు.

ఆ సమయంలో అక్కడ గల గ్రామస్తులతో కొంత మందితో పరిచయం పెంచుకొని నమ్మకంగాఉంటారు. వారితోమాటల సందర్భంలో తమ ప్రాంతంలో బంగారం దొరుకుతుందని చెపుతారు. నవరత్నం అయిదారు వందలకే దొరుకుతుందంటారు. దొంగతనం చేసిన వారివద్ద బంగారం తక్కువ ధరకు లభిస్తుందని కొద్దిలాభంచూపుకొని తాము తిరిగి విక్రయిస్తామని చెపుతారు. అవసరమనుకుంటే తమ గ్రామం వచ్చిముందుగా బంగారం చూపుకోవచ్చు నంటారు.

బంగారంపై ఆశగలవాడు కొందరు వీరి గ్రామాలకు వెడతారట. అక్కడవాడు వీరికి మర్యాదలు చేస్తారు. మేరిమి బంగారం చూపి వీరికి నమ్మకం కలుగచేస్తారట.

అయితే ఈ ముఠావాడు ఈ బంగారం చూపించేది తమస్వగ్రామంలో కాక వేరేవూళ్ళలో చూపుతారట. అవి తమ గ్రామాలుగాకూడా చెప్పుకుంటారట.

బంగారం చూచి తృప్తిపడి తిరిగి వెళ్ళి కొద్దిరోజుల తరువాత డబ్బుతో వస్తారట. వారిని అప్పుడుకూడా గౌరవంగా చూస్తారు.

బంగారంను గుర్తలో మూటకట్టి టేబుల్‌పై ఉంచి వచ్చిన వ్యక్తి డబ్బు లెక్కపెట్టే సమయంలో అతనిని మాటలలో ఏమరచేట్లుచేసి అసలు బంగారం మూటను తీసి నకిలీ బంగారం మూటను ఉంచుతారట.

ముందుగానే పేరుకున్న పథకం ప్రకారం పోలీసులు వస్తున్నారని చెప్పి ఆ ముఠావాడు అక్కడ నుంచి పరారీ అవుతాడు. బంగారం కొన్న వ్యక్తి కూడా అక్కడ నుంచి ఎలాగో స్వగ్రామం చేరి మూటవిప్పి చూచుకుంటే అందులో ఉండేది అసలు బంగారం కాదు, నకిలీది అని తెలుసుకుంటాడు. ఈ మోసం విషయం పోలీసులకు ఫిర్యాదుచేయడానికి దొంగ బంగారం కొనడంకూడా నేరమేకదా! అందువలన ఇలాంటి మోసాలను పాలారణంగా పోలీసులకు ఫిర్యాదులువ్వడం లేదని తెలుస్తున్నది.

ఈ రకమైన మోసాలను అరికట్టడానికి పోలీసులు తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాడు.(నబా)

కువైట్ తిరస్కృతి

లార్నాకా, ఏప్రిల్ 11 : విమానానికి ఇంధనంనింపితే బందీలో 20 మందిని విడిచిపెడతామని విమానాన్ని దారి మళ్ళించిన హైజాకర్లు చేసిన ప్రతిపాదనను కువైట్ అధికారులు తిరస్కరించారు.

అంతకుముందు హైజాకర్లు ఇంధనం దాదింపడం మొదలు పెట్టారని, తెల్సిపోయినారని విమానంలోని స్లయిట్ ఇంజనీరు యిక్కడి విమానాశ్రయం కంట్రోల్ టవర్‌కు తెలిపాడు.

తరువాత పాలస్తీనా, సైప్రస్‌లకు చెందిన పర్యవర్తులు హైజాకర్ల నుంచి పరచేందుకు ప్రయత్నించారు.

తాము దారిమళ్ళించిన కువైట్ విమానానికి ఇంధనం నింపాలని, కువైట్‌లో పైడుచేసిన 17 మంది ఇరాన్ అనుకూలురను వదలి పెట్టాలని హైజాకర్లు కోరుతున్నారు.

అయితే హైజాకర్లు మొత్తబడుతున్నారని, తమ భద్రత గురించి ఎక్కువగా ఆందోళనచెందుతున్నారని అభిజ్ఞ వర్గాలు తెలిపాయి.

విమానాన్ని దారి మళ్ళించి, అందులోని 50 మంది ప్రయాణికులను బందీలుగాపట్టుకొని అదరోబాదలైంది.

క్రింద కార్పొలో నీళ్ళు లేవని కాబోలు, యీ సంబంధి నీటి పైపు పైనుంచి నన్నని దారగా "లీక్" అవుతున్నది! మంచి నీటి బకాయిలు కట్టేశాక కాబోలు యీ పాపాయి - ఈ "లీక్"ని "సామ్యు" చేసుకుంటున్నది- ఈ దృశ్యం శరత్ వార్షికోత్సవం చేసుకుంటున్న విజయవాడ పురపాలక సంస్థ ఆధ్వర్యంలో గల నీటి సప్లయి 'గాల్వా' రైపీస్ కాల్వ (హనుమాన్ పేట) వంతెనమీదది

ఎన్.టి.ఆర్. హటావేకు సన్నాహాలు పూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ఈనెల 12న ఎన్. టి. ఆర్. హటావో ఉద్యమం జరపడానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సర్వసన్నాహాలూ పూర్తిచేసింది.

ఈ ఉద్యమంలో భాగంగా ముఖ్యమంత్రి వ్యతిరేక నినాదాలతో రేపు నిరసన దరాదారులు జింబాబ్వా గ్రౌండ్సు నుండి సచివాలయానికి పెద్ద ఊరేగింపు జరుపుతారు.

రేపు మధ్యాహ్నం 2 గంటలకు జింబాబ్వా గ్రౌండ్స్ వద్ద ప్రారంభమయ్యే ఊరేగింపులో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి దాదాపు 50 వేల మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొంటారని భావిస్తున్నారు.

ఊరేగింపు అనంతరం బుద్ధభవన్లిమ వద్ద జహీరాంగ సభ జరుగుతుంది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వాలిన సూర్య భాస్కరరావు అధ్యక్షత వహించే ఈ సభలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జగన్ వెంగళరావు, అఖిలభారత యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ భోలాపాండే, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్. నారాయణరావు రాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ హనుమంతరావు సర్వులు ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు, ఆయన కుటుంబ సభ్యులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించాలని ఈ సమావేశంలో కోరతారని శ్రీ సూర్య భాస్కరరావు చెప్పాడు.

రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత కారణంగా అనేక పరిశ్రమలు మూతపడి వేలాది మంది నిరుద్యోగులయారని అందువల్ల ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్ తెచ్చుకొనేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలన్నాడు.

ప్రధాన భారతీయులలో సహా పారిశ్రామిక వేత్తలకు రాయితీలు కల్పించి, రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించడం ద్వారా నిరుద్యోగసమస్యను పరిష్కరించాలని ఆయన సూచించాడు.

ప్రస్తుతానికి ఈనెలాది ఇచ్చిన సహకార రుణాలను మాఫీ చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

1986లో వచ్చిన గోదావరి వరదల వల్ల పంటలు కోల్పోయిన రైతులకు పంటల బీమాపథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఒక్కరూపాయి చెల్లించలేదని ఆయన ఆరోపించాడు.

తె.దే. వారు బావిలోని కప్పలు

ఎన్.టి.ఆర్ హటావో ఉద్యమంచేసే ముందు కాంగ్రెస్‌వారు పంజాబ్‌లో శాంతి యాత్ర జరపాలని తెలుగుదేశం నాయకుడు శ్రీ రాజా ఇచ్చినసలహాను ప్రస్తావిస్తూ, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ గులామ్‌నబీ ఆజాద్ నాయకత్వంలో ఇదివరకే శాంతియాత్ర జరపడం జరిగిందని, దావిలోని కప్పలు మాదిరిగా ఉండే తెలుగుదేశం వారికిఇది తెలియకపోవడం శోచనీయమని శ్రీ సూర్య భాస్కరరావు అన్నాడు,

పంజాబ్‌లో శాంతియాత్ర చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి శ్రీ రామారావు హర్యానా శాసనసభ ఎన్నికలప్రచారానికి వెళ్ళాడు తప్ప పంజాబ్ వెళ్ళలేకపోయారని ఆయన విమర్శించాడు.

హర్యానా మంత్రివర్గం విస్తరణ

చండీగఢ్, ఏప్రిల్ 11 : హర్యానాలో శ్రీ దేవీలాల్ తమ మంత్రివర్గంను నేడు విస్తరించారు. ముగ్గురు క్యాబినెట్ మంత్రులను, ఇద్దరు సహాయ మంత్రులను ఇద్దరు ఉప మంత్రులను కొత్తగా నియమించారు.

కొత్త మంత్రులు చేత గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ కల్యాణ్ హుస్సేన్, ప్రొ. పరమానంద్, శ్రీ రామ్‌రామ్‌నారాయణ్ క్యాబినెట్ మంత్రులుగాను శ్రీ హర్ సింగ్, శ్రీ సీతారామసింగ్, సహాయ మంత్రులుగాను శ్రీ లక్ష్మణ్ కాంబోజ్, శ్రీ ఆర్. సహదేవ్ క్యాగి ఉప మంత్రులుగాను నియుక్తులయ్యారు.

ఈ క్షణం వార్త

విజయవాడ, ఏప్రిల్ 11 :

విజయవాడ - 102.9

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : రాష్ట్రంలో నక్సలైట్ల కార్యకలాపాలను 1990 నాటికి అంతమొందిస్తామని హోంశాఖ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు.

రాష్ట్రంలోనిర్ధారంపరమైనవక్సలైట్లు ఎవరూ లేరని ప్రస్తుతం నక్సలైట్లుగా చెప్పబడుతున్న వారంతా గూండాలు, దాదా, దారి దోపిడీదారులేనని సోమవారంనాడు సచివాలయంలో పత్రికా విలేఖరులతో హోంమంత్రి అన్నారు.

నక్సలైట్ల కార్యకలాపాలను నిరోధించడానికి సిలర్‌నికి చెందిన మూడు కంపెనీలు వున్నాయని వాటిని తూర్పు గోదావరి, విశాఖ,అనిలాదాద్ జిల్లాలో వుంచామని, వాటికి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో సమన్వయం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపాడు.

జిల్లా పరిశ్రమల కార్పొరేషన్ ఏర్పాటుచేసే ప్రతిపాదన అతిత్వరలో కార్యరూపం దాల్చనున్నదని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ ప్రాజెక్టు పనులను తయారు చేయడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమిస్తున్నట్లు ఆయన తెలిపాడు.

"90 నాటికి నక్సలైట్లను అంతమొందిస్తాం:" కోడెల

ప్రభుత్వంపైఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ పరిశ్రమం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

జైళ్ళలోయావజ్జీవకారాగారశిక్షఅనుభవిస్తున్న వైదేశి కుటుంబం సంక్షేమానికి ఈ కార్పొరేషన్ ఉపయోగపడుతుందని ఆయన అన్నాడు.

హోంగార్డులకు ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపాడు.

హోంగార్డుల ఇచ్చే దినసరిదీనాన్ని 15నుంచి 22 రూపాయలకు పెంచాలని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని ఆయన చెప్పాడు.

విజయవాడ సమీపంలో రేపిన మరణహోమ్య పరకం ప్రకారమే జరిగిందని, ఈ కేసు పరిశోధనలో జాప్యం అయినందుచేత సాక్ష్య పరిశోధన నీరుగారిపోతుందని అనుకోవడం పొరపాటని ఆయన అన్నాడు.

ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లకు తమిళనాడులోమాదిరి కాని, పంజాబ్‌లో మాదిరిగా ఉగ్రవాదులతో సంబంధాలు లేవని హోంమంత్రి అన్నాడు.

బస్సు ప్రమాదంలో 42 మంది మృతి

బాంకాక్, ఏప్రిల్ 10 : ఆదివారం నాడు ఉత్తరథాయిలాండ్‌లో ఒక కొండలో ఒక బస్సు పడిపోవటంతో 42 మంది చనిపోగా మరో 12మంది గాయపడ్డారు.

వంతెనపై వెడుతుండగా బస్సుపైదు ప్రేలిపోవడంలో బస్సు అదుపు తప్పిందని థాయిలాండ్ రేడియో తెలిపింది.

'హటావో' ఉద్యమాన్ని ప్రతిఘటిస్తే ఎదిరిస్తాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలి "ఎన్.టి.ఆర్. హటావో" ఉద్యమాన్ని తెలుగు దేశం పార్టీ ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తే యువజన కాంగ్రెస్ ఎదుర్కొనడానికి వెనుకడేయదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. సూర్యధన్యకరావు హెచ్చరించారు.

మరో జలియన్ వాలాబాగ్ లాంటి ఉపద్రవాలు క్షాపకం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించినా ఎన్.టి.ఆర్ హటావో ఉద్యమం ఆగదని శ్రీ ధన్యకరావు ఆదివారం ఒక పత్రికాప్రకటనలో స్పష్టం చేశాడు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచని తెలుగుదేశం ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే హక్కు ఎక్కడ వుందని ఆయన ప్రశ్నించాడు. ఈ ఉద్యమంపై గత 3 రోజులుగా ముఖ్యమంత్రి, ఆయన అనుయాయులు చేస్తున్న ప్రకటనలను ప్రస్తావిస్తూ రాష్ట్రంలో అవినీతిలో వుండి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీకి వ్యతిరేకంగా జరిగిన శ్రమదర్శనాలు, మొన్న ధారవర్ బంద్‌కు ఇచ్చిన పిలుపును మరచిపోయారా? అని ఆయన అడిగాడు.

అవినీతికి ఆలవాలమైన తెలుగుదేశం పరిపాలన, అల్లుళ్ళపాలన వద్దు అని ప్రజలకు తెలియజెప్పేందుకు యువజన కాంగ్రెస్ ఈ ఉద్యమం చేపడితే దానిని ప్రతిఘటించవలసిందిగా ముఖ్యమంత్రి తన పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టడం విరికివాళ్ళంకిణమని శ్రీ సూర్యధన్యకరావు నిమర్శించాడు.

అవినీతిపాలన, రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడం, పరకట్టదారులు పెరుగుదల, రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యుత్ కొరత, దానివలితంగా అనేక పరిశ్రమలు మూతపడి నేలవిమంది ఉపాధి కోల్పోవడం ఈ ప్రభుత్వ హయాంలో జరిగాయని ఆయన అన్నాడు. పూర్తి కావలసిన శ్రీశైలం, ఏలేరు రిజర్వాయర్ పనులు నత్తనడక నడుస్తున్నాయని అన్నాడు.

విజయవాడ - బందరు పాసింజరు రైళ్ల పునరుద్ధరణ

హైదరాబాద్, ఏప్రిల్ 11 : మచిలీపట్నం - విజయవాడ పాసింజరు రైలు ఆదివారంనుండి పునరుద్ధరింపబడింది. అదే విధంగా విజయవాడ-మచిలీపట్నం పాసింజరు రైలు కూడా పునరుద్ధరింపబడింది.

ఈ పాసింజరురైలు (517) విజయవాడ-గుడివాడ మధ్య పాక్షికంగా రద్దు చేయబడివున్నది.

హటావో ఉద్యమం రాజకీయ నాటకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎలక్టెడ్ ఎన్.టి.ఆర్. హటావో ఉద్యమం రాజకీయ నాటకమని, తెలుగుదేశంపార్టీ హైదరాబాద్ నగర ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. రాజేందర్ విమర్శించారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు పై కాంగ్రెస్‌పార్టీ అసత్య ప్రచారం చేయడం, ఎన్.టి.ఆర్. హటావో ఉద్యమం చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని శ్రీ రాజేందర్ అన్నాడు.

కేంద్రప్రభుత్వంలో బోఫోర్స్, ఫెయిర్‌ఫాక్స్ కుంభకోణాలనుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికే కాంగ్రెస్ ఈ ఉద్యమం చేస్తోందని ఆయన విమర్శించాడు.

ముఖ్యమంత్రిపై నిరాధారమైన తప్పుడు కేసులుపెట్టి, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన శ్రీ రామారావును తొలగించ ప్రయత్నిస్తే రాష్ట్ర ప్రజలు ఎంతమాత్రం సహించరని శ్రీ రాజేందర్ కాంగ్రెస్‌వాదులను హెచ్చరించాడు. శాసనసభ ఎన్నికలలో పోరాడేందుకు మరో రెండేళ్లు వేచి వుండవలసిందిగా ఆయన కాంగ్రెస్‌వారికి సలహా ఇచ్చాడు.

ఇటువంటి ఉద్వేగింపులవల్ల తమ శక్తిని దుర్వినియోగం చేసుకోవద్దని, ఎన్.టి.ఆర్. హటావో ఉద్యమాన్ని విరమించుకోమని ఆయన కాంగ్రెస్ వారికి విజ్ఞప్తి చేశాడు.

ఈ ఉద్యమానికి బదులు వంతాట్, శ్రీలంక వెళ్ళి కాంతి యాత్రలు జరపవలసిందిగా ఆయన కాంగ్రెస్ వారికి సలహా ఇచ్చాడు.

సెప్టెంబరుకు ఏలేరు రిజర్వాయర్ పూర్తి

(కందుకూరి శ్రీరాములు)

రాజమండ్రి, ఏప్రిల్ 11 : సుమారు 220 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంకానున్న ఏలేరు రిజర్వాయర్ పథకం ఈ ఏడాది సెప్టెంబరునాటికి పూర్తికానున్నదని చీఫ్ ఇంజనీర్ శ్రీ పగడాల మదనగోపాల్ నేడు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ రిజర్వాయరు పథకంవలన విశాఖ ఉక్కు, కర్మాగారానికి, మరికొన్ని అనుబంధ పరిశ్రమలకే కాకుండా, ప్రజలకు మంచినీటిసరఫరాకూడా జరుగుతుందని ఆయన చెప్పారు.

ఏలేశ్వరంనుండి విశాఖపట్నంవరకు 153 కిలోమీటర్ల పొడవు ఉంటే కాలువలో ఇంతవరకు 103 కిలోమీటర్ల పొడవు పూర్తికాగా ఇంకా 50 కిలోమీటర్లు పూర్తికావలసిఉంది.

కాలవ నిర్మాణంలో మధ్యలో ఉండే ఖాళీలు పూరించే కార్యక్రమంవల్లనే ఇంతవరకు జాప్యం జరిగిందని అయితే అదికూడా జూన్, జూలై నాటికి పూర్తి కాగలదని శ్రీ మదనగోపాల్ చెప్పాడు.

ఉక్కు కర్మాగారానికి నీటి సరఫరా జరగడం వలన పంటపొలాలకు సాగునీటి సరఫరా ఉండదేమోనని రైతులు ఆందోళన చెందవలసిన అవసరంలేదని 65 వేల ఎకరాలకు మాత్రమే కాకుండా కాలువ ద్వారా మరో 40 వేల ఎకరాలకు నీటి సరఫరా జరగగలదని శ్రీ మదన్ గోపాల్ హామీ ఇచ్చాడు.

ఈ ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయం రు. 220కోట్లకాగా 1986 నాటికి 80కోట్లు 88నాటికి ఇంకో 65 కోట్లు ఖర్చుకాగా నూతన సాంకేతిక విధానంవలన 14కోట్లరూపాయల వ్యయం తగ్గిందని ప్రభుత్వం ఈ సంవత్సరం 20 కోట్లు కేటాయించిందని అవసరమైతే కేంద్రాన్ని మరో 20కోట్ల సహాయం కోరగలమని ఆయనచెప్పాడు.

పెళ్ళికూతురు, రాజకీయాలకు లంకె తెలవనదానికి వివర్సనం— స్వర్గీయ అంజయ్య కుమారుడు చి॥ శ్రీనివాస్‌రెడ్డికి చిరకాల కాపవత్యుడు డాక్టర్ రవీంద్రనాథ్ కుమార్తె చి॥ సౌ॥ హరితతో ఆదివారం హైదరాబాద్‌లో మనంగా జరిగిన వివాహమే. ఈ వివాహానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ వరదస్వామి, జవర్, కె.వి. కృష్ణారావు, కుముద్‌బెన్‌జోషి, శ్రీ జంగం వెంగళరావు, శ్రీ నారాయణరావులు హాజరయ్యారు.

అధ్యాపకులలో నిస్పృహ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : చిత్తు కాలంగా ఆపరిష్కృతంగా వున్న కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంవల్ల కళాశాల అధ్యాపకులలో నిస్పృహ పెరిగిపోతోందని, ఇందువల్ల ఉన్నత విద్యలో సంక్షోభం ఏర్పడగలదని ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశం ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

కళాశాల ఉపాధ్యాయులకు పెంచిన డి.ఏ.ని, యు.జి.సి వేతన స్కేళ్ళను తప్పకుండా అమలుచేయడానికి ఉత్తర్వులు జారీచేయవలసిందిగా కళాశాల అధ్యాపకుల సర్వసభ్య సమావేశం ముఖ్యమంత్రిని కోరింది. లెక్చరర్ల వేతనాలోగల వ్యత్యాసాన్ని రాంగించాలని వారిని జి. ఓ. 309 నుండి మినహాయించాలనికూడా ముఖ్యమంత్రిని కోరింది.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం 17వ వార్షిక సమావేశం శనివారం శ్రీ వి.సత్యనారాయణఅధ్యక్షతన జరిగింది.

విద్యామంత్రి శ్రీ వి. ఇంద్రారెడ్డి ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ,కళాశాల ఉపాధ్యాయుల శ్రేయస్సును పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుందని హామీ ఇచ్చాడు.

ఉన్నత విద్యాశాఖ సమర్థవంతంగా పనిచేసేందుకు జిల్లా స్థాయిలో కార్యాలయాలు ఏర్పాటుచేయాలనుకొంటున్నట్లు మంత్రి చెప్పాడు.

ఈ సంఘానికి 1988వ సంవత్సరానికి శ్రీ వి. నారాయణరావు అధ్యక్షుడుగా, శ్రీ వి. సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిగా, శ్రీయుతులు ఎ. రామయ్య, ఎమ్. భువన మోహనరావు, సి. భాస్కర చౌదరి ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు జె. దాసస్వామి, ఎస్. బాపూజీ, వి. ఎమ్, రామకృష్ణారెడ్డి కార్యదర్శులుగా, శ్రీ కె. టి. వెంకటాచారి ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఎ.ఎస్.ఎల్.వి. రాకెట్ ప్రయోగానికి సన్నాహాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : శ్రీహరికోట కేంద్రంనుండి ఎ.ఎస్ ఎల్ వి-డి2 రాకెట్‌ను వచ్చేనెలలో ప్రయోగించే సన్నాహాలు తుది ఘట్టానికి చేరుకున్నాయి.

ఈ ఉపగ్రహప్రయోగ శకటానికి అవసరమైన మోటార్లు, నాజిల్స్ సిద్ధంగా ఉన్నాయి.

ప్రోస్-1 ఉపగ్రహంతో గతవీడాది మార్చి 24న శ్రీహరికోట నుండి ప్రయోగించబడిన ఎ ఎస్ ఎల్ వి-డి 1 రాకెట్ విఫలమైంది.

స్ట్రాప్ ఆన్ మోటార్లు అంటుకున్న కరువాత రాకెట్ ఆకాశంలోకి దూసుకు వెళ్ళింది. అయితే కరువాత ఆ దశలో ఇగ్నేషన్ అదేవాన్ని కంప్యూటర్ అందుకోలేదు. దానితో రాకెట్ అదుపు తప్పి బంగాళాఖాతంలో కూలిపోయింది.

గతంలో జరిగిన వైఫల్యానికి కారణాలను నిపుణుల కమిటీ విశ్లేషణ జరిపింది. ఈ కమిటీ చేసిన సూచనలను బట్టి ఈ రెండవ ప్రయోగ శకటాన్ని ఇంజనీర్లు రూపొందించారు. అవసరమైన మార్పులు చేర్పులు చేశారు, వివిధ యంత్రాల పనితీరును పరీక్షించి చూశారు

250కిలోల బరువుగల ఉపగ్రహాలను భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో కూడ్యలో ప్రవేశపెట్టడానికి తక్కువ ఖర్చుతో ఎ. ఎస్. ఎల్. వి. రాకెట్ నిర్మాణానికి ఉపక్రమించడం జరిగింది.

ఎ ఎస్ ఎల్ వి డి2 రాకెట్‌పైస్కోప్ 2 ఉపగ్రహాల్ని పంపి ప్రయోగిస్తారు, జర్మన్ ఎరోస్పేస్ రీసెర్చి సంస్థసహకార గ్రహం ద్వారా రిమోట్ సెన్సింగ్ ప్రయోగాలను నిర్వహిస్తాడు. దీనివల్ల అధునిక రిమోట్ సెన్సింగ్ సాంకేతిక విజ్ఞాన విషయాలనుపరీక్షించడానికి వీలవుతుంది.

అఫ్ఘన్‌నుండి రష్యా సేనల ఉపసంహరణ నిర్ణయం పట్ల హర్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : అఫ్ఘనిస్తాన్‌నుంచి రష్యా సేనలు మే 15వతేదీనుంచి ఉపసంహరించుకుంటామని సోవియట్‌రష్యా తీసుకున్న నిర్ణయం పట్ల ఆంధ్రాకర శాంతి సంప్రీతి సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శులు శ్రీ నంగూరి ప్రసాదరావు, శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి,గుడవల్లి నాగేశ్వరరావు ఒక ప్రకటనలోహర్షం వ్యక్తం చేశారు.

అఫ్ఘనిస్తాన్ నుంచి రష్యా సేనలు ఉపసంహరించిన తర్వాత కూడా పాకిస్తాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తామని అమెరికా రక్షణ శాఖ కార్యదర్శి శ్రీ గట్లినే ప్రకటన చేశాడు.

జనీవాఒప్పందంపై రీగన్ ప్రభుత్వం, పాకిస్తాన్‌లు సంతకాలు చేశాయి. అయితే అఫ్ఘనిస్తాన్ తిరుగుబాటుదారులు ఉల్లాహాన్ని చూసి ఇప్పుడు ఒప్పందాన్ని తిరస్కరించడం శోచనీయమని వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

దక్షిణ ప్రాంత విద్యుత్ బోర్డు చైర్మన్‌ల సమావేశం

కోచ్చిన్, ఏప్రిల్ 11 : తమ తమ ప్రాంతాలలో క్రీత్రతరంగా ఉన్న విద్యుత్ పరిస్థితిని సమీక్షించడానికిగాను ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, కేరళ కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి విద్యుత్ బోర్డు చైర్మన్‌లు ఇక్కడికి 150 కి.మీ దూరంలోని ఇడుక్కిలో మంగళవారంనాడు సమావేశం కానున్నారు.

ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ సంస్థ ఉన్నతాధికారి ఒకరు హాజరవుతున్నారు.

ద.మ.రైల్వేకు 786 కోట్ల ఆదాయం

హైదరాబాద్, ఏప్రిల్ 11 : దక్షిణ మధ్య రైల్వే ఈ సంవత్సరం మొత్తం 786 కోట్ల 50 లక్షల ఆదాయంసంపాదించిందని జనరల్ మేనేజర్ శ్రీ ఎం.ఎ. చెరియన్ సోమవారం విలేఖరులకు తెలియజేశారు.

సరుకుల రవాణాలో కూడా దక్షిణ మధ్య రైల్వే ముందంజ వేసిందని, గత ఏడాది కంటే ఎక్కువగా ఈ సంవత్సరం 27.63 మిలియన్ టన్నుల సరకులరవాణా చేసిందనితెలిపారు. ప్రధానంగా బొగ్గు, ఇనుపఖనిజం, సిమెంటు, ఆహారధాన్యాలు, ఎరువులు,పెట్రోలియం తదితర ఉత్పత్తులు చేర వేస్తున్నారని ఆయనచెప్పారు.

రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలని వివరిస్తూ వచ్చే జూన్‌లో నడికుడి-వీరి ఎగల్‌మధ్య స్యానింజల్ పైళ్ళను నడుపుతామని ఆయన అన్నాడు. నడికుడి-గుంటూరుల మధ్య ఈ రైలుమార్గం పని చురుకుగా జరుగుతున్నదని. ఈ సంవత్సరం ఆఖరుకు వంతెనలనిర్మాణం పూర్తికాగలదని ఆశిస్తున్నట్లు తెలిపాడు.

ఏకరైలు మార్గాలను జంట రైలు మార్గాలుగా మార్చే కార్యక్రమంగురించి వివరిస్తూ బలార్షా నుంచి గూడూరు వరకు ఇది జరగవలసివుందని అన్నాడు.

విజయవాడ బలార్షామధ్య విద్యుద్దీకరణ గురించిచెపుతూ భాజపేట-పోర్నకల్‌మధ్య భాజపేట-రామగుండం మధ్య విద్యుద్దీకరణ జరిగిందని చెప్పాడు.భాజపేట-సికింద్రాబాద్-శాంతినగర్ మధ్య విద్యుద్దీకరణకు రైల్వే బోర్డు అనుమతించిందని ఇందుకు ప్రాథమిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని శ్రీ చెరియన్ తెలిపాడు.

8 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమం 1992లో పూర్తికాగలదని అశిస్తున్నామని చెప్పాడు రిజర్వేషన్‌ల కోసం సికింద్రాబాద్ - విజయవాడల మధ్య లోకెన్ పద్ధతి జయప్రదంగా అమలుజరుగుతున్నందువల్ల తిరుపతి, హుబ్లీ, బెంగళూరు స్టేషన్‌లకు దానిని విస్తరిస్తారని తెలిపాడు.

ఢిల్లీ స్టేషన్‌లో రిజర్వేషన్‌ల కోసం హైదరాబాదు, సికింద్రాబాద్ స్టేషన్‌లలో కంప్యూటర్లను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్నామని తెలిపాడు.

వస్తువుల ఎగుమతి దిగుమతులకోసం హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కంటైనర్ డిపోను నెలకొల్పుతున్నామని చెప్పాడు.డిపోవద్దనే కస్టమ్స్ అధికారులు వుండి లాంచనాలు-పూర్తి చేస్తారని, ఇందువల్ల మధ్య ఎవరి తనిఖీ అవసరం లేకుండానే సరుకులు ఈ దేశానికి చేరుతాయని ఆయన చెప్పాడు

గండవరంలో ఆరోగ్యసదస్సు

నెల్లూరు, ఏప్రిల్ 11 : తనచుట్టూ వున్న పరిసరాలను శుభ్రంగావుంచుకొంటూ అవసరమైన ఆరోగ్య సూత్రాలను పాటిస్తే ప్రతిఒక్కడు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, ప్రపంచ ఆరోగ్య దినోత్సవసందర్భంగా గండవరం గ్రామంలో జరిగినసభలో అన్నాడు. అందరికీ ఆరోగ్యం, ఆరోగ్యంకోసం అందరం అనే అంశంపై ఈసదస్సు పీల్లూ వల్లినిటి విభాగంవారు ఏర్పాటు చేశారు.

లారీ ఢీకొని ఇద్దరి మృతి

నెల్లూరు, ఏప్రిల్ 11 : ఇద్దాపురం నుండి మద్రాసుకు కుట్టుమిషన్లు తీసికొని వెళ్తున్న ఒక లారీ శనివారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై నెల్లూరుకు పది కిలోమీటర్లలో గల కమ్మపాలెంవద్ద ఇద్దరు వ్యక్తులను ఢీకొనగా వారు అక్కడికక్కడే మరణించారు. దుర్గ శ్రీనివాసులు(25), అన్నం వెంకయ్య (22)అనే వీరిద్దరు చేతుపడాలమున బహిర్భూమికివచ్చి ప్రక్కనేవున్న తూముపై కూర్చొనివుండగా ఈదుర్ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. వీరితోపాటు వున్న పొట్టెం రమణయ్య అనే వ్యక్తి గాయాలతో తప్పించుకున్నాడు. లారీడ్రైవరుపరారీలో వున్నాడు కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు కేసు దర్యాప్తు చేస్తున్నాడు. (నవా)

విద్యుత్ పరిస్థితిపై ఉన్నతస్థాయి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11: రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిపై ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు సోమవారం ఉన్నత స్థాయి సమావేశం జరిపారు.

నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లోగల నీటిని ఏప్రిల్ 10వ తేదీ వరకే విద్యుత్ ఉత్పాదనకు వాడుకోవాలని గతంలో ప్రభుత్వం నిర్ణయించింది.

అయితేనాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 536 అడుగుల నీటిమట్టం ఉండడం వలన 5.10 అడుగుల నీరు వరకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చునని ఈరోజు జరిగిన సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైతే శ్రీశైలం నుండి శతకోటి ఘనపుటడుగులు నీటిని సాగర్‌కు విడుదల చేయాలని గూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ నీటితో మరో 70రోజుల చరకు సాగర్‌లో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా ప్రస్తుత విద్యుత్ పరిస్థితిని కొనసాగించవచ్చు.

నాగార్జున సాగర్‌వద్ద విద్యుత్‌కు వినియోగించబడి విడుదలయ్యే నీటిని కృష్ణా డెల్టాలో వ్యవసాయ అవసరాలకై చెడువులు, కుంటలు నింపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ సమావేశానికి విద్యుత్‌శాఖమంత్రి శ్రీ విమ్మరాజిరెడ్డి, రాష్ట్ర విద్యుత్‌బోర్డు శాశ్వతిక అధ్యక్షుడు శ్రీ స్వామినాథన్ బోర్డుఅధికారులు, నీటిపారుదలశాఖ అధికారులు హాజరయ్యారు.

స్పీడు బ్రేకర్లు వేయాలి

పైలా, ఏప్రిల్ 11 : స్థానిక శాంతినగర్ ప్రాథమిక పాఠశాల ఎల్.అండ్.టి రోడ్డు ప్రక్కనే వున్నందున స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తమ ప్రమేయాలను గురిలఘువున్నందున స్పీడు బ్రేకర్లు నిర్మించాలని పంచాయతీ కోరుతున్నాడు.

శ్రీకాంత్‌వర్మ జాతీయ సమగ్రతా అవార్డుకు రచనల ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: జర్నలిస్టులకు 2వ శ్రీకాంత్‌వర్మ జాతీయసమగ్ర అవార్డు మే 25న ఆయన వర్ధంతి సందర్భంగా అందజేయటం జరుగుతుందని ఐ.ఇ ఎన్. ఎస్. కార్యదర్శి శ్రీ ఎస్. భూషణ్ జైన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

జాతీయ సమగ్రతపై ఏ భారతీయ భాషలోనైనా వచ్చే ఉత్తమ వ్యాసాలకు ఈ అవార్డు బహూకరింపబడుతుందని, ఈ అవార్డుక్రింద 11 వేల రూపాయల నగదు, ఒక ఫలకము, ఒక శాలువ యివ్వటం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నాడు.

జర్నలిస్టులు తమ రచనలను ఈనెల 30లోగా శ్రీమతి నీతాపర్మ(ఎం.పి), 4, నక్షత్రమార్గ్ లైను, న్యూఢిల్లీకి పంపాలని శ్రీ జైన్ ఆ ప్రకటనలో వివరించారు.

మంచినీటికోసం 13న నిరాహారదీక్షలు

విజయవాడ, ఏప్రిల్ 11 : 22-26 27-28 డివిజన్ల ప్రాంతంలో మంచినీటి సరఫరా మెరుగుచేయాలని కోరుతూ 13న సత్యనారాయణపురం సెంటర్‌లో సమైక్యత యువసేన ఆధ్వర్యాన పెద్దఎత్తున నిరాహారదీక్షలు జరుగుతాయని కార్పొరేటరు శ్రీ పి. గౌతమ్‌రెడ్డి(సి.పి.ఐ) తెలియజేశారు.

కోస ఆసుపత్రిలో చేరిక

హైదరాబాద్, ఏప్రిల్ 11 : మహారాష్ట్ర మాజీగవర్నర్ శ్రీ కోస ప్రభాకర రావు ఇక్కడి నిజాంస్వైద్యశాస్త్రసంస్థలో నేడు చేరారు.

వృక్షరూపంలో ఎంజీఆర్ వెలశాడా?

మద్రాసు, ఏప్రిల్ 11 :

భారతీయులకు వృక్షాలు పరమ దేవతలు, ప్రజలకు వల్లటి నీడతోపాటు పళ్ళు, తీర్థాలు, ప్రసాదిస్తాయి. పేపరాగి చెట్లను కలిపి నాటుతాడు- వాటి దోబెల్లో పసుపుపుసుపురాసి ప్రదక్షిణ చేస్తాడు.

నుంగంబాకంలో ఒక చెట్టులో ఎం.జి.ఆర్. పోలికలు కనిపించాయి. తమిళనాడులో ఎం జి ఆర్‌ని ప్రజలు ప్రత్యక్షదైవంగా కొలుస్తారు. 'మక్కళ్ తిలగమ్' అని పిలిచారు. ఆయన అనారోగ్యంగా ఉన్నప్పుడు దేవాలయాల్లో హోమాలు జరిపారు. కొందరు ప్రార్థనలిచ్చారు.

చెట్టురూపంలో ఎం.జి.ఆర్.సాక్షాత్కరించాడని ప్రజలు తండోప తండాలుగా వచ్చి ఆశ్చర్యంతో చూశారు. అభిమానంతో ఆనందించారు. ఆనందవికటన్ పత్రికా విలేకరి తన ఫోటోగ్రాఫరతో వెళ్ళి చూశారు. అచ్చంగా ఎం.జి.ఆర్ పోలికలే అన్నారు.

ఇక అక్షరాలు, రెమ్మలు ఎదిగితే అ రూపం కూడా కనపడవుతుందని జనం పరిగణిస్తున్నారు.

16 సెక్షన్‌లలో 50 శాతం సిబ్బందికి స్థానభ్రంశం

(కె. ఎస్. ప్రభాకరరావు)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : సచివాలయంలో ఎస్పీ ఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేస్తున్న సిబ్బందిని రాంగిస్తూ జారీ చేసిన జి.వో. 181 ద్వారా మిగులు సిబ్బందిని ఏ ఏ విభాగాలలో ఎ ట్లా పాటు చేయాలనే అంశంపై సచివాలయంలో ఉన్నతాధికారులు తర్జనభర్జనలు అవుతున్నారు

మరో వారం పది రోజులలో ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అవ్వవచ్చునని అధికార వర్గాల వారు అంటున్నారు.

ఈ జీ.వో ప్రకారం 200మంది ఉద్యోగులపై పడుతుందని అధికారులు లెక్కలు అంచనా వేశారు. కాని పరకు యీ సంఖ్య తగ్గవచ్చునని అంటున్నారు. ఈజీ.వో.వల్ల 16విభాగాలలో సిబ్బంది ప్రయోజనాలు దెబ్బతింటాయి.

ఎస్పీ ఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేస్తున్న 50 శాతం సిబ్బందిని రాంగించి వారిని సచివాలయం ఇతర విభాగాలలో పర్దుబాటుకు వీలు కల్పించే జి.వో.ను మార్చి 25వ తేదీన పాలన పరిపాలన విభాగం జారీచేసింది.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసిన ఉద్యోగులను ఇతర విభాగంలో పర్దుబాటు చేయడం వల్ల ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నదే కాకుండా రిటైర్మెంట్ వచ్చే అవకాశమున్న దృష్ట్యా వీటిని ఏ విధంగా విచారించాలనే సాధారణ పరిపాలనా శాఖ అధికారులకు కొరుకుడుపడని సమస్యగా తయారైంది.

సచివాలయ సిబ్బంది సంఘం విజ్ఞప్తుల మేరకు ఈ జీ.వో ద్వారా ప్రమోషనలు దెబ్బతినే సిబ్బంది ప్రమోషన్లు అవకాశాలుదెబ్బతినకుండాను రిటైర్మెంట్లకు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసే ఉద్యోగులు 5సంవత్సరాల సర్వీసు పైబడ్డవారు ఉన్నారు.

దిపట్లకు అవకాశం కలిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తమ హోదాను ఉపయోగిస్తూ ఇతర విభాగాలలో పర్దుబాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం చర్యను అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో సవాలు చేయాలని రాంగిన ఉద్యోగులు యోచిస్తున్నారు.

తమ హోదాను యథావిధిగా కొనసాగించి ఇతర విభాగాలలో పర్దుబాటుచేస్తే తమకు ఏవిధమైన ఇబ్బంది ఉండదని భరిస్తారు ఉద్యోగులు అంటున్నారు.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసే ఉద్యోగుల సంఖ్యని తగ్గించి అను విభాగాలలో సర్దుబాటు చేస్తే జి.వో.ను మార్చి 25వ తేదీన పాలన పరిపాలన విభాగం జారీచేసింది.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసిన ఉద్యోగులను ఇతర విభాగంలో పర్దుబాటు చేయడం వల్ల ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నదే కాకుండా రిటైర్మెంట్ వచ్చే అవకాశమున్న దృష్ట్యా వీటిని ఏ విధంగా విచారించాలనే సాధారణ పరిపాలనా శాఖ అధికారులకు కొరుకుడుపడని సమస్యగా తయారైంది.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసిన ఉద్యోగులను ఇతర విభాగంలో పర్దుబాటు చేయడం వల్ల ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నదే కాకుండా రిటైర్మెంట్ వచ్చే అవకాశమున్న దృష్ట్యా వీటిని ఏ విధంగా విచారించాలనే సాధారణ పరిపాలనా శాఖ అధికారులకు కొరుకుడుపడని సమస్యగా తయారైంది.

సచివాలయ సిబ్బంది సంఘం విజ్ఞప్తుల మేరకు ఈ జీ.వో ద్వారా ప్రమోషనలు దెబ్బతినే సిబ్బంది ప్రమోషన్లు అవకాశాలుదెబ్బతినకుండాను రిటైర్మెంట్లకు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసే ఉద్యోగులు 5సంవత్సరాల సర్వీసు పైబడ్డవారు ఉన్నారు.

దిపట్లకు అవకాశం కలిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తమ హోదాను ఉపయోగిస్తూ ఇతర విభాగాలలో పర్దుబాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం చర్యను అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో సవాలు చేయాలని రాంగిన ఉద్యోగులు యోచిస్తున్నారు.

తమ హోదాను యథావిధిగా కొనసాగించి ఇతర విభాగాలలో పర్దుబాటుచేస్తే తమకు ఏవిధమైన ఇబ్బంది ఉండదని భరిస్తారు ఉద్యోగులు అంటున్నారు.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసే ఉద్యోగుల సంఖ్యని తగ్గించి అను విభాగాలలో సర్దుబాటు చేస్తే జి.వో.ను మార్చి 25వ తేదీన పాలన పరిపాలన విభాగం జారీచేసింది.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసిన ఉద్యోగులను ఇతర విభాగంలో పర్దుబాటు చేయడం వల్ల ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నదే కాకుండా రిటైర్మెంట్ వచ్చే అవకాశమున్న దృష్ట్యా వీటిని ఏ విధంగా విచారించాలనే సాధారణ పరిపాలనా శాఖ అధికారులకు కొరుకుడుపడని సమస్యగా తయారైంది.

సచివాలయ సిబ్బంది సంఘం విజ్ఞప్తుల మేరకు ఈ జీ.వో ద్వారా ప్రమోషనలు దెబ్బతినే సిబ్బంది ప్రమోషన్లు అవకాశాలుదెబ్బతినకుండాను రిటైర్మెంట్లకు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకొంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఎస్పీఆఫీషియో కార్యదర్శుల క్రింద పనిచేసే ఉద్యోగులు 5సంవత్సరాల సర్వీసు పైబడ్డవారు ఉన్నారు.

దిపట్లకు అవకాశం కలిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం తమ

హోమ్‌గార్డ్స్ రజతోత్సవాలు

(ప్రకాశరావు)

విజయవాడ, ఏప్రిల్ 11 : విజయవాడ అర్బన్ హోమ్‌గార్డ్స్ దళం రజతోత్సవాలు ఆదివారం ఇక్కడ జరిగాయి.

వివిధ పోటీల అనంతరం జరిగిన సభకు కలెక్టర్ శ్రీ ఆర్. భట్టాచార్య అధ్యక్షత వహించారు. రైల్వే డివిజనల్ మేనేజరు శ్రీ డి. ఎస్. రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీమతి శుభశ్రీరావు బహుమతి ప్రదానం చేసారు.

ఎస్ పి. శ్రీమతి అరుణా బహుగుణ, అదనపు ఎస్.పి. శ్రీ ఉమాపతి, హోమ్‌గార్డ్స్ కమాండంట్ శ్రీ సీతర్‌పాల్, కంపెనీ కమాండంట్లు సర్వశ్రీ కె.కృష్ణ, శ్రీనివాసరావు, జి.వి.ఎస్. ఆర్యసప్తా, దేవదాస్ ప్రభృతులు పాల్గొన్నారు.

87 రివర్లిక్‌దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి అవార్డు పొందిన రాష్ట్ర రాష్ట్ర హోమ్‌గార్డ్ శ్రీ ఎ.ఎస్. రామారావుకు 12 న హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో అవార్డు బహూకరించబడుతుంది.

రజతోత్సవాల సందర్భంగా ఇక్కడ జరిగినపోటీల్లోబహుమతులుపొందినవారు:

100 మీటర్లు : యునుస్ బేగ్, టి. సాంబశివరావు.

75 మీటర్లు: విక్టోరియా, విజయకుమారి.

1500 మీటర్లు: టి. పైడంనాయుడు టి. కృష్ణ.

మ్యూజికల్ చెయిర్ : అనిలకుమారి, జి. మాధవీలత.

బ్యాండ్‌లేస్ : టి. జె. ప్రసాద్, జి. నెహ్రూ.

4 × 100 మీ॥ రిలే టి. సాంబశివరావు, జి. రవిబాబు.

టగ్ ఆఫ్ వార్ : విజయవాడ, మచిలీపట్టణం.

ఫ్యాన్సీడ్రస్ : శివాజీ.

విజయవాడ అర్బన్ డిస్ట్రిక్ట్ హోమ్‌గార్డ్స్ రజతోత్సవాలు ఆదివారం జరిగాయి. ముఖ్యఅతిథి టి. ఆర్. ఎం. శ్రీ ఆ. ఎస్. రావు, ఎస్. పి. శ్రీమతి అరుణా బహుగుణ, కలెక్టరు శ్రీ భట్టాచార్య. శ్రీమతి టి. శుభశ్రీరావులను చూడవచ్చు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ చిత్తే: అద్వానీ

దినదయాళ్‌పురం,(ఆగ్రా)ఏప్రిల్ 11 : పంజాబ్ సమస్యను అసరాగా తీసుకుని ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ సాధారణ ఎన్నికలు జరపాలని నిర్ణయించుకున్న పక్షంలో అది ఆయన ప్రభుత్వ వైఫల్యాలను దుమ్మెత్తి చేస్తుందని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వాని ఆదివారంనాడిక్కడ అన్నారు.

ఆపార్టీ నార్థవ్యాలీ సమావేశాలు ముగిసిన అనంతరం ఆయన పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ పంజాబ్‌లో బర్నాలా ప్రభుత్వాన్ని రద్దుచేసిన తరువాత శ్రీ రాజీవ్ గాంధీప్రభుత్వం హర్యానాలో ఎన్నికలు జరిపింది,కానీహర్యానాలో ఆయన ప్రభుత్వం ఘోరంగా దెబ్బతినిపోయిందని, వచ్చే లోక్‌సభ ఎన్నికంలో పరిస్థితి కూడా అందుకు భిన్నంగా ఉండబోదని శ్రీ అద్వానీ అన్నారు.

తమపార్టీ నార్థవ్యాలీ సమావేశంలో పాల్గొని సాధించిన విజయాల గురించి పత్రికల వారికి వివరిస్తూ షెడ్యూల్డ్ కులాలు, పంజాబ్ పరిస్థితి, పార్టీలోని కార్యకర్తలను ఆప్రమత్తం చేయడం విషయాలపై దృష్టినికేంద్రీకరించడంలో విజయం సాధించబడిందన్నారు.

ఈ సంవత్సరం లేదా వచ్చే సంవత్సరం ఎప్పుడు జరిగినా రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్ సమస్యను మరోకసారి వాడుకొనాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు శ్రీ రాజీవ్ గాంధీ ఇటీవలి యత్నాలు సూచించాయని శ్రీ అద్వానీ పేర్కొన్నారు.

1985లో పంజాబ్ సమస్య ఎన్నికల లబ్ధిగా బట్లు సంపాదించి పెట్టిందన్న కాంగ్రెస్ పార్టీ యోచన వట్టిమాయ అని ఆయన అభివర్ణించారు. 1985లోలోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్ సమస్యవల్ల పరిస్థితి కాంగ్రెస్‌కు అనుకూలంగాలేదని శ్రీమతి ఇందిరా గాంధి హత్యవల్ల వచ్చాయని ఆయన చెప్పారు.

విదేశీ విరాళం (క్రమబద్ధీకరణ) చట్టంలోని లోపాలు తొలగించడానికి దానిని సవరించాలన్న ప్రభుత్వ యోచన గురించి ఆయన ప్రస్తావించారు, ఈ చట్టంక్రింద రాజకీయ పార్టీలు, రాజకీయవాదులు, జర్నలిస్టులు ఏదైనా విదేశీ నిధులు అందుకొనడంపై నిషేధం వుంది. కానీ ఏదైనా సాంఘిక, విద్యా, మతపరమైన సంస్థలు హోంమంత్రిత్వశాఖ వద్ద తనపేరు నమోదు చేసుకొని విదేశాలనుంచి నిధులు అందుకోవచ్చు.

ఎందుకోసమైతే నిధులు ప్రకటింపబడ్డాయో అందుకు వీటిలో చాలాభాగం వినియోగింపబడటంలేదనేది నిస్సందేహమని, అందువల్ల మొత్తంగా ఆ చట్టాన్ని రద్దుచేసి స్వైచ్ఛేటుసంస్థలు విదేశీనిధులు పొందడంపై పూర్తి నిషేధం విధించాలని బి.జె.పి. డిమాండు చేస్తున్నదని శ్రీ అద్వాని వివరించాడు.

స్వాతంత్ర్యం సిద్ధించిననాటినుంచి షెడ్యూల్డ్‌కులాలవారు దోపిడీ చేయబడుతున్నారని, వారి సాంఘిక ఆర్థికాభివృద్ధికి దృఢమైనచర్య ఏదీ జరగలేదని ఆయన అన్నాడు.

రామాయణం తెచ్చిన అవాంతరం

బి.జె.పి. స్టేనరీ మగింపుసమావేశాల చర్చలు దూరదర్శన్‌లో ఆదివారం ఉదయం "రామాయణం"సీరియల్ మూలంగా దాదాపు గంటసేపు నిర్విరామంగా యాయి. ఉదయం 9.30కి ప్రారంభం కావల్సిన సమావేశాలు "రామాయణం" ప్రసార మయ్యే సమయం అయినందున ఆది పూర్తయ్యేవరకూ వాయిదా పడ్డాయి.

కరువునిధులు ఖర్చు చేయనిఅధికార్లపై విమర్శ

(నిమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, ఏప్రిల్ 11 : గుంటూరు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల మేడుగుపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కరువు నిధులను గూడ ఖర్చుచేయలేక వెనక్కి తిప్పివంపుతున్న అధికారుల నిర్లక్ష్యవైఖరికి అదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన "జిల్లా అభివృద్ధి మండలి"సమావేశంలో కొందరు శాసనసభ్యులు మండ్రలపై ధ్వజమెత్తినట్లు తెల్సింది. ఈ సమావేశానికి హోంశాఖ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అధ్యక్షత వహించారు. క్రీడల మంత్రి శ్రీ పుష్పరాజు కలెక్టర్ జస్టిస్‌హుస్సేన్, డి.డి.ఓ. శ్రీ ఆశుతోషమిశ్రా, జడ్.పి.చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ వేదికపై తీసులైనారు.

అసెంబ్లీలో కాంగ్రెస్ విప్ గుంటూరు శాసనసభ్యులు మహ్మద్‌జానీ ఆవేశంగా ప్రసంగిస్తూ "జిల్లాలోకరువు నివారణకు కేంద్ర ప్రభుత్వం రు 3.45 కోట్లు సహాయం అందించగా అందులో అధికారులు ఒకకోటి 20 లక్షలు ఖర్చు చేయలేక వెనక్కి పంపటం దురదృష్టకరమన్నాడు. శ్రీ నిహెచ్. జయరాందాలు, శ్రీ అలపాటి రమ్మారావు, శ్రీ దూపాళ్ల వీరయ్యచౌదరి, గంగినేని వెంకటేశ్వరరావు తదితర శాసనసభ్యులు కరువు నిధులు గూర్చిన అంశంపై ప్రసంగించారు.

ఈ నిధుల్లో భాగంగా వ్యవసాయ శాఖలో పర్సిడీ ఎరువుల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడి రైతులకు అందకుండా చేశారని శ్రీ పుచ్చుండాక వెంకటపతి(సి.పి.యం) మహ్మద్ జాని (కాంగ్రెస్) పార్లమెంట్ సభ్యులు శ్రీ నిళ్ళాంకరరావు వెంకటరత్నం (తె. దే) తదితరులు ఆరోపించారు. ఎరువులు గుంటూరులో ఉండగా అవి వివిధ ప్రాంతాల్లో పంపిణీ అయినట్లు లెక్కల్లో చూపారన్నారు. వ్యవసాయశాఖకు 68 లక్షలు కేటాయింపగా అందులో 34 లక్షలు ఖర్చుచేసినట్లు లెక్కల్లో చూపారనీ, అయితే, నిజంగా బర్చయిన నిధుల్లో 80 శాతం రైతులకు అందకుండా స్వాహా చేశారని మహ్మద్‌జానీ ఆరోపించగా పర్సిడీ ఎరువుల్లో కుంభకోణం జరిగిన మాట వాస్తవమని దానిలో అధికారులు ఎంతటి వారైనా తప్పు చెల్లదైతే శిక్షిస్తామని, ఎంక్వయిరీఆర్డర్ వేస్తున్నామని కలెక్టర్ జస్టిస్ హుస్సేన్ ప్రకటించారని తెల్సింది.

లా విద్యార్థిని వ్యభిచార గృహం : పోలీసుదాడులు

(ఏమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, ఏప్రిల్ 11 : వ్యభిచార గృహం నిర్వహిస్తున్న "లా విద్యార్థిని" మరో ముగ్గురిని పోలీసులు శనివారం రాత్రి అరెస్టుచేశారు. అలాగే గుడు,శుక, శని, ఆదివారాల్లో వరుసగా పోలీసులు నిర్వహించిన దాడుల్లో వివిధ కేసులకు సంబంధించి ఐదుగురు 300 మందిని అరెస్టుచేశారు. వీరిలో 70మంది వ్యభిచారిణులున్నారు.

ఎన్నికల సందర్భంగా దాదాపుగా నెలరోజులపాటు టౌన్‌లో పోలీసులు లేకపోవడం వ్యభిచారం, రౌడీయిజం, అమ్మాయిలను వేధించడం పంజీ చేరాలు పడగవిప్పాయి. అలాగే కాస్మోపాలిటన్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ ఎంట్రన్స్‌కోసం పలుప్రాంతాలనుండి యువతీ యువకులు రావడంతో త్రాగుడు, వ్యభిచారం సుకింత విజృంభించాయి.

దాంతో నగర డి.ఎస్.పి శ్రీ కామరాజు కృష్ణమూర్తి, సి. ఐ. చక్రపాణి నేతృత్వంలో పోలీసులిప్పుడు గత 4 రోజులుగా దాడులు నిర్వహించారు.

తెనాలిలోని మహాలక్ష్మీకాలనీలో డిగ్రీ పూర్తయి, గుంటూరులో "లా" కోర్సు ఫైనల్‌ఇయర్ పరీక్షలువ్రాస్తున్న "రాధ" అనే విద్యార్థిని నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై దాడిజరిపామని ఏ.ఐ చక్రపాణి తెల్పారు.

ఈమెతోపాటు మరో ఇద్దరువిటులను, మరో యువతిని అరెస్టుచేశామని, సోమవారం కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. ఈ గృహంలోవుండే మరో యువతి శ్రీమతి రాజ్యం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఎముక కొప్పురిలోండాల దుకాణం పెట్టుకొన్నదని, అనుమతికి వచ్చే యువతులను, యువకులను వలలోవేసి వ్యభిచార గృహంలోకి తీసుకెళుతుందన్నాడు.

అలాగే 11 గంటల తర్వాత బార్ షాపులు తెరచిన 11 మంది యజమానులను, అదనపుట్లను వేధిస్తున్న మగవారిని మరుసటి రోజు 60 మందిని, వ్యభిచారం చేస్తున్న 70 మంది మహిళలను పోలీసులు అరెస్టుచేశారు. వ్యభిచారిణులకు కోర్టు 30 రు.లు జరిమానా విధించింది. అలాగే 20 మంది రౌడీలను అరెస్టు చేశారు.

శ్రీని బలిగొన్న క్రొవ్వొత్తి

అందకారాన్ని పారద్రోలుతున్న ఒక క్రొవ్వొత్తి ఒక వృద్ధ మహిళ జీవితాన్ని అంతంచేసిన ఉదంతం తెల్పింది.

పోలీసుల కథనంప్రకారం, స్థానిక కొత్తపేటకు చెందిన ఉన్నలోట మల్లి భట్టునరావు భార్య తులసమ్మ (60) శనివారంనాడు రాత్రి కరెంట్ పోవడంతో క్రొవ్వొత్తి వెలిగించింది.

అయితే ఏమరుపాటువలన ఆమె చీర క్రొవ్వొత్తి మంటకి తగిలి అంటుకొని పెద్ద మంటలు వచ్చాయి. ఆమె శరీరం అంతా కాలిపోయింది. ప్రభుత్వ ఆసుపత్రికితీసుకెళ్ళగా రాత్రి మరణించింది. కొత్తపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్వర్ణ దేవాలయం దిగ్బంధం

అమృతసర్ ఏప్రిల్ 11 పంజాబ్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలను ఎదుర్కొనటానికి ముందుగా ఊహించిన విధంగానే ఉగ్రవాదుల ఆగడాలు ఎక్కువగా సాగుతున్న ప్రాంతాలలోను, స్వర్ణదేవాలయం ప్రాంగణం చుట్టూ భద్రతా దళాల గస్తీని ఉధృతంచేశారు. పండాల్ పరిస్థితిని దృఢంగా ఎదుర్కొవటానికి రూపొందించిన లాజా ఆదేశ సూత్రాలకు అనుగుణంగా ఈ చర్యతీసుకున్నారు.

ఉగ్రవాదులనుండి రాకపోకలుకుంటూ ఎదురుకొన్నతీరుదానికి వీలుగా భద్రతా దళాలు తాత్కాలిక రక్షణదుర్గాలను ఏర్పాటు చేస్తున్నాయి. గత48 గంటలుగా స్వర్ణదేవాలయంచుట్టూ నిబ్బందిని విస్తృతంగా నియమించారు. నిబ్బందికి అయిధాలు సరఫరాకూడా చేస్తున్నారు.

స్వర్ణదేవాలయ ప్రాంగణంలో పైనలో తయారుకాబడిన ఎ. కె.47 రైఫిల్స్, చాయిస్ మిషన్‌కార్బైన్స్, చేతిబాంబులతో సహా పెద్దఎత్తున ఆయుధాలు దాయబడ్డాయని సీనియర్ పోలీస్ అధికారులు అంగీకరించారు.

భద్రతేతర ఉద్యోగంచే ట్రక్కులు భవనసిర్మాణ సామగ్రితో వుంటాయి. వాటిలో ఆయుధాలుకూడా ఆలయంలోకి చేరుతున్నాయి. అకస్మాత్తుగా భవనాన్ని పరిశీలించి తనిఖీచేస్తున్నారు.

దేవాలయ ప్రవేశ ద్వారాంపద్ద అనేక మిషన్‌గన్లు వున్నాయని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ ఏ.ఎ. గ్రిక్ తెలిపాడు. అమృతసర్, గురుదాస్‌పూర్, జలంధర్, హోషియార్‌పూర్, కపుర్తలా జిల్లాలు ఆయన పరిధిలోనే వున్నాయి.

రైల్వేస్టేషన్‌లో తప్పిపోయిన పెద్ద అగ్నిప్రమాదం

విజయవాడ, ఏప్రిల్ 11 : రైల్వే స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం పేర్పడిన అగ్నిప్రమాదం వెంటనే అదుపు చేయబడింది.

2 – 3 ప్లాట్‌ఫారమ్‌ల పైన పడిన అయిలు అంటుకొని మంటలు లేవడంతో అక్కడి వారంతా భీతావహులయ్యారు, రైల్వే అగ్నిమాపకదళం స్టేషన్ అధికారి శ్రీ శ్రీనివాసరావు నాయకత్వంలో హుటాహుటిన అక్కడకుచేరి మంటలను అదుపుచేసారు.

మళ్లీ ఎమర్జన్సీ తప్పదా?

కలకత్తా, ఏప్రిల్ 11 : పంజాబ్‌లో మారిగా రాజ్యాంగం 59వ సవరణతో కేంద్రప్రభుత్వం పూనుకుని, రద్దుచేశారు. దేశంలో అత్యవసర పరిస్థితిని మళ్ళీ విధించగలదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు అన్నారు.

నేడిక్కడ అఖిలభారత ప్రజాస్వామ్య మహిళా సమితి ఆధ్వర్యాన జరిగిన పెద్ద బహిరంగసభలో శ్రీ జ్యోతిబాసు ప్రసంగిస్తూ కేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెసు (ఐ) ప్రభుత్వం ప్రజాస్వామ్యతను కోల్పోయిందని,అందువల్ల అధికారాన్ని మరింతగా హస్తగతం చేసుకోవానికి కేంద్ర ప్రభుత్వం తెగింపు ధోరణికి వచ్చిందని, కాంగ్రెసేతర రాష్ట్రాలలో చిక్కులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించాడు.

బ్రిటిష్ పాలకులపై పోరాటం జరిపిన పాత కాంగ్రెసు చచ్చిపోయిందని, ఇప్పుడున్న కాంగ్రెసు(ఐ) సంఘ వ్యతిరేక శక్తుల నిండుపైపోయిందని గత పదిహేనేళ్ళుగా ఆ పార్టీలో సంస్థాగత ఎన్నికలనేవి జరగలేదని, ఎక్కడైనా ఎన్నికలు జరుపమానికి ప్రయత్నిస్తే పార్టీలోని సంఘవ్యతిరేకశక్తులు తమలో తామే కొట్లాడుకొనడం జరుగుతోందని జ్యోతిబసు అన్నాడు.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కాంగ్రెసు(ఐ) కుట్ర పన్నినదని ఆయన ఆరోపించాడు.

పాక్ ఆయుధాగారంలో పేలుడు:100మందిమృతి

ఇస్లామాబాద్ ఏప్రిల్ 11 : : ఆదివారం ఉదయం ఇక్కడి పాకిస్తాన్ ఆయుధాగారంలో సంభవించిన పేలుడు భారీగా కనీసం 100 మంది ఎనిపోయారు వెయ్యిమందికిపైగా గాయపడ్డారు.

అయితే 76మంది చనిపోయారని, 600మందికి పైగా గాయపడ్డారని అసత్య వార్తా సంస్థ తెలిపింది. ఇస్లామాబాద్,రావల్పిండిలలో వైద్య అత్యవసర పరిస్థితి ప్రకటించినట్లు ఆవార్తా సంస్థ తెలిపింది.

పాకిస్తాన్ రాజధానిలో సంభవించిన ఆ పేలుడు ఎరిటంగారాకెట్లు,గ్రెనేడ్‌లు దూసుకు రావడంతో చనిపోయినవారిలో జాతీయ అసెంబ్లీ సభ్యుడు, పెషరవర్ మాజీ మంత్రి అయిన భగన్‌అబ్దాని ఉన్నారు అయన కాదును ఒక రాకెట్ ఢీ కొన్నది.

పేలుడు జరిగినసమయంలో డిపోలో 500 మంది ఉన్నారని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

నగర శివార్లలోని పైకాదాద్‌లోని డిపోలో అగ్నిప్రమాదం కారణంగా ఆ పేలుడు సంభవించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

గాయపడిన వారిని రావల్పిండి, ఇస్లామాబాద్‌లలోని ఆసుపత్రులకు తరలించారు. వారికి రక్తదానం చేయాల్సిందిగా అధికారులు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

అంటనగరాలైన ఇస్లామాబాద్, రావల్పిండిలలో వివిధ ప్రాంతాలలోకి విసరివేయబడిన భాంబులు. తూటాల వల్ల ఆస్తికి కూడా తీవ్రనష్టం వాటిల్లింది. ఆ ప్రదేశానికి గురైన ప్రాంతాలచుట్టూ ఉన్న ప్రాంతాలు కొన్ని తగలబడ్డాయి. పరిస్థితిని అదుపులోకి తేవడానికి అన్నివిధాలా ప్రయత్నాలు చేయబడుతున్నాయి. దాదాపు 35 నిమిషాలపాటు పేలుళ్లు కొనసాగాయి. దేశంలో ఇంత తీవ్రమైన దుర్ఘటన ఇంతకుముందు వెన్నడూ జరగలేదు. వెంటవెంటనే పేలుళ్లు జరగడంతో పెద్దఎత్తున అగ్ని గోళాలు, దట్టంగా పొగ వ్యాపించడం కనిపించింది.

సైనికదళాలు పేలుడు జరిగిన స్థలానికి హుటాహుటిన వెళ్ళాయి. ఆప్రాంతమంతా మూసివేయబడింది. దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వెంటనే మూసివేశారు. చేలాదిమంది ప్రజలు వీధుల్లోకి వచ్చారు. ఇళ్ళపైకప్పులకు ఎక్కారు.

ప్రమాదవశాత్తూ డిపోలో పేలుడు జరిగినట్లు రేడియోలో అధికార ప్రకటన వెలువడింది. ఏవైనా ప్రేలుడుపదార్థాలు గురించి తమకు సమాచారం అందించవలసిందిగా సైనికాధికారులు తక్షణం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నగరంలో పేలుడు సంభవించిన రెండవరోజు కొన్ని గంటలకు ఇతర ప్రాంతాల్లో మంటలు లేచినట్లు చూసిన వారు చెబుతున్నారు. పేలుళ్ళు అనంతరం మంత్రులు, సీనియర్ ప్రభుత్వ, స్థానిక పాలనాధికారులు, ఎం.ఎల్.ఎలు, ఎం. పి. ఎలు పేలుడు జరిగిన స్థలానికి హుటాహుటిన వెళ్ళారు.

ప్రస్తుతం కువాయిట్‌లో ఇస్లామిక్ దేశాల మినీసంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటున్న పాక్ అధ్యక్షులు జియా వుల్‌హక్ ఆ దుర్ఘటనలో చెప్పతిన్న వారికి సానుభూతి తెలిపారు. వారికి సాధ్యమైనంత సాయం అందించబడుతుందని హామీ ఇచ్చారు.

పంజాబ్‌లో20మందివధ

చండిగర్, ఏప్రిల్ 11 : పంజాబ్, హర్యానాలో గత 24 గంటల్లో హర్యానా సి.పి.ఐ.లెజిస్లేటర్ శ్రీహర్నామ్ సింగ్ కుటుంబానికి చెందిన ముగ్గురుతో సహా పద్నాలుగు, ఒక ఉగ్రవాదిసహా 20మంది చనిపోయారు, మరో ఏడుగురు గాయపడ్డారు, కాగా భద్రతాదళాలు 9 మంది తీవ్రవాదులను అరెస్టు చేశాయి.

ఇదిలాఉండగా గతరాత్రి ఉగ్రవాద సంఘటనదృష్ట్యా హర్యానాలో రాష్ట్ర ప్రభుత్వం "రెడ్ అలర్ట్"కు ఆదేశించింది.

కురుక్షేత్ర జిల్లా షాన్‌పాద్‌లో హర్నామ్‌సింగ్ హత్యకు విచారయత్నం చేసిన ముగ్గురు ఉగ్రవాదులు ఇంటిపై దాడిజరిపి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఆయన కుమారుడు ఖుష్‌దేవ్ సింగ్, కోడలు గుర్‌ప్రీతోకౌర్ వారిని అడ్డుకోవడానికి యత్నించగా ఉగ్రవాదులు వారిని కాల్చివంపారు. తరువాత హర్నామ్‌సింగ్‌బంధువు గుర్దీప్‌సింగ్‌ను కూడా వారు కాల్చి వంపారు. ఆ దాడిలో లెజిస్లేటర్, ఆయన భార్య, బావమరది సహా ఐదుగురు గాయపడ్డారు. ఈ హత్యలకు నిరసనగా షాన్‌పాద్ పట్టణంలో నేరు పూర్తి హర్తాళ్ జరిగింది.

గతరాత్రి గురుదాస్‌పూర్ జిల్లాలోని చౌదరివాల్ గ్రామంలో ఖలిస్తాన్‌కమాండో దళానికి చెందిన నల్గురు ఉగ్రవాదమూకల్లో వ్యక్తుల్ని వారి ఇళ్లల్లోంచియటకులాగి ఒక చెట్టుకట్టి, కిరోసిన్‌పోసి నిప్పంటించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. అదేజిల్లాలో గతరాత్రి పాంపూరా గ్రామంలో నల్గురుఉగ్రవాదులు పైనాకు చెందిన ఎ.కె-47 రైఫిల్స్‌తో ఒకఇంట్లో చొరబడి ఇద్దరు పోరుడులను కాల్చివంపారు. వారిపోవడానికి ముందు ఉగ్రవాదులు రు 3వేల నగదు, కొన్నివిలువైన వస్తువులుదోచుకు పోయినట్లు పోలీసులు చెప్పారు. అదే జిల్లాలో మరో సంఘటనలో ఉగ్రవాదులు మరొకనిని కాల్చివంపారు.

ఫరీద్‌కోట జిల్లాలో నేటిరాత్రి కోట్ల



రాష్ట్రపతి పతకం పొందిన హోమ్‌గార్డు కంపెనీ కమాండర్ ఎ.ఎస్. రామారావు.

మెహమావంగ, పొడుగునున్న మరొక గ్రామంలో రెండు వేరు వేరు సంఘటనల్లో ఉగ్రవాదులు ఐదుగుర్ని కాల్చివంపినట్లు అధికార వార్తలు తెలుపుతున్నాయి. ఫియాలా గ్రామంలో గత రాత్రి దర్శన్ కుమార్ అనే వ్యక్తిని దుండగులు కాల్చివంపి అతని సోదరిని గాయపర్చినట్లు అమృతసర్‌నుంచి వార్త అందాయి.

కాగా ఫరీద్‌కోట జిల్లా పోలీసులు 9 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

విద్యుత్ కోతవల్ల టెలిఫోన్‌లకు దెబ్బ

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ బోర్డు విధించిన తీవ్ర విద్యుత్ కోత వల్లనష్టాలు ఆంధ్రప్రదేశ్‌లోని టెలిఫోన్ వ్యవస్థకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని వాటికి తీవ్రమైన అంతరాయం ఏర్పడిందని, ఆంధ్రప్రదేశ్ సర్కిల్ టెలి కమ్యూనికేషన్స్ జనరల్ మేనేజర్ శ్రీ డి.ఎన్. నందా చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో కం 500 ఎక్చేంజిలలోను 75ఎక్చేంజిలు, తరచుగా కలిగే విద్యుత్ అంతరాయంవల్ల అసలు పని చేయటమే లేదని, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్‌ఆఫ్ కామర్సు సమాజ్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నందా చెప్పారు.

ప్రభుత్వరంగ సంస్థ. బారత్ హెవీ ఎలక్ట్రికల్స్ రూపొందించిన సోలార్ శక్తిని ఉపయోగించి సమస్య పరిష్కారానికి ఈ శాఖ ప్రయత్నిస్తున్నదని శ్రీ నందా చెప్పాడు. సోలార్ శక్తిని ఉపయోగించాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉందని ఆయన అన్నాడు.

జీడిమెట్ల ఎక్చేంజిని ఏడాది లోపల ఆటోమాటిక్ ఎక్చేంజిగా మార్చుచేస్తున్నామని, అప్పటి నుంచి వినియోగదారులు నేడున్న నెంబరు త్రిప్పకొని మాట్లాడుకోవచ్చునని శ్రీనందా అన్నారు.

గత సంవత్సరం ఏర్పాటులు 11 శాతం ఉండగా ఈ ఏడాది 10 శాతానికి తగ్గిందన్నారు.

జరుగుతున్న కార్యక్రమం గూర్చి శ్రీనందా వివరిస్తూ, 1988-89 సంవత్సరంలో నిజామాబాద్, ఏలూరు, గుంటూరులోని ఆశోక్‌నగర్, 5 వేల లైన్లలో పైలాగ్ 4వేం లైన్లలో విజయవాడలో ఎంట్రాన్సిక్ ఎక్చేంజిలు నెలకొల్పే కార్యక్రమం ఉందన్నారు.

హిందూపూర్, హనుమకొండల్లో ఇదే విధమైన పరికరాలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాకేంద్రాలలో ఎస్.టి.డి సౌకర్యం కలుగజేస్తామన్నారు.

రాయలసీమలోని నందికొట్కూరు, కోస్తా ఆంధ్రలోని మండపేట, రామచంద్రపురం, వనస్థలి పురంలో ఉన్న ఎక్చేంజిత్వరలోనే ఆటోమాటిక్ ఎక్చేంజిలుగా మార్చుచేస్తామన్నారు.

OIL & NATURAL GAS COMMISSION

కృష్ణా-గోదావరి ప్రాజెక్టు, రాజమండ్రి

No. CE/31/Advt/87-88, dt. 8.4.88

టెండరు ప్రకటన

ఈదిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు నిబద్ధత / అనుభవంగల కంట్రాక్టర్లనుండి ఏ. డబ్ల్యు. టి. "8" ఫారంలో సీల్డు బిడ్డు లేటు టెండర్లు కోరబడుచున్నవి.

వ నెం.	పని పేరు	కాం పరిమితి	టెండరు డాక్యు చేయుతేది	టెండరు స్వీకరించు అవధి తేది	టెండరు తెరచు తేది
	ఎ) అందవాలిలువ బి) రరావయసొమ్ము సి) సెక్యూరిటిడిపాజిట్ డి) టెండరు ఫీజు		సా. 4 గం. వరకు	సా.3గం వరకు	సా.3-30 గం.కు
1	2	3	4	5	6
1.	తూర్పు గోదావరి జిల్లా పసర్లపూడి – హెడ్ డ్రిల్ సైట్‌వద్దఅప్రోచ్ రోడ్డునిర్మించి లోపలి వైపు దృఢపర్చుట. ఎ) రు. 5.72లక్షలు బి) రు. 11440/- సి) రు. 36100/- డి) రు. 100/-	3 మాస ములు	12-4-88 నుండి 25-4-88 వరకు	27-4-88	27-4-88
2.	తూర్పుగోదావరి జిల్లా పసర్లపూడి-ఎ డ్రిల్ సైటువద్ద వైల్, వైల్ కాప్ నిర్మాణము మరియు ఇతర అనుబంధ పనులు ఎ) రు. 6.45లక్షలు బి) రు. 12900/- సి) రు. 39750/- డి) రు. 100/-	2½ మాస ములు	12-4-88 నుండి 25-4-88 వరకు	27-4-88	27-4-88
3.	పశ్చిమగోదావరి జిల్లా డ్రిల్ సైటుల వద్ద సెక్యూరిటీ పెన్సింగ్ ఏర్పాటు చేయుట మరియు ఇన్‌స్టలేషన్ ఎ) రు. 1.34లక్షలు బి) రు. 3350/- సి) రు. 20000/- డి) రు. 50/-	3 మాస ములు	18-4-88 నుండి 25-4-88 వరకు	27-4-88	27-4-88
4.	కృష్ణాజిల్లా,నిమ్మకూరు డ్రిల్ సైటు నెం. 1 వద్ద అప్రోచ్‌రోడ్డు నిర్మాణము, మట్టి తోలి నింపుట. ఎ) రు. 6 89లక్షలు బి) రు. 13780/- సి) రు. 41950/- డి) రు. 100/-	2½ మాస ములు	18-4-88 నుండి 25-4-88 వరకు	27-4-88	27-4-88
5.	కృష్ణాజిల్లా ఓ.ఎన్.జి.సి డ్రిల్ సైటులలో 500 ఎం ఎం డయా కాస్ట్-యిన్‌సిటుబోర్డ్ పైల్స్ మరియు పనాదులు ఎ) రు. 13 5 లక్షలు బి) రు. 20000/- సి) రు. 75000/- డి) రు. 100	6 మాస ములు	20-4-88 నుండి 3-5-88 వరకు	5-5-88	5-5-88

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఏవిల్) ఓ. ఎన్. జి. సి, రాజమండ్రి-533103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరుఫీజును పైనాన్స్ అండ్ ఎకౌంట్సు ఆఫీసర్, ఓ. యన్.జి.సి. రాజమండ్రి వారిచేస్తు ప్రతి పనికి క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టలు ఆర్డరు లేదా బ్యాంకర్సు డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును.

ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. ఆసక్తిగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేటులను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్ల కోసం పంపే సరాభాస్తులో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

OTS 743/8-4-88

ఒరులయ్యవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938–1972

కాంగ్రెసు(ఐ)కి ప్రత్యామ్నాయం

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రావద్ద "దీన్‌దయాళ్‌ధామ్"అన్న పేరుకల ఒక చోట జరిగిన భారతీయ జనతాపార్టీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం మారాలన్న విషయానికి ప్రాముఖ్యం లభించింది. వార్తలలో కనపడిన అంశాలని బట్టి భా.జ.పా. నాయకులు మొత్తం మీద శ్రీ రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పోయి దాని బదులు ఒక రకం ఐక్యసంఘటన రావాలన్న అభిప్రాయం కలిగి ఉన్నట్లు గ్రహించవచ్చు. కేంద్రంలో కాంగ్రెసు-ఐని ఓడించేశక్తి ఏ ఒక్క రాజకీయపక్షానికీ లేదని భా.జ.పా. నాయకులు అంగీకరిస్తున్నారన్నమాట. కొన్ని సంవత్సరాలకింద కీ. శే. రాజగోపాలాచారిగారు ఇటువంటి ఉపాయాన్నే అనుసరించి నేటి తమిళనాడులో అప్పటి కాంగ్రెసు ఓటమికి వీలు కల్పించారు. ఇతర ప్రాంతాలలో కూడా సంయుక్త విధాయక్‌దళాలు అవతరించాయి. 1977లో జనతాపార్టీ వివిధ రాజకీయపక్షాల కలయికగానే మొదలయింది. పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీలు కలిసి పనిచేసి అధికారంలోకి వచ్చాయి. హర్యానాలో భా.జ.పా., లోక్‌దళ్ (బహుగుణ) పార్టీలు ఒక మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాయి.

ఈసందర్భంలో కొన్ని వాస్తవాలని గుర్తుచేసుకోవటం సమంజసంగా ఉంటుంది. భారతదేశంలోని రాజకీయపక్షాలని కొన్ని వర్గాలుగా విభజించవచ్చు. మొదటివర్గంలో కాంగ్రెసు-రకం పార్టీలు వస్తాయి. కాంగ్రెసు-ఐ, జనతా, రెండు లోకదళాలూ ఈ రకానికి చెందినవే.

రెండవవర్గాన్ని కమ్యూనిస్టులు, తదితరులకి కేటాయించవచ్చు. రెండు ప్రధానమయిన కమ్యూనిస్టుపార్టీలు కాకుండా తీవ్రవాదుల రాజకీయపక్షాలు వేరే ఉన్నాయి.

మహమ్మదీయులకి సంబంధించిన రాజకీయపక్షాలు కొన్ని ఉన్నాయి.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం, భారతీయ జనసంఘం మొదలయిన వాటికి భారతీయ జనతాపార్టీకి సంబంధాలు ఉండవచ్చు కాని ఈ రాజకీయపక్షం మతపక్షాలలో తీవ్రవాదుల వర్గానికి చెందినదనటానికి వీలు లేదు.

అకాలీదళాలు సిక్కులపార్టీలుగా కొనసాగుతున్నాయి. ఇవి మొత్తం మీద తీవ్రవాదుల వైఖరులనే ప్రదర్శిస్తున్నాయి.

ద్రావిడ సిద్ధాంతాలని ప్రచారంచేసే రాజకీయపక్షాలూ, ప్రాంతీయాభిమానాలని చాటేవీ వేరే ఉన్నాయి. ద్రా. ము. క., అ.భా. అ.ద్రా.ము.క., తెలుగుదేశం, శివసేన మొదలయినవి ఈ దినుసు రాజకీయపక్షాలు.

దేశంలోనిఅన్ని ప్రాంతాలకీ, అన్ని మతాలవారికీ, అన్ని భాషలు మాట్లాడేవారికీ స్వీకార యోగ్యమయిన రాజకీయ పక్షాలు కాంగ్రెసు రకం పార్టీలేఅని సందేహం లేకుండా అనవచ్చు. కాంగ్రెసు-సంస్కృతి అనేది ఒకటి ఉన్నదనీ, దానికి దూరంగా ఉండాలనీ చాటే కొందరు రాజకీయవాదులు తమ ప్రయోజనాలకోసం ఎటువంటి రాజకీయ పక్షాలతోనయినా చేతులు కలపటానికి సందేహించరు. శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ రాజీవ్ గాంధీల దోషాలుగా ఇటువంటివారిచేత విమర్శించబడేవి వారు కలిసి పనిచేసే ఇతర రాజకీయ పక్షాల నాయకులలో కనబడవని ఎవరూ అనలేరు. అవకాశవాదంలో వీరు ఎవరూ ఎవరికీ తీసిపోరు.

భారతదేశం ఒకటిగా కొనసాగేదాకా హిందీ రాష్ట్రాలలో ఎవరు ఎక్కువ బలంగా ఉంటే వారే కొత్తఢిల్లీనుంచి ఏలగలరని వ్యాఖ్యాతలు అంటూనే ఉంటారు. భా.జ.పా. కి హిందీ ప్రాంతాలలో కొంత బలంఉన్నమాట నిజమే కాని అది కాంగ్రెసు-ఐ, లోక్‌దళ్-బి వంటి వాటి బలాలతో పోల్చతగినది కాదు. భారతదేశంలో హిందువులుగా వర్ణించబడేవారి శాతం ఎక్కువ. ఇక్కడ సేదవారిశాతం చాలా ఎక్కువ అయినా ఇక్కడ హైందవపక్షాలుకాని, కమ్యూనిస్టు పార్టీలు కాని ఎన్నికలలో పెద్ద విజయాలు సాధించలేకపోతున్నాయి. భారత కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో పెద్దగా గెలవలేకపోయినా రాజకీయ ప్రచారం అనతగినదాని విషయంలో మాత్రం గణనీయమయిన సామర్థ్యంకలదిగా పేరుతెచ్చుకున్నది. కారణాలు ఏమయినప్పటికీ ఈ రాజకీయపక్షం చాలా వరకు కాంగ్రెసు(ఐ)-కే దగ్గిరగా ఉంటోంది.భా.జ.పా.నాయకులు కూడా జనసామాన్యంలో ఎక్కువ బలంకల వివిధ రాజకీయ పక్షాల నాయకులని ఆశ్రయించి కాంగ్రెసు-ఐ ఓటమికి వీళ్ళు కల్పించటానికి ప్రయత్నిస్తున్నారంటేసత్యందూరంకాదు. ముస్లిమ్ లీగ్‌తో ఇటీవలికాలంలో చేతులు కలపటానికి సందేహించనికమ్యూనిస్టునాయకులు కొందరు భా.జ.పా.ని మాత్రం ఒక మత ప్రధానమయిన రాజకీయపక్షం అని విమర్శిస్తున్నారు. ఆ పార్టీతో సహకరించలేమని అంటున్నారు. శ్రీ అద్వాని దీన్‌దయాళ్‌ధామ్‌లో చెప్పిన మాటలనిబట్టి భా. జ. పా. తక్కిన రాజకీయ పక్షాలతో విలీనంకావటానికి ఇష్టపడటంలేదు కాని శ్రీ రాజీవ్‌గాంధీని పడగొట్టటానికి మాత్రం ఎవరితోనయినా సహకరించటానికి సిద్ధంగాఉన్నదని తెలుసుకోవచ్చు.

పిల్లలు! లోపాలు!!

తల్లి ప్రాణమంతా బిడ్డమీదనే వుంటుంది. ఆ బిడ్డ ఆయురారోగ్యాలుతో దినదినాభివృద్ధి చెందాలని, జవసత్వం ఉజ్వలంగా వుండాలని కనిపించిన ప్రతి దేవుని ప్రార్థిస్తుంది. తను తిన్నా, తినకపోయినా బిడ్డకు మాత్రం కడుపునిండుగా పెట్టి తను (తల్లి) తృప్తిపడుతుంది. ఎంతో ప్రేమగా, అపురూపంగా చూసుకుంటూ 'అమ్మా! చిన్నారి! బంగారుతల్లీ! అయ్యా! తండ్రీ! నాన్నా! బంగారుకొండా' అంటూ ఎంతో గారాబంగా, ముద్దుగా పిలుచుకుంటారు ప్రతి తల్లి దండ్రులు ఇది సహజం!

కాని – బిడ్డల శాపమో, పాపమో అన్నట్లుగా కొంతమంది బిడ్డలకు అంగవైకల్యం సంభవిస్తుంది. అది తల్లి దండ్రుల దృష్టిలో పెద్ద నేరం! బిడ్డలు చేసుకున్న కర్మంలా వుంటుంది చూసేవారి దృష్టిలో. బిడ్డలకు ఏదన్నా తేడాచేసి జరగకూడనిది జరిగితే అది బిడ్డల తప్పు క్రింద లిక్కకడతారు ఈ అమ్మా – అయ్యలు. ఫ్లోస్ – జరగరానిది జరిగింది. వారివారి అదృష్టా అదృష్టాలమీద ఆధారపడిందనుకోండి. తల్లిదండ్రులు మాత్రం వారివారి లోపాలను క్షణక్షణానికి ఎత్తిచూపుతూ ఆ చిన్నారుల మనసులను , తూట్లు పొడుస్తుంటారు. (కొంతమంది).

మాకు తెలిసినవారున్నారు వారికి ఇద్దరమ్మాయిలు. వారి పెద్దమ్మాయి వయసు ఏడు సంవత్సరాలు. అయినా మసకవచ్చింది. డాక్టరు గారి దగ్గరకు తీసుకువెళ్ళారు కళ్ళజోడు వేయించారు. రెండో అమ్మాయి ఆడుకుంటూ ఆడుకుంటూ పడిపోయింది. కాలు విరిగింది. ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేకపోయింది. కాలు కొద్దిగా కుంటుకుంటూ నడుస్తుంది. ఇక ఈ అమ్మా – అయ్యలు మాత్రం 'ఓ గుడ్డిదానా! ఇటు తగలడూ! ఎక్కడ చచ్చావ్' అని, 'ఓ కుంటిముండ – పిలవంగానే తగలడవే' అంటూ ఆ యిద్దరి బిడ్డలను పిలుస్తుంటారు. అంతకుపూర్వం ఎంతో మురిపెంగా, ముద్దుగా చూసిన ఆ తల్లి దండ్రులు యిప్పు డిలా పిలుస్తుంటే ఆ బిడ్డలు చిన్నబోయిన మొహాలుతో ఆ యింట్లోనే బిక్కుబిక్కు మంటూ తిరుగుతుంటారు తమ (పెద్దలు) కోపాలను ఆ బిడ్డల మీదకు ప్రసరిస్తారు తమ కోపాలు తీరేవరకు ఆ బిడ్డలను కసితీర తిట్టితిట్టి శాంతిస్తారు ఆ బిడ్డలు కుళ్ళికుళ్ళి ఏడుస్తూ పరాయి యింట్లో వున్నంతగా దిగులుగా వుంటారు. అలా కన్న తల్లి దండ్రులే కసాయివారిలా, కఠినులులా ప్రవర్తించుతుంటే పరాయివారి సంగతంటారా!

పిల్లలకు ఏదో లోపం వున్నంతమాత్రాన వారికి నలుగురిలో తిరిగే హక్కు లేదంటారా? నవ్వుతూ తిరగడానికి వీలులేదంటారా! చెప్పండి? కళ్ళు కనిపించనంతమాత్రాన ఆ అమ్మాయిని 'గుడ్డిది "గుడ్డిది' అంటూ పిలుస్తూ, ఆ అమ్మాయిని నిత్యమనిమషానికి చిత్రహింసలు పెడుతుంటారు. కళ్ళు కనిపించనంతమాత్రాన ఆ అమ్మాయి బ్రతకడానికి వీలులేదన్నట్లుగా, కళ్ళు ఉంటేనే జీవితం అన్నట్లుగా క్రూరంగా ప్రవర్తించుతారు. కళ్ళున్నవారికంటే ఈ కళ్ళు లేని అమ్మాయే అందర్నీ చూడకలుగుతుంది. అర్థం చేసుకోకల సహృదయం భగవంతుడు ఈ బిడ్డకు ప్రసాదించాడు.

కన్నో, కాలో, చేతులో లేనంత మాత్రాన ఆ అమ్మాయిని (అబ్బాయిని) తేలికచేసి మాట్లాడడం మాత్రం మంచిదికాదు. ఆ బిడ్డల్లో ఏదొక లోపం వుందనుకోండి అంతమాత్రాన/ఆ బిడ్డలను ఆ లోపాలతోనే పిలవడం – వారి మనసులను బంధించడం బాగుందంటారా! 'ముదనష్టపు ముండ మా ప్రాణాలు తీయడానికి దాపరించినట్టుంది. దీని అందానికి తోడు మూతి వంకర ఎవ్వడు చేసుకుంటాడు? పుట్టంగానే చస్తే ఏ బాధా వుండకపోనూ' దీని దిగులుతో రేయింబవళ్ళు నిద్రకూడా వుండడంలేదు ఛ! ఛ! వెధవ బ్రతుకైపోయింది' అంటూ ఏటికిమాటికి, వీరికి ఎలాంటి కష్టం వచ్చినా ఆబిడ్డను తిట్టిపోయడం పరోక్షంగా ఆ బిడ్డను చావమన్నట్టుగా మాట్లాడడం. నేను చస్తే వీరికి ఎలాంటి సమస్యలుండవు కాబోలు. ప్రశాంతంగా వుంటారుకాబోలు' అనుకుని ఆ చిన్నారి హృదయం ఎలాంటి అఘాయిత్యం చేయడానికైనా సిద్ధపడుతుంది! సిద్ధపడుతున్నారు కూడా!

లోపాలున్నప్పుడు ఆ లోపాలుతో ఆ బిడ్డలను పిలవడం మాత్రం సభ్యతగా వుండదు. లోపాలున్నాయి అప్పుడు వారిని ఆ లోపాలుతో పిలవడం చేయకుండా ఆ లోపాలున్నా ఆ అమ్మాయి (అబ్బాయి)ని ఎంతో మురిపెంగా ప్రేమగా చూస్తూ "ఆ లోపమున్నంతమాత్రాన వచ్చిన నష్టం ఏమీ లేదంటూ హాయిగా, జాలిగా, నవ్వుతూ బ్రతకాలంటూ, చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలంటూ, ఆ లోపం వలన నీవు బాధపడాల్సిన పనిలేదు తల్లి నీ జీవితానికి ఆ లోపం ఏ మంత లోపం కాదు. ఈ ప్రపంచంలో నీ లాంటి వారెందరో వున్నారు. ఇంతకన్న లోపాలున్నవా రున్నారు.

బాధపడకు. ఎవ్వరేమన్నా దిగులుపడకు. నీ జీవితాన్ని చక్కగా మలుచుకోవడానికి ప్రయత్నించు. లోకుల మాటలు లక్ష్యపెట్టకు" అంటూ బిడ్డలకు సర్దిచెపితే ఆ బిడ్డల మనసులు తేలికపడతాయి. వారికి లోపమున్నట్టుగా మనం పదేపదే గుర్తుచేయకూడదు. అది ఎంతో తప్పు! వారు ఆ లోపం గురించి మరిచిపోయేటట్టుగా మనం తయారుచేయాలి

'ఆ నత్తోడు, ఆ మూగది, ఆ చెవిటిది, ఆ గూనిది, ఆ గుడ్డోడు, ఆ కుంటోడు' అంటూ లోపాలుపెట్టి పిలవడం, పదేపదే వారికి గుర్తుచేయడం తగదు. వారివారి తల్లి దండ్రులు ఏ దొక పేరుపెట్టి వుంటారు ఆ పేర్లుపెట్టి పిలవడం – చేయడం ఎంతో సంస్కారంగా వుంటుంది. లోపాలుపెట్టి పిలిచి, పిలిచి వారి పేర్లు మనం, వారు మరిచిపోయే అవకాశం వుంది. వారి హృదయాలు ఈ పేర్లవలన ఎంతో వేదనకు గురైపోతుంటాయి. మా అన్నయ్యగారమ్మాయి నల్లగా వుంటుంది అందరూ (బంధువులు, స్నేహితులు) 'నల్లది, నల్లది' అంటూ పిలుస్తూ వుండడంవలన ఆ అమ్మాయిపేరు యివ్వటికి ఎవ్వరికి తెలియదు చెప్పయింది బిడ్డలు పుట్టారు. ఇంకానల్లదేనని పిలుస్తారు.

లోపాలుంటాయి. ఉన్నంతమాత్రాన ఆ పేరుతోనే పిలవడం, ఛీదరించుకోవడం, అసహ్యంగా చూడడం ఎంతమాత్రం సంస్కారంగా వుండదు. చక్కటి మనసులున్నప్పుడు ఈ అవయవలోపాలు ఏ మంత లెక్కకారు. అసలు ఏ లోపం లేనట్లేలెక్కా! అన్ని అవయవాలు అందంగా, సవ్యంగావుంది మనసుకు లోపం వుంటే ఆ మనిషికి ఏం ఎలువవుంటుంది?

– కొడాలి శారదాదేవి

లేఖలు

పార్టీల కలయిక

ఆర్యా, త్వరలో జనతాపార్టీ,లోక్‌దళ్, కాంగ్రెసు (ఎస్), జనమోర్చా కలిసి పోవునని ఇదియే గనుక జరిగిన హిందీ ప్రాంతములలో కాంగ్రెసు (ఐ)కి గట్టి పోటీ ఏర్పడగలదని భావింపబడుచున్నది. ఏ పార్టీ కా పార్టీ బలహీనమని, నిరుపయోగమని రాజకీయముగా శూన్యమని భావింపబడే గదా ఈ కలయికకు ప్రయత్నము, గజేంద్రుడు సమసరించి నాలుగు సున్నాలు కలిసిన మన్నయే వచ్చునుగాని నలభై రాదు. కానపార్టీల కలయికవలన కాంగ్రెసుకు ప్రమాదము లేదు.

అదియునుగాక ధర్మమయ మహాతపమూ కాంగ్రెసు. దానికి ఉరుస్కారము నెహ్రూ కుటుంబ త్యాగము. దేశ స్వాతంత్ర్యమునకై లాఠీ దెబ్బలు తిన్నవాడు, జైలుకుపోయి అష్టకష్టములు పడినవాడు, అసువూర్యర్పణ జేసినవాడు ఆ చెట్టునకు కొనలు, కొమ్మలు, ధారప్రవాహనికము దానికి పుష్పములు, ఫలములను. సత్యాహింసామూర్తి గాంధి మహాత్ముని తపస్సు ఆ ధర్మ వృక్షమునకు మూలశక్తి. అట్టి ధర్మ తపమును పెకలించుట సాధ్యమయ్యేది పనిగాదు.

విన్నకోట సుబ్బారాయుడు,15/70 ఈదేపల్లి, మచిలీపట్నం.

పాఠశాల పరిస్థితి

ఆర్యా, వ.గో. జిల్లాలోని యర్నగూడెం గ్రామంలోగల శ్రీ బొల్లిన గంగరాజు జిల్లా ప్రజాపరిషత్ హైస్కూలులో విద్యార్థులు కూర్చొనడానికి కూడా బల్లలు లేవు. స్కూల్‌కి చెందిన పర్నిచర్ అంతా పాడైపోయింది, మరమ్మత్తు చేయడానికి ఆర్థిక సహాయంచేసే నాదుడులేడు. ప్రధానోపాధ్యాయులు ఈ విషయమై ఎన్ని సార్లు జిల్లా. ఏ. వి. కి తెలియజేసినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా జిల్లా. వి. వి. తగిన సహాయం చేయాలి.

ఈ స్కూల్ నుండి చాలామంది విద్యార్థులు ఎస్. ఎస్. సి. పరీక్షను వ్రాయడానికి పొడుగు గ్రామమైన అనంతపల్లి వెళ్ళవలసి వస్తున్నది.

సుంకవల్లి సత్తిరాజు, పంగాయగూడెం, దేవరపల్లి మండలం – 534313.

[గత సంచిక తరువాయి]

నీలియా బుజ్జిబాబు ప్రేమాయణం

రాంపిమాతలు సువర్ణకన్నన్

8| రాత్రి ఎనిమిదిగంటలయింది.

విశ్వం, శశి సినిమాకెళ్ళారు, వర్ధనిని ఎంత ఒత్తిడిచేసినా వెళ్ళలేదు.మాధవదాసు, ఆయన స్నేహితుడు ఆయన గదిదోహద్వారాన్ని చదరంగం ఆడుకుంటున్నారు. దేవకి, వంటావిడ ఏదో కబుర్లలో పడ్డారు. సూరమ్మగాడు ఆడుబైట నొకరు వేసిన మంచంమీద పడుకుని ఏదో ఆలోచిస్తోంది. వర్ధని హాల్లో కూర్చుని ఏదో నవల చదువుకుంటోంది. బుజ్జిబాబు మేడమీది తన రీడింగ్‌రూమ్‌లో పడుకున్నారు. ఇల్లంతా నిశబ్దంగా వుంది.

"పండుతల్లీ!... ఏం తోచడంలేదా?" దేనికో అటుగా వచ్చిన దేవకి అంది.

"అదేం లేదత్తా!" అంది వర్ధని నవ్వుతూ.

"నువ్వుకూడా సినిమాకెళ్ళాల్సింది!" అంది దేవకి.

"నాకెందుకో వెళ్ళాలనిపించడంలేదత్తా!"

ఇంకేం మాట్లాడకుండా మళ్ళీ వంటింటికేసి నడిచింది దేవకి. వర్ధని మళ్ళీ పుస్తకంలోకి తలదూర్చింది.

అయితే ఆమెకి పుస్తకంలోని మేటర్ బుర్రకెక్కడం లేదు. ఏవేవో ఆలోచనలు వుక్కిరిబిక్కిరి చేసేస్తున్నాయామెని.

అయిదు నిమిషాల తర్వాత పుస్తకం పక్కనపెట్టి మెల్లగా లేచింది. ఓసారి అటు ఇటు చూసి హాల్లోని మెట్లమీదుగా మేడమీది కెళ్ళింది.

ఆమె కాళ్ళు బుజ్జిబాబు గది దగ్గర ఆగాయి.

గదంతా చీకటిగా వుంది.

తలుపు దగ్గరగా వేసుంది.

మెల్లగా తలుపు తోసింది వర్ధని.

వరండాలోని లైటు వెలుగు గదిలో కాస్తపడీ గది అస్పష్టంగా కనిపిస్తోంది.

గోడకేసి తిరిగి పడుకున్నాడు బుజ్జిబాబు. నిద్రపోతున్నాడో, మెలకువగా వున్నాడో అర్థంకాలేదామెకి. నిల్లిలా గదిలోకి నడిచింది.

బుజ్జిబాబు కళ్ళు మూసుకున్నాడు.

వర్ధని అతని మంచం దగ్గరగా వెళ్ళి క్షణం అలాగే చూస్తూండిపోయింది.

అతని మొహం వాడినట్టుంది. నల్లని వుంగరాల జుట్టు చెదిరి నుదుటిమీద పడి ఫేస్ గారికి అల్లల్లాడుతున్నాయి. ఆ మసగ వెలుతురులోనే అతను ఆమెకి అత్యంత మనోహరంగా కనిపించాడు. అంతవరకు అదిమిపెట్టిన ఆ సుడిగాలి తరంగం పుట్టెత్తున లేచింది. ఆమెలోని ప్రేమవాహిని వెల్లువలా పొంగింది. అప్రయత్నంగా పెదవుల్ని విచ్చుకుని చిరునవ్వుని ప్రదర్శించాయి. చిలిసివూహలేవో కిలకిలలు పెట్టాయి.

మెల్లగా ఒంగి అతని చెంపమీద చెంప ఆన్చింది వర్ధని.

ఏదో స్వప్నలోకాల్లో విహరిస్తున్న బుజ్జిబాబుకా చెవ్వని స్పర్శ కల్లోలాగే తోచింది.

అతని చేపలు ఆమెని అల్లుకున్నాయి.

ఆమె వారించలేదు, మరింత హత్తుకుపోయింది.

క్షణం ఇద్దరూ స్వప్నావస్థలో వుండిపోయారు.

"దావా!" అతని చెవిలో గుసగుసగా అంది వర్ధని.

అప్పుడు స్పృహ వచ్చింది బుజ్జిబాబుకి. గిధల్న కప్పుతెరిచి చూశాడు.

ఆమె మొహం తన మొహంమీదికి వారిపుండడం గమనించాడు. క్షణం తనని తానే మర్చిపోయాడు, మరోసారి ఆమెని గుండెలకి హత్తుకోవాలన్నట్టు లాగాడు. ఆమె అతనిమీద పడిపోయింది.

ఆమె చెవ్వని పూసి అతని మెడకి తగులుతోంది.

"దావా!... అయ్ లవ్‌యు!..." అతని చెవిలో అంది వర్ధని. అప్పుడు పూర్తి స్పృహలో కొచ్చిన బుజ్జిబాబు చటుక్కున లేవడోయాడు. అయితే వర్ధని లేవనీయలేదు. అతనిచెంపమీద తన పెదవులాంచి అల్లరిగా నవ్వింది.

అతని హృదయం గాల్లో తేలినట్టనిపించింది. ఏవేవో కలగలసిన ఆనందం కలిగింది.

"వర్ధనీ!" అన్నాడు తన్మయత్వంగా.

"వర్ధని కాదు! పర్వతం!" అతని చెవిని నునిపళ్ళతో కొరుకుతూ అందామె.

పరవశించిపోయాడతను.

"ఇప్పుడు నువ్వు పర్వతం కాదు!" అన్నాడామె చుట్టూ తన రెండు చేతులూ బిగించి పట్టుకుని.

"నో; నేనెప్పుడూ పర్వతాన్నే!... నేను నీ పర్వతాన్ని!... నువ్వు నన్నలాగే పిలవాలి! లేకపోతే నాకు బాగాలేదు!" గోముగా అంది వర్ధని.

"ఓ! కే!... ముందు లే పర్వతం! నీకిందపడి అప్పడం అయిపోతున్నాను" ఆమె ఎర్రని పెదవులమీద తన పెదవులతో తియ్యని ముద్రవేస్తూ ఆమె చెవిలో అన్నాడు బుజ్జిబాబు.

హఠాత్తుగా ఆమెకి ఎక్కడ్నోని సిగ్గు ముంచుకొచ్చింది. అతని చేతుల్లోంది తప్పించుకుని. రెండు చేతుల్లోనూ మొహం దాచుకుని కిందికి పరిగెత్తి ఎదురొస్తున్న దేవకిని ఢీకొంది.

"ఏమిటే... ఏమిటా పరుగు?" బుగ్గలు నొక్కుకుంటూ అంది దేవకి.

"ఏ... ఏంలేదులే!" కందిపోయిన చెంపల్ని అరచేతుల్లో దాచుకుంటూ గదిలోకి పరిగెత్తింది వర్ధని.

ఆమె వాలకం అర్థం అయిన దేవకి పెట్లకేసి చూసింది

పై మెట్లమీద నిల్చున్న బుజ్జిబాబు కూడా సిగ్గుపడుతూ నేలచూపులు చూస్తున్నాడు. ఇద్దరి మొహాల్లోనూ అనిర్వచనీయమైన ఆనందం కనిపిస్తోంది.

దేవకి మొహం వెలిగిపోయింది.

"ఏమిట్రా... కొత్తగా ఒకళ్ళని చూసి ఒకళ్ళు సిగ్గుపడుతున్నారు?" అంది నవ్వుతూ.

"ఏంలేదమ్మా... కంగారుగా అనేసి మళ్ళీ గదిలోకి పరిగెత్తాడు బుజ్జిబాబు.

తృప్తిగా నిట్టూర్చింది దేవకి.

★ ★ ★

సాగర్‌ని గురించిన విషయమంతా విని గుండెలుబాదుకుంది సూరమ్మగాడు.

"అమాయకుళ్ళు వుండేవాడు!... ఇంత దుర్మార్గుడా?" అంది దేవకి ఆశ్చర్యంగా.

"ఏమిటో నమ్మలేకపోతున్నాను" అన్నాడు విశ్వం.

సాగర్ చేసిన లీలలు విన్న అందరికీ షాక్‌గానే వుంది. నర్మద వర్ధనిని పెకుక్కుంటూ వెళ్ళి తనగురించి చెప్పినందుకు, అనునయించి ఇక్కడికిరప్పించినందుకు, వర్ధనికి అర్థంలయేలా కథంతా చెప్పినందుకు నర్మదపట్ల బుజ్జిబాబు హృదయమంతా కృతజ్ఞతతో నిండిపోయింది.

[రేపు]

కోట్లు గడిస్తున్న ముఖ్యమంత్రి కొడుకు!

ఈ బొమ్మలో కనిపిస్తున్న వ్యక్తి పేరు శ్రీ చందన్‌బసు. ఈయన ఒకప్పుడు అంటే 1977 ప్రాంతంలో కలకత్తాలోని ఒక విద్యుద్దీపాల ఫ్యాక్టరీలో ఉండేవారు. ఆ తరువాత నుంచి ఈయన అంచెలవారీగా ఎదిగిపోయారు.

1980 నాటికల్లా ఒక పెద్ద బిస్కట్‌ల ఫ్యాక్టరీకి స్వంతదారు అయ్యారు. రవాణా వ్యాపారం మొదలుపెట్టారు. ప్రస్తుతం ఒక పెద్ద హోటల్, ఒక ఇన్‌వెస్ట్‌మెంట్ కంపెనీ కూడా ఈయనకు ఉన్నాయట. ఇవికాక కలకత్తా చుట్టుపక్కల ఉప్పు రకరకాల పరిశ్రమల్లో ఈయనకు పెద్దపెద్ద వాటాలు ఉన్నాయట.

ఒక దశాబ్దకాలంలో ఈయన కోట్లుకోట్లు సంపాదించగలిగారు.

దిని వెనుక ఈయన కృషి, దీక్ష, పట్టుదల లేదని ఎవరూ అనడం లేదు కాని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు ఈయనకు కన్న తండ్రికావడం గొప్ప అదృష్టమని మాత్రం ఎంతోమంది అంటున్నారు. శ్రీ చందన్‌బసు తండ్రిని అడ్డుపెట్టుకొని కోట్లు గడిస్తున్నారని పెద్ద గొడవగా ఉందిట.

బిస్కట్‌ల ఫ్యాక్టరీలో చెలరేగిన సమ్మె కారణంగా ఈ అంశాలన్నీ బైటపడ్డాయి. దీన్నిబట్టి అనీతి, బంధుప్రీతికి పార్టీల ప్రమేయం లేదనిపిస్తుంది.

– నేస్తం

ఉత్తరకాండ

యామిజాలపద్మనాభస్వామి

సర్గ – 88

అత్ర కింపురుషీర్భూత్వా
సైలరోధసి వత్స్యథ
అవాసస్తు గిరౌపస్మిన్
శీఘ్రమేవ విధీయతామ్ 22

సరే! మీరంతా కింపురుషాంగనలై యీ కొండచరంద నివసింపుడుగాని. నివాసానికి తగిన వస్త్రాలం ఏర్పాటు త్వరగా అవుగాక!

మూలపత్ర ఫలై స్సర్వా
వర్తయధ్వమథ నిత్య దా
త్రియః కింపురుషా న్నామ
భర్త్యాన్ సముపసంపన్నాథ 23

మీకు ఆహారం దుంపలూ పళ్ళూ బాగ వర్ధకములైన ఆకులున్ను అయి తుష్టిగా పుష్టిగా ఉంటుంది. మీరు కింపురుషులు భర్తలు అవుతాడు.

తాం క్రోధ్యా సోమపుత్రస్య
వాదం కింపురుషీ కృతా
ఉపాసాం చక్రిరే శైలం
పర్వస్తా బహుళా స్తదా 24

బుధుని మాట ఆ స్త్రీలకి వరంఅయింది, అందరూ కింపురుషాంగనలయారు. ఆ కొండ నాశ్రయించి ఉన్నారు.

సర్గ – 89

క్రోధ్వా కింపురుషోత్పత్తిం
లక్ష్మణో భరత స్తథా
ఆశ్చర్యమితిచాబ్రూతాం
ఉభౌ రామం జనేశ్వరమ్ 1

రఘురాముడు ఆ కాంతం కింపురుష వృత్తాంతం విని లక్ష్మణుడు, భరతుడున్నూ అహో! ఆశ్చర్యంగా ఉందే అని అన్నారు.

:– ఇంకా వినండి :–

అథరామః కథామేతాం
పూర్వమేవ మహాయశాః
కథయామాస ధర్మాత్మా
ప్రతాపవి సుతస్మవై 4

తదనంతర రాముడు- వినండి ఆ ఇంద్రమహారాజు వృత్తాంతం- అని చెప్పారు తదనాయి.

సర్వాస్తా విద్రుతాశ్చక్రుస్తా
కింనరీ ఋషిసత్తమః
ఉవాచ రూపసంపన్నాం
తాం స్త్రియం ప్రహసన్నివ 3

అలాగు మారాడు స్త్రీలందదన్ను. బుధుడు వారిని చూసి- సరే అనుకుని తదనంతర త్రిలోక సుందరియైన ఇంద్రుని ఉద్దేశించి నగుమోముతో అన్నాడు.

(సశేషం)

నిత్యభారతం

విస్తీ ఆరు వారిని
విలాగైనా దించి కాని
కాంగ్రీ వదవి విడరట
కాచుకు కూచుంటారట!

డయిలాగుల కేసెట్టులు
దట్టమైన చీకట్లు బూడిదగుట్టలు
ఇస్తున్నారట ద్రామారావు
ఇక అవుతారట వెంగ్రావు!

ఏమోబాబు విలా నమ్మడం
ఎవరైనా ఇదే చెప్పడం
ఆలోచన చాల సుఖం
ఆచరణే కడు ముఖ్యం!

–శ్రీరమేత్త

గ్రంథపరిచయము

బానిసత్వం అమ్మబడును

వెంకటరత్నం. పేజీలు: 5-00లు, ప్రచురణ :- ప్రజాశక్తి బుక్‌హౌస్; కారల్ మార్క్స్ రోడ్డు; విజయవాడ -520002.

ఇటీవల కవనకవిత్వంలాని దానిలో అంతర్భాగమైన మిసికవిత్వం కాని రాస్తున్న తరంలో వెంకటరత్నంగారి అభివ్యక్తిత్వం ఒక విలక్షణమైన పద్ధతిలో సాగుతోంది. అయన కవిత్వమ తన్మయి ఎక్కువగా మిని కవిత్వంలోనే కనబడుతోంది. ఒక లాంగ్ పోయెమ్ స్ప్రిపర్స్‌లో తీసుకునరాస్తే ఎట్లా ఉంటుందో చూదాం.

ఏ కవిఅయినా అతను నిజంగా కవి అయితే ఒక స్పష్టమైన దాప ధోరణి ఉంటుంది. వెంకట రత్నంగారి ధాప ధోరణి స్పష్టాస్పష్టంగానే వ్యక్తమవుతోంది. తనసమాజం పురాణప్రక్షిప్తపడిపోయింది అనేపరుకూ రాయన ధావం స్పష్టం. దీనికి విముక్తి మార్గం అలోచించడంలోగల దారం అస్పష్టం. భవిష్యత్తు మీద ఆశ. వర్తమానంమీద తిరగబడటం, ఎదిరించడం, మొదలైన భావాలు తనాడు వపన భవిత్వంలో కలం పడుతున్న ప్రతివాడు చెబుతున్నదే. అస్పష్టత్వంగానను, అవగాహ్యకరంగానూ ఉన్న ఒక సమాజం పెను మార్పుకు గురై తల్పరతంగా ఒక మానవీయ సమాజం పుట్టాలంటే సైద్ధాంతిక భూమికలో పోరాటం జరిగితేనే కాని సాధ్యమయ్యే పనికాదు. కవి సమాజములో మార్పుని అంచేతనస్సుకు తన్నని సరిగా అతని కవిత్వానికి రాయ సైద్ధాంతిక భూమిక అవసరం అవుతుంది. అప్పుడు కవి నిబద్ధతవుతాడు.

బానిసత్వం అమ్మబడును సంపుటిలో వెంకటరత్నం గారు ఉన్న వ్యవస్థ స్వరూపాన్ని వ్యంగ్యాత్మకముగా చూపెట్టారు.

పొట్లో నీళ్ళు కరిసే ప్రతుం
చాలాన్ని లెక్కగట్టి
నల్ల బజారులో మునుగుతూని
ప్రపంచాన్ని గుర్తుపట్టి
అంటదాని తనం పాటించే
అవినేతల రిష్టును చేతపట్టే
వస్తున్నారు :
నేటి బాధలు రేపటి పాటలై
జాగ్రత్త : జాగ్రత్త :

చదవటానికైతేబాగున్నై పైపాదాలు వాస్తవం అనికాదు. ఎరిమెంటరీ ఎడ్యుకేషన్ దగ్గర్నుంచి విశ్వ విద్యాలయ విద్య వరకూ పాఠ్య గ్రంథాలేమి, అధ్యాపకులేమి నేర్పుతున్న దేమిటి : ఈ వాస్తవాలు తెలుసుకోకుండా ఉండటం ప్రమాదకరమైన విషయం. పై పాదాలు వెంకటరత్నం గారి భ్రాంతికి నిదర్శనాలు.

మత దురహంకారుల
మారణ హోమానికి గురై
రాత్రి భాగ్యనగరం
ఉస్మానియా ఆసుపత్రిలో చేరింది
కట్టెలు దూసిన రెండు మతాలు
ఒంటి నిండా కట్లలో ఒకే వార్డులో
ఎందెందు లయి.

అనే పాదాలు మత విద్వేషాలు వాస్తవస్థితికే కావ్యరూపం ఇతమిత్థ వ్యంగ్యం ఉంది; అవిశేషం ఉంది. ఈ లక్షణమే కవిత్వానికి ప్రాణం.

మీ ప్రతి కే లేం బండిక ఈ సంపుటిలో చిట్ట చివరి కవిత. ఇందులో సకంటి రత్నంగారు తమ అసలైన సిద్ధాంతం వెనుక దాక్కున్నట్టుగా కనబడుతుంది. గొంతులోస్పష్టత ఉంటే కవిత్వంలో దాగిఉన్న వ్యంగ్యంలో కూడా స్పష్టత ఉంటుంది. ఈ అంశికలో వెంకటరత్నంగారి గొంతు ఏదో ధ్యానంని ప్రయత్నిస్తున్నట్టు, కొంచెంగాతడబడుతున్నట్టు అనిపిస్తుంది.

కలియుగ మాయల పికేట్ల
ప్రాణంకోసం
సప్త సముద్రాల అవతలున్న
చింతకోసం
బాల వర్ధులు సముద్రాన్ని
యీదుతూనే ఉన్నారు
అంటా యదార్థంగానే ఉంది కాని ఈదే విధంలో నేడు విదోమార్పుతుంది
అందుకే నాకు భయంగా ఉంది

ఆ మార్పుని వెంకటరత్నంగారు పసికట్టినందుకు సంతోషమే కాని అట్లా తమ గమనించినట్టుగా అయన వెలువలకు రాకపోవటం తో చదివే మైన విషయం. కవిత్వంలోనూ, జీవితంలోనూ మునుగుతూ లేకుండా ఉరకేనే మంచిది.

టి. యల్. కాంతారావు

మహాభాగవతోపాఖ్యానములు

డా॥ శ్రీమతి సామ్రాజ్య లక్ష్మీరావు, ప్రాప్తిస్థానం: రమణి ప్రచురణ, 38/3 ఆర్.టి. విజయ నగర్‌కాలని, హైదరాబాదు-500457.

వెల: 35రూ

"భాగవతము చెవినిపడుటగ తరమౌనె పూరైన తమ్మిపూరైన" అని పోతనామాత్యుని నిర్ణయం. ఆ మహాగ్రంథము నందలి ఉపాఖ్యానాలందూ వాటి అంతర్యాలను పట్టిన విశిష్టతనూ రసప్రాధాన్యమునూ అవశ్యకమైన రచి మూలగ్రంథవాగనుసరించి రచించినవి "నిరాంత వ్యాసం" గ్రంథ రూపాన ముద్రితమయింది.

భక్తిస్వరూప స్వభావవివరణ రచయిత్రి హృదయ వైదుష్యానికి దర్పణంలని భావించాడు.

తృతీయ స్కంధము. ప్రోతనకాలాధికములకు చెందిన విషయం వరనీయమే.

చతుర్థస్కంధము- భాగవతోపాఖ్యానములు- అనే విషయం- దాటి అరకర్మంతెరిపే రచనగా రచయిత్రి రచనాపెదర్థ్యానికి ప్రతిపంకం...

ఇందు ద్వాదశ స్కంధమునందలి 'విశేషాంశములు. తత్పరము- అనే పర్వ పండిత పామరహృదయ స్పందనమై ఉన్నది.

సందర్భానుసారంగా మగవారి అలంకారాలూ, స్త్రీల అలంకారాలూ, పైగల క్రీడలూ, సాంఘిక పద్ధతులూ స్పష్టీకరిస్తూ సోదాహరణంగా వివరించి ఉత్తమ విదుషగ్రహణమునకు అన్ని విధాలా యోగ్యతాంశములున్నట్టు భావించి పిష్ట వ్యాఖ్యాంగా అభినందిస్తున్నాను.

శ్రీ లలితా త్రిశతీ కామ సంజీవని అంధ్ర వివరణము

అంధ్ర వివరణము : డా॥ తాళ్ళూరి సీతారామ దన్వంతరి. ప్రకాశకులు: సారస గ్రంథ మంజరి- తెనాలి. 522201.

వెల: రు. 12-00.

హయగ్రీవుడు శ్రీదేవి ఆజ్ఞచే అగస్త్యునకు ఉపదేశించిన దివ్యకృతి శ్రీ విద్యాకృతి యీ కృతి. దీనికి కామ సంజీవని పేరుతో ఆంధ్రవివృతి రూపొందించిన సుకృతి శ్రీ సీతారామ దన్వంతరి. అనాది శ్రీ విద్యోపాసకులలో అగ్రగణ్యులై విరజిల్లిన శ్రీ క్రియానంద నాథుని పౌత్రుడు. తాత యందు గూడు కట్టుకున్న రెండు విద్యలకూ తగిన వారసుడైన ధన్య జీవియీ "ధన్వంతరి"... మానవులలో అందరికీ పట్టనిభాగ్యం రచ మనుషునికి పట్టింది. అది శ్రీ మాత "కరుణా భరణం" అని నిర్ధారించి కరిందవచ్చు.....

ఔను. శ్రీ విద్యను "శ్రీవిద్య" అని పలికే గోస్వతుం పలుపంను నేనూ కొన్నేళ్ళ క్రితం వినేవాణ్ను. నాలో నేను నవ్వుకునే వాణ్ను... భవతు శ్రీవిద్యనుగూర్చి వివృతి రచయిత తెలివినవిషయం దీనిలోముందే ఉన్నది. అదిచదివి అర్థం చేసుకుంటే జిజ్ఞాసువులు సంతృప్తులౌతారు. ఈ గ్రంథం గురించి బ్రహ్మశ్రీ హరిసాంబశివరావు శాస్త్రిగారిరచన గ్రంథాత్మదర్శనం చేయుస్తుంది. అంతకన్న "సమీక్ష"గా వ్రాయవలసిదేలేదు.

పండితులకి సందర్శించిన అక్షర బిందువులకి శ్రీ దన్వంతరి రచన పన్నదళ ప్రకాశవమయింది. పదారవళళలో ప్రపంచ"దళ" "ప్రోదళ" అయింది. అదే "దాళ" అది దహరాకాశమండలానికి నిత్యతేజోరేఖ. ఈ విషయం శ్రీమాత త్రిశతి నామమునకూనమస్కారం అవుతుంది.

శ్రీ ధన్వంతరి "అమ్మ" పేదకి లోకం, అధ్యాత్మికం అయిన అర్థ ధ్వనియనూ ఇచ్చి అజ్ఞానకు, విజ్ఞాలకున్నూ అనంత ప్రదాత అయినట్టు నేను అర్థంచేసుకున్నాను.

శ్రీమాత ఉపాసనపద్ధతి కూడా యీ కృతియందు అక్షరాక్షరం దరించి సాధకులకు ఉపకృతిఅయింది.

దివ్యధామ సంధరితమైన యీ వివృతిని రచించిన యీ ధన్వంతరిని ధన్యమైన శ్రీశ్రీలా పీఠాధిపతి "కవర్ డిజైన్"లో ముద్రించి అత్తికలన బంధపడిన శ్రీ జయదు కొత్త గారిని మనూఘ ప్రశంసిస్తున్నాను.

యామిశెట్టి పద్మనాభస్వామి

"నీకూ నాకూ పెళ్ళంటు" రికార్డింగ్‌లో బాలు, జయకృష్ణ, జంధ్యాల

"నీకూ నాకూ పెళ్ళంటు"

జంధ్యాల, జయకృష్ణల కాంబినేషన్‌లో తయారౌతున్న సరో నవ్వుల పంట "నీకూ నాకూ పెళ్ళంటు". వారం వారం పాఠకులను నవ్వుల్లో ముంచెత్తిన ఈ సీరియల్ ఒకేసారి రెండున్నర గంటలపాటు ప్రేక్షకుల్లో నవ్వుల్లో ముంచెత్తడానికి ఈ నవ్వుల కావ్యానికి ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం ఎ.వి.టి.యం. "ఆ" రికార్డింగ్ థియేటర్‌లో శ్రీకారం చుట్టుకుంది.

"రారి చూపులే ఈ పులకింతలా, రారి ముద్దులే ఈ గిలిగింతలా" అంటూ డౌన్ టెంపోలో రామేశ్వరరావు రాసిన గీతాన్ని స్వీకరణంగా చక్రవర్తి చిత్రంలో కరిని బాలు పాడగా రికార్డ్ చేశారు.

21వ శతాబ్దపు కథచిత్రపు దమ్ము కథ ఇది. ఆ దమ్ము మనవరాలి పెళ్ళి కోసం పడే తాపత్రయం ఈ చిత్ర కథ. ఈ పాత్రకు ప్రముఖ తారగన్న నూతన తార అయితే పాత్రకు జీవం పోస్తుందని హైదరాబాదుకు చెందిన శ్రీపతి రత్నాసాగర్‌ని ఈ పాత్రకు ఎన్నుకున్నాం" అన్నారు జంధ్యాల.

హీరోగా రాజేశ్వర్ నటించే ఈ చిత్రంలో నాయిక ఇంకా ఎన్నిక కాలేదు. ఏప్రిల్ 15 నుండి మే 15 వరకు ఒకే షెడ్యూల్‌లో హైదరాబాదులో షూటింగ్ పూర్తవుతుంది.

డా॥ రాజశేఖర్, తండ్రిమోహన్, సూతన్‌ప్రసాద్, వేలు, బ్రహ్మానందం, రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, పీరభద్రరావు ప్రధాన పాత్రలు నటించే ఈ చిత్రానికి కథ: ముళ్ళపూడి, కెమెరా: సి. విజయకుమార్, కూర్పు: గౌరీశంకర్, ప్రొడక్షన్ : యోగానంద్, రామ్మోహన్, టీడీ అసోసియేట్ : వి. వి. సత్యనారాయణ, సహకార దర్శకులు : బద్రం రామకృష్ణ, వి. పుల్లారావు, నిర్మాత: జంధ్యాల, జయకృష్ణ, రచన, దర్శకత్వం: జంధ్యాల.

— కె. ఉమామహేశ్వరరావు

నైవి. వి. సి. మూవీస్ "ప్రేమ కిరీటం"లో కళ్యాణచక్రవర్తి

ఈ నెలాఖరులోనే "ప్రేమ కిరీటం"

ప్రముఖ సాంఘికచిత్ర, యాక్షన్ దర్శకుడు వెంకట్రావు, కథానిలయం వైస్మన్ శ్రీరంగం ప్రసాద్ నిర్మాణంలో శ్రీపతి ప్రభాకర, ప్రముఖ కథకుడు జి. రామ్మోహనరావు దర్శకత్వంలో యువతరంనాయకుడు కళ్యాణచక్రవర్తి హీరోగా నిర్మించిన ప్రేమ కథా చిత్రం "ప్రేమకిరీటం" ఈ నెలాఖరులోనే విడుదలకురుంది.

తన్నని లభించని ఉన్న నిర్మాత యాక్షన్ గద్దెశంకర్ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రాన్ని చూసిన వారంతా తప్పకుండా హిట్ అవుతుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఏ విషయంలోనూ కాంప్రమైజ్ అవకుండా విన్నచిత్రంగా ప్రారంభం అయి భారీ చిత్రంగా తయారయిన ఈ "ప్రేమకిరీటం" చిత్రానికి ప్రముఖ రచయిత్రి, పాత్రికేయురాలు కుమారి పాటిబండ్ల విజయలక్ష్మి వ్రాసిన "ప్రేమకిరీటం" నవల ఆధారం. కళ్యాణచక్రవర్తి, చంద్రమోహన్, మ్యుజికల్ మోహన్, జగ్గయ్య, గుమ్మడి, వేలు, నవధారతో బాలాజీ, కుషిబూ, అశ్వని, శ్రీలక్ష్మి, షావుకారు జానకి, ఫరిని వంటి ప్రముఖ తారాగణం నటించిన ఈ చిత్రానికి కథ-స్క్రీన్‌ప్లే :పాటిబండ్లవిజయలక్ష్మి మాటలు : కాశీవిశ్వనాథ్, సంగీతం : మహాదేవన్, డాన్స్ : చిన్నిప్రకాష్, కళ : కె. రామలింగేశ్వరరావు, కెమెరా : ఎస్. నవకాంత్, సహకారదర్శకత్వం: పత్తిబాబు, పైరెక్షన్, ప్రొడక్షన్ కంట్రోల్ : తాండవకృష్ణ, నిర్మాణం: యాక్షన్గద్దెశంకర్ప్రసాద్, నిర్మాత : శ్రీమతి ప్రభావతి, స్క్రీన్‌ప్లేదర్శకత్వం: జి. రామ్మోహనరావు.

బి. ఎ. రాజు

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విశ్వవసు నామ సం. చైత్ర మాసం. బ. దశమి మంగళవారం.

1988 వ సం. ఏప్రిల్ 12 : మంగళవారం, బ. దశమి : ఉ : 7-15. ఏకాదశి:రె 4-36 భరిష్టా : రా: 8-30 వర్జ్యం : రా: 3-06 మొదలు 4-34 వరకు.

1988 వ సం. ఏప్రిల్ 13 బుధవారం, బ. ద్వాదశి: రా. 1-44 శతభిషం:సా. 6-29 వర్జ్యం: రా: 12-20 మొదలు 1-48 వరకు.

12-4-1988 మంగళవారం శక సం. 1910 చైత్రం - 23

మేషం: ఆదాయం గల దినం. పత్రికా రంగాన మీ ప్రసిద్ధి అతిశయిస్తుంది. అనుకూల మిత్ర సమాగమం. పత్రికా రంగ ప్రసిద్ధులకు అనుకూల దినం, గ్రహించండి.

వృషభం: విద్యావిషయ సంపన్నుల సహకారమున్నది. రాజకీయాలందు అనుకూలం. ఇంట శుభం జరుగవచ్చు. ఆదాయమున్నది, గ్రహించండి.

మిధునం: రాజకీయాలందు మేలు లేదు. సదాగౌరవానికిఅవకాశం. వృత్తియందు అనుకూలం. స్థిరగదుండుట కొంత మేలు చెప్పదగిన దినం.

కర్కాటకం: ఆప్త మిత్ర దర్శనం, బంధు వర్గీయులు సహాయం చేయవలసిన అవస్యకత గల దినం. ఒక వేళ : దూర ప్రాంతాలకు మీరు ప్రయాణింపవచ్చు.

సింహం: మీకు గాలించే వస్తువులందు జాగరూకత అవసరం. ఏదో అనానుకూలత రావచ్చు. బంధుమిత్ర సమాగమానికి అవకాశం. గ్రహించండి.

కన్య: శుభకార్యాలోచనలుంటాయి. పుణ్యకార్యావరణమునకు అనుకూలం. రాజకీయంగా మేలున్నది. గ్రహించాలి.

తుల: దూరప్రాంతాలనుండి మిత్రులు గాని, బంధువులుగాని ఇంటికి రాగలరు. ఆదాయమున్నది. వ్యాపారానికి రోజు లేదు. కోపతాపాలు తగవు.

వృశ్చికం: రాజకీయాలందుమేలు గాదు. మిత్రులలో బంధువులతో సంభాషించేటప్పుడు శ్రద్ధ ఎంతైనా అవసరం. ఉత్తరాల మూలంగా పలు విషయాలు గ్రహిస్తారు.

ధనుస్సు: రాజకీయవాదులకు అనుకూలం. రాశియందున్న "శని" రజిత మూర్తి. ఏ విషయంలోనైనా మీకు ఎలాంటి బెంగలేదని గ్రహించండి.

మకరం: సూతనమిత్రసమాగమం. జాయింటు వ్యాపారాన అధికమేలు. స్థితియందు పెంపు "కోర్టు" వ్యవహారాలందు మీకు అనుకూలమే.

కుంభం: ఆదాయమున్నది. ఏవో పరిస్థితులు క్రికరం దాదాకరమేగా! ఇక నుండి లేదు. ధనలబ్ధి, ఉపకార మిత్ర సందర్శనం, బంధుప్రీతిగల దినం.

మీనం: దూర ప్రాంతాలనుండి బంధువులుగాని, పరిచయులుగాని,హితులు గాని ఇంటికి రావచ్చు. ఉద్యోగ వ్యాపార విషయం మీకు అనుకూలంగా నెరవేరనున్నది. పత్రికా ప్రకటనలందు కొందరు కొందరు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

అనంతపురం జిల్లాలో 43 డాక్టర్ల పోస్టులు ఖాళీ

అనంతపురం, ఏప్రిల్ 11 : అనంతపురం జిల్లాలో 43 డాక్టర్లపోస్టులు ఖాళీగా ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా॥ ఎం.సి. నరసింహులు విలేఖరుల సమావేశంలో తెలిపారు. జిల్లాకు 167 డాక్టర్ల పోస్టులు మంజూరుకాగా ఇంతవరకు 124 పోస్టులు భర్తీచేశామని తెలిపారు.

ప్రతి 30 వేల జనాభాకు ఒకటి చొప్పున ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపాడు. జిల్లాలో ప్రస్తుతం 59 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, త్వరలో మరో 13 ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పాడు.

బుక్కరాయ సముద్రం, పెద్దపడుగూడు, గుంతకల్లు, గుత్తి, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లోని కొత్తపాడు, తెగువనహళ్ళి, నాగసముద్రం, దేవాపల్లి, పి.కోటంపల్లి, గడేహోతూరుగ్రామాలలో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేశామని తెలిపాడు. పుట్టపర్తి, బుక్కపట్నం మండలాల్లోని వెంగాయమ్మ చెరువు, పామిడిపర్తి గ్రామాల్లోని డిస్పెన్సరీలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుగాఅప్ గ్రేడ్ చేశామనిచెప్పాడు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ప్రమోషనాలను గ్రామీణ ప్రజలకు వివరించడానికి సినిమాప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాలు విరివిగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపాడు.

అనంతపురం జిల్లాలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సల వార్షిక లక్ష్యం 30,600 కాగా ఫిబ్రవరి నెలాఖరుకు 14,736 ఆపరేషన్లు నిర్వహించామని, ఇతర కుటుంబనియంత్రణ పద్ధతులను అమలుచేయడానికి కావలసిన పరికరాలను కూడా సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కుటుంబ సంక్షేమ కార్యక్రమంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు శ్రీ ఎన్.రామారావు బహుమతులు అందచేశారు. జిల్లా ఆదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా॥ జి.వై. వెంకటనరసమ్మ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. (వి)

క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 : రాష్ట్రంలో క్రీడారంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించి ప్రోత్సహిస్తుందని పర్యాటక శాఖమంత్రి డా॥ అల్లాడి రామకుమార్ హామీ ఇచ్చాడు. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి, రెండుకోట్లు కేటాయించిందని తెలిపాడు. మహబూబ్‌నగర్ పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఏప్రిల్ 1 నుండి 3 వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించాడు. ఈ మూడురోజుల టోర్నమెంటులో రాష్ట్రంలోని వివిధ వాలీబాల్‌జట్లు పాల్గొన్నాయి.

టోర్నమెంటులో పురుషుల విభాగంలో హైదరాబాద్ సెంట్రల్ ఎక్సైజుజట్టు, మహిళల విభాగంలో దక్షిణమధ్య రైల్వే జట్టు ట్రాఫీలను గెలుచుకొన్నాయి. విజేతలకు ట్రాఫీలను, బోర్నమెంటులో పాల్గొన్న జట్లకు షీల్డులను మంత్రి శ్రీ రాజకుమార్ అందచేశారు.

సభకు ఎమ్మెల్యే శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. టోర్నమెంటును నిర్వహించిన రెవరెండ్ శ్రీమతి ఎం.బి. జాన్, వారి కుటుంబ సభ్యులను వక్తలు ప్రశంసించారు.

జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ శ్రీ జె. వెంకటయ్య, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. పి. రుద్రారెడ్డి, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎల్. వెంకట్రామిరెడ్డి, గుంటూరు జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కలెక్టరు శ్రీ వెంకటస్వామి తదితరులు ముగింపు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజల విరాళాలతో పంచాయితీ భవనం

రైల్వేకోడూరు, ఏప్రిల్ 11 : పుల్లంపేట మండలంలోని టి. కడపపల్లి గ్రామములో ప్రజలు విరాళాలు సేకరించి శ్రమశక్తితో నిర్మించిన పంచాయితీ కార్యాలయ భవనాన్ని నూరు మిద్దెల సమాజ్ అధ్యక్షులు శ్రీ కె. నారాయణయ్య ప్రారంభించారు. ప్రభుత్వ నిధులకోసం ఎదురు చూడకుండా స్వశక్తితో భవనం నిర్మించుకొన్న గ్రామస్థులను ఆయన అభినందించారు.

పెదన్నలో డాక్టరు శ్రీ ఆంజనేయులు ఎం. ఆర్. వో. శ్రీ ఎం. నారాయణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఐ. ఆర్. డి. పి. క్రింద యిటికల మంజూరు

ఉరవకొండ, ఏప్రిల్ 11 : ఉరవకొండ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకముక్రింద 1987-88 సం॥ నకు గాను మొత్తం 143 మందికి యిటికలు మంజూరు చేశారు. ఎస్.సి.కార్మికులకు, రు. 6 వేలు ప్రకారము మొత్తము 8 లక్షల 13 వేల రూ. పంపిణీ చేస్తున్నారు.

ఎస్.సి. యాక్షనప్లాను క్రింద 83 మందికి మొత్తం 4 లక్షల 83 వేలు మిగిలిన 55 మందికి 3లక్షల 30 వేలు మంజూరు చేసినారు. ఇందులో వీరభద్ర 13 మంది యున్నారు. గ్రామోదయ పథకముక్రింద ముగ్గురికి, ఒక కడపీస్ సెంటర్‌కు, రెండు స్టేజనరీ షాపులకు మొత్తం 55 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఉరవకొండ స్టేట్‌బ్యాంక్ మేనేజరు శ్రీ రాధాకృష్ణమూర్తి తెలియజేశారు.

అనంతపురం మున్సిపల్ సమావేశంలో గలభా

అనంతపురం, ఏప్రిల్ 11 : మార్చి 31వతేదీన వైస్‌చైర్మన్ శ్రీ నారాయణరెడ్డి అధ్యక్షతనజరిగిన మున్సిపల్ సమావేశము ఎన్నటిలాగే గందరగోళ ప్రారంభమయి గందరగోళ ముగిసింది.

గత కౌన్సిల్‌సమావేశంలో మంజూరైన రు.12.22లక్షలవ్యయంతోకూడిన 27 పనుల బాధ్యతను కాంట్రాక్టర్లకు ఈసమావేశంలో అప్పగించారు.

వివిధపనులకు కంట్రాక్టర్లకు పనులు అప్పగించడంలో అనేక అవకతవకలు జరిగినట్లు టి.డి.పి కౌన్సిలర్ శ్రీపుంజకీ కాశిరెడ్డి ఆరోపించాడు. ఈ ఆరోపణను ఖండిస్తూ వైస్ చైర్మన్ శ్రీ వైపుల్లా (తెలుగుదేశం) అన్ని సక్రమంగానే జరిగినట్లు ప్రకటించగా, పనులు చేపట్టడానికి అవకాశాలు కల్పించే వైస్ చైర్మన్ ఆజెండాలో పేర్కొన్న పనులను అనుమతించవల్సిందిగా కోరడంతోనే ఆరోపణ నిజమని నిరూపితమవుతోందని, తమకు సంబంధించిన కంట్రాక్టర్లకు పనులు అప్పగించడంలో వైస్ చైర్మన్, వైస్-చైర్మన్ చేతులు కలిపారని సభ్యులు ఆరోపించారు

వైపుల్లా తాను పనులకు అవకాశాలు కల్పించలేదని, నిధులు దుర్వినియోగాన్ని మాత్రమే ప్రతిఘటిస్తున్నానని తెలిపారు వైపుల్లాపై ఆరోపణ చేస్తున్న టి.డి.పి. కౌన్సిలర్ శ్రీ నారాయణస్వామిని తెలుగుదేశం కౌన్సిలర్ శ్రీఅమీనాయుడు కూర్చోమనడంపై ఇండిపెండెంట్ కౌన్సిలర్ శ్రీ పి. వి. విఠల్ అభ్యంతరం తెల్పుతూ సభ్యుల అభిప్రాయం వ్యక్తపరిచే హక్కును కాపాడవల్సిందిగా చైర్మన్‌ను ఆయన కోరారు.

ఆజండాలోని 8వఅంశంలో ఒకవనికి తక్కువ కోట్‌చేసిన కంట్రాక్టర్లకు పనిని అప్పగించక ప్రత్యేకంగా ఒక కంట్రాక్టరు నేమను సిఫారసుచేసే అధికారం ఇంజనీర్‌కు ఉందా అని చైర్మన్ ఇంజనీర్ శ్రీ సుబ్బారావును ప్రశ్నించాడు. అందుకు సమాధానం చెప్తూ ఇంజనీరు అందులో తప్పేమీ లేదని, అందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వు కమీషనర్ వద్ద ఉన్నదని ఆయన ప్రస్తావించిన అందాటులో లేనందున ఈ విషయాన్ని వాయిదా వేయాలని కోరారు.

ఇది కేవలం వైస్‌చైర్మన్, వైస్‌చైర్మన్‌లు తమకు కావల్సిన కంట్రాక్టర్లకు పనులు అప్పగించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంగా ఉన్నదని, అందులో రాజకీయం కలుగచేసుకొనే అవసరంలేదని పలువురు కౌన్సిలర్లు వ్యాఖ్యానించారు (వి)

బోధన్‌లో లోవోల్టేజి

బోధన్, ఏప్రిల్ 11 : బోధన్ డివిజన్‌లో లోవోల్టేజి వల్ల కరంటు మోటార్లు కాలిపోయి నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ కోతవల్ల పంటలుండిపోతున్నాయని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడటం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరాను సరియైన వేళలు నిర్వర్తించక పోవటంవల్ల మరికొన్ని ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కొన్ని గ్రామాలలో విద్యుత్ కోతవలనమండేనిటి బోరింగులు, చిన్న తరహా పరిశ్రమలు పనిచేయడం లేదు. రోజుకు 12 గంటల పాటు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, అధికమైన వేళలు నిష్ప్రయోజనాలని బోధన్ డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

రైల్వేకోడూరులో స్పీడ్ బ్రేకర్ల అవస్యకత

రైల్వేకోడూరు, ఏప్రిల్ 11: రైల్వేకోడూరులో రోలు గేటుదాటి పట్టణానికి వచ్చే దారి గుండా ప్రధాన రహదారిలో నిత్యం లారీలే మగ్గుతూంటాయి. ఇతర వాహనాలలో లారీలే ఎక్కువ. తరచు ప్రమాదాలు జరిగి, ట్రాఫిక్ జామ్ అయిపోతోంది. రద్దీ రహదారిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను అదుపు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండాలని రంపూపో, రోడ్డుకిరువైపులా టీ అంగడి షాపులు పెట్టుకొనివేస్తున్న 300 మంది నిరుపేదలుబడ్డీలనుపోలీసులు ఇటీవల తొలగించారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా కార్యక్రమం

ఆదోని, ఏప్రిల్ 11 : : ఆదోని ఆర్టీసీ డిపో కార్మికులు తమ సమస్యల పరిష్కారానికై రేపటి 2వ తేదీ భోజన విరామ సమయంలో డిపో మేనేజరు కార్యాలయం వద్ద ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వాన కార్మిక సమస్యల పరిష్కారానికై "ధర్నా" కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యస్.గోపాలరెడ్డి ధర్నాకు నాయకత్వం వహించారు. కర్నూలు ప్రాంతి ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ యస్. సేష్టావలి కార్మికుల సమస్యలు ప్రస్తావించారు.

ఏపీటీడీ సర్టిఫికెట్లు ఇచ్చిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, అనారోగ్య కారణమున విధులకు హాజరు కాకపోతే పూర్తి జీతం ఇవ్వాలని, అన్ని పోస్టుల సైట్ అవుట్ విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, న్యాయపరమైన కార్మికులకు అనుకూలంగా మార్పు చేయాలని, అవసరాలనుసరించి కార్మికులకు సెలవు మంజూరు, ఎ.డి.సి లపై పెంచిన పనిభారాన్ని తగ్గించాలని, డ్యూటీ టార్టులు మార్చులుచేసే కార్మికులపై విధించిన అదనపు పనిభారాన్ని తగ్గించాలని, డిపోనందు ఆఫుడ్ అసిస్టెంట్ రొంగించాలని, కార్మికులపై చెలరేపుపర్యాదు మానాలని, యూనియన్ కార్యకర్తలపై కక్ష సాధింపుపర్యాలు నివారించాలని, కార్మికుడు పంపే విజ్ఞప్తి పత్రాలకు తగిన అప్రూవల్ లెటర్ ఇవ్వాలని కార్మికులు డిమాండ్లు.

విలీన ప్రకటన సమయ డిపో అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యస్. మస్తాన్ వలి అధ్యక్షత వహించారు. (కం)

తెలుగుదేశం పార్టీ గెలుపొందిన మండలాలు

కరీంనగర్, చెన్నూరు, చిగురుమామిడి, తిమ్మాపూర్, గంగాధరపేట, నిజిల్లా, ఎల్లారెడ్డిపేట, ముత్తారం, కమాన్‌పూర్, గంగాధర, రామడుగు, జమ్మికుంట, జగిత్యాల్, వెంకటపల్లి, కళాలాపూర్, వీణవంక, మైదాపూర్, ఇబ్రహీంపట్నం, సారంగపూర్, ఎల్కతుర్తి, బోయినపల్లి, అడవిమత్తారం, కొత్తపేట, మల్లాపూర్, బొప్పపండి, రమలాపూర్, హుస్నాబాద్, కొడిమ్యాల, మల్యాల.

కాంగ్రెసుపార్టీ గెలుపొందిన మండలాలు

ముస్తాబాద్, మానకొండూర్, చేమురువాడ, రాడివెన్న, ఇల్లంతకుంట, కాటారం, మహాదేవపూర్, రామగుండం, సుల్తానాబాద్, ఓదెల, కోహెడ, రేణికుంట, దర్శపురి, హుజూరాబాద్, తేలుకుంట, భీమదేవరపల్లి, జూ

కాంగ్రెసు పటిష్ఠతకు రాయపాటికుటుంబంకృషి

గుంటూరు, ఏప్రిల్ 11 : గుంటూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు రాయపాటి కుటుంబం విశేషకృషి చేసిందని ఆదివారంనాడు గుంటూరు గ్రామీణలో ఇటీవల నుసికాలం హత్తిఅయిన రాజ్యసభ సభ్యులు శ్రీ రాయపాటి సాంబశివరావు అభినందనసభలో వక్తలు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనేత శ్రీ ఇ.ఎస్. వోట్యులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లింగంనెట్టి తిమ్మారావు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీచెన్నుపాటి హనుమయ్య సభను ప్రారంభిస్తూ భారతదేశంలో కాంగ్రెసుపార్టీ సేవ ప్రజలను ఉత్తరిస్తుంది అనిఅంటూ శ్రీ రాయపాటి సత్కృషంలోని ప్రధానిగా సంబంధాలు పెంచుతున్నారని జిల్లా అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ ప్రభుదాసు తన ప్రసంగంలో శ్రీ రాయపాటి సాంబశివరావు శ్రీ కోటారెడ్డి తన్నంపుకాంగ్రెసుపార్టీ నిజాలు కష్టతి పెంచలేదని నచ్చే పార్టీ మెంటును బలోపేతం చేయాలంటే అన్నారు.

ఈ సభలో ప్రసంగించిన వక్తలందరూ శ్రీరాయపాటి కుటుంబంకాంగ్రెసు పార్టీ అభివృద్ధికి ఎన్నడూ వెనుకంజ వేయలేదని రాష్ట్రం మొత్తం మీద తెలుగు దేశం అధికారంలోకి వచ్చినను నంటాపు జిల్లాలో మాత్రం కాంగ్రెసుపార్టీ మెంటా ఎసరు చేయడానికి రాయపాటి కుటుంబం ప్రధానకారణమని ప్రస్తుతించారు.

శ్రీ ఇ.ఎస్. వోట్యులు శ్రీ రాయపాటిని సూరపు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.

ఇంకా సుంపుట పూలమాలలతో సుంచెత్తారు.

ఈ సభలో మాజీ పార్లమెంటుసభ్యులు శ్రీ మేమూరి బాగ్యోరావు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ రాయపాటి శ్రీనివాస్ వైస్ చైర్మన్ శ్రీ వాడ్రాలంకోటిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ ప్రభుదాసు వైస్ చైర్మన్ శ్రీ కె.వి.ఎల్. నరసింహారావు, మాజీ చైర్మన్ శ్రీ గాదాను కొండంరాపు కార్యదర్శి శ్రీ మెట్టు కృష్ణారెడ్డి తదితరులు శ్రీ రాయపాటిని ప్రస్తుతించారు.

శ్రీరాయపాటి సాంబశివరావు తన ప్రసంగంలో తనకు దక్కనిలేక పోయినా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేస్థితిలో కృషి చేస్తానని వాగ్దానం చేశారు. (ని)

జగ్‌జీవన్‌రామ్ జయంతి

గుంటూరు, ఏప్రిల్ 11 : స్వర్గీయ బాబు జగ్‌జీవన్‌రామ్ 80వ జయంతి సందర్భంగా బి.ఎస్.టి.యు.సి. కార్యాలయంలో జరిగింది. నగరాధ్యక్షులు శ్రీ కస్తూరి సైదులు అధ్యక్షత వహించారు.

అగ్నేయ రైల్వే టెండర్లు

వాల్తేరు డివిజన్ పరిధిలో ఒక లక్ష న్యాయస్థానం కొత్తవలసలోహెచ్ టాంకుకు సి, ఐ. పైపులైను ఏర్పాటుకు అనుభవం కలిగిన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు [Tender Notice No. 19/88/ML/WAT/Engg] కోరబడినవి. దరావత్తు రు. 12000/-. పని సుమారు విలువ రు. 600000/-.

టెండర్లను 22-4-88 సా. 3.00 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా.3-30గంటలకు హాజరైన టెండర్దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షములో తెరవబడును.

టెండరు ఫారములు (యితరులకు మార్చుకొనరాదు)వివరములను నెట్టు 1కి రు.50/-(తిరిగి యివ్వబడదు) చెల్లించిన డివిజనల్ క్యాషియర్ అండ్ పేమాస్టరు/అగ్నేయరైల్వే, వాల్తేరు వారికి లేదా వాల్తేరుడివిజనులో, యే స్టేషనుమాస్టరుకు గాని చెల్లించి, సదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదాడుని ఆఫీసునుండి ఫారములు పొందవచ్చును.

టెండరు తెరచుతేదీకి ముందురోజు అనగా 21-4-88 సా. 5-00 గం. వరకు టెండరు ఫారములు దాఖలు చేయబడును.

డివిజనల్ రైల్వేమేనేజర్,
(ఇంజనీరింగ్) వాల్తేరు,
Engg. 5/dt 5.4.88.

సవరణ

11-4-88 సోమవారం ఆంధ్రపత్రిక 6వ పేజీలో ప్రచురించిన కారంపూడి లక్ష్మీతులశమ్మ నిర్యాణం ప్రకటనలో "దావ వేడు కారంపూడి అక్కయ్యకు బదులు కోటయ్య"గా చదువుకొనవలెను.

అగ్నేయ రైల్వే టెండర్లు

వాల్తేరు డివిజన్ పరిధిలో ఒక లక్ష న్యాయస్థానం కొత్తవలసలోహెచ్ టాంకుకు సి, ఐ. పైపులైను ఏర్పాటుకు అనుభవం కలిగిన కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లు [Tender Notice No. 19/88/ML/WAT/Engg] కోరబడినవి. దరావత్తు రు. 12000/-. పని సుమారు విలువ రు. 600000/-.

టెండర్లను 22-4-88 సా. 3.00 గంటల వరకు స్వీకరించి, అదే రోజు సా.3-30గంటలకు హాజరైన టెండర్దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షములో తెరవబడును.

టెండరు ఫారములు (యితరులకు మార్చుకొనరాదు)వివరములను నెట్టు 1కి రు.50/-(తిరిగి యివ్వబడదు) చెల్లించిన డివిజనల్ క్యాషియర్ అండ్ పేమాస్టరు/అగ్నేయరైల్వే, వాల్తేరు వారికి లేదా వాల్తేరుడివిజనులో, యే స్టేషనుమాస్టరుకు గాని చెల్లించి, సదరు రశీదును దాఖలు చేసుకొని యీ దిగువ సంతకపుదాడుని ఆఫీసునుండి ఫారములు పొందవచ్చును.

టెండరు తెరచుతేదీకి ముందురోజు అనగా 21-4-88 సా. 5-00 గం. వరకు టెండరు ఫారములు దాఖలు చేయబడును.

డివిజనల్ రైల్వేమేనేజర్,
(ఇంజనీరింగ్) వాల్తేరు,
Engg. 5/dt 5.4.88.

అగ్నేయ రైల్వే టెండర్లు

ఈ దిగువ వివరించిన పనులకు వేర్వేరుగా సీలు వేసిన టెండర్లుకోరబడుచున్నవి.

టెండరునోటీసు నెం.DCE/KRC/T/88/1 బుట సవరణ: కోరాపుట్-రాయగడ బ్రాడ్‌గేజ్ రైలుపై కోరాపుట్ మరియు తుమ్మూడపేటమధ్య 29525 వద్ద పుట్ ఓవర్‌బ్రిడ్జికి ఆర్.సి.సి.డెక్ స్లాబు ప్యాబ్రికేషన్, ఎరెక్షన్, లాంచింగ్, మరియు కాస్టింగ్ పనులకు పేస్ 1 నిర్మాణము. పని విలువ సుమారుగా రు. 26,825/- ధరావతు మరియు సెక్యూరిటిడిపాజిట్ రు.700/-

టెండర్లను 19-4-88 సా.3గంటల వరకు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), పేస్-1, అగ్నేయరైల్వే, కోరాపుట్ (ఒరిస్సా) వారి ఆఫీసునందు స్వీకరించి అదేరోజు సా. 3-30 గం.కు హాజరైన టెండర్ల సమక్షములో తెరవబడును.

టెండరు డాకుమెంట్లు ప్రతి సెట్టుకు రు. 50/- చొప్పున డివిజనల్ క్యాషియర్/అసిస్టెంటు చీఫ్ క్యాషియర్ (ఎస్ అండ్ పి), అగ్నేయ రైల్వే, విశాఖపట్నం వారికి లేదా ఈ రైల్వేలో ఏ స్టేషను మాస్టరునైనా చెల్లించి, మనీ రసీదును దాఖలు చేసుకొని 18-4-88 సా. 5 గం. వరకు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), అగ్నేయ రైల్వే, కోరాపుట్ (ఒరిస్సా) వారి నుండి టెండరు ఫారములు పొందవచ్చును. రిజిస్టర్డు పోస్టులో టెండరు ఫారములు పంపబడుటకు టెండరు ఫారం ఖరీదు రు. 75/- (డెబ్బయి ఐదు రూపాయలు) మాత్రం ప్రతి సెట్టుకు చెల్లించాలి. టెండరు ఫారముల కోసం చెల్లించిన పైకం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరిగి యివ్వబడదు.

బయటి ఫర్నిచర్‌లోని ఫర్నిచరు రు. 75/- (డెబ్బయి ఐదు రూపాయలు మాత్రం) ప్రతి సెట్టుకు మనియార్డరు ద్వారా డివిజనల్ క్యాషియర్/అసిస్టెంట్ చీఫ్ క్యాషియర్ (కన్‌స్ట్రక్షన్), అగ్నేయ రైల్వే, విశాఖపట్నం వారికి చెల్లించి, మని ఆర్డరు రసీదు జతపరిచి దరఖాస్తులను ఈ దిగువ సంతకపుదాడునికి పంపవలెను. టెండరు డాకుమెంట్లను రిజిస్టర్డు పోస్టులో అక్నాలెడ్జ్‌మెంటు రసీదుతో పంపబడును. బట్వాడాలో అలస్యానికి లేదా నష్టానికి తాము బాధ్యులము కాము.

ఎన్నికైన టెండరు ఫారములు ఒరిజినల్‌గా చెల్లించినప్పటికి వాటిని ఉపయోగించబడదు.

డిప్యూటి చీఫ్ ఇంజనీర్
కన్‌స్ట్రక్షన్, కోరాపుట్.
Engg. 7/5-4-88

పెన్షన్ చెల్లించక పోవడం శోచనీయం

దాచేపల్లి, ఏప్రిల్ 11 : ఉద్యోగం కష్టాన్ని పెట్టుబడిగా మార్చి అధికారంలో జేరి రాష్ట్రం సొమ్ముపై ప్రభుత్వం అందులో జమకలందుకూడా ఆ ఉద్యోగికి తిరిగి ఇవ్వకపోవడం శోచనీయమని, పెన్షన్ అనేది సరియైన కాలంలో కట్టించి పనిచేసి ప్రభుత్వంపై ఆధారపడి బ్రతుకొన్న పొమ్ము అని ఆరోపించి రైల్వే ఉద్యోగం నుండి ప్రాంతీయ మాజీ అధ్యక్షుడు శ్రీ పసుపులేటి బాలేశ్వరరావు ఇక్కడ జరిగిన రైల్వే పెన్షనర్ల అరవ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ అన్నారు.

ఈ సమావేశానికి ఎస్.ఎస్.ఆర్.ఎస్. అధ్యక్షుడు శ్రీ దేవ నుండరం అధ్యక్షత వహించారు. ఉద్యోగులు తమ సర్వీసు ప్రారంభంలో చెల్లిస్తున్న పి.ఎఫ్. రూపాయికి ఉన్నవిలువ ప్రస్తుత్యా పూర్తి విలువ కలిగివిధంగా పనివిరమణ కారణంగానే రూపాయి విలువ తగ్గుచున్న కారణంగా ఉద్యోగులు నష్టపోతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా 40 సంవత్సరాలు పనిచేసి బయలుదేరిన ఉద్యోగికి 32 నెలల గ్రాట్యుటీ, దానిపై పన్నుకూడా రావలసి వుండగా ప్రభుత్వం కేవలం 16 నెలల గ్రాట్యుటీ మాత్రమే ఇస్తుందని ఆయన అన్నారు.

సంఘ సభ్యులు అధ్యక్షులుగాఉండి, ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఆయన చెప్పారు.

ఈ సమావేశంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ శంకరరావు, అసోసియేషన్ న్యాయవాది శ్రీ ఎ.వి. సుబ్బారావు, మాజీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రసంగించారు. ఈ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పుల్లయ్యప్రసాదు వందన సమర్పణ చేశారు. (నవా)

తెలుగు పత్రికల 'రంగుల యుద్ధం'

హైదరాబాద్ ఏప్రిల్ 11 : తెలుగు దిన పత్రికలలో "పందలంగుల సంగ్రామం" సాగుతోంది. దేశంలో ప్రథమంగా మూడు ప్రధాన దినపత్రికలు ప్రతిరోజూ రంగుల ముద్రణను ప్రవేశపెట్టాయి.

ఆధునిక ముద్రణ విజ్ఞానం, నవీన కమ్యూనికేషన్ల సాధన సామగ్రిని మమకూడుకొని ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు దినపత్రికలు ప్రాంతీయ భాషా పత్రికా రంగంలో కొత్త విప్లవం తెస్తున్నాయి.

హైదరాబాద్ నుండి వెలువడుతున్న అరడజను తెలుగుదినపత్రికలలో మూడు పత్రికలు ప్రతిరోజూ రంగుల బొమ్మలను ముద్రిస్తున్నాయి. బొమ్మలతో పాటు వార్తాశీర్షికలు, వార్తలు కూడా రంగులలో వస్తున్నాయి.

రెండునెలల నుండి ఈనాడు,జ్యోతి, ఉదయం పత్రికలు "రంగుల యుద్ధం" సాగిస్తున్నాయి. ఆంధ్రజ్యోతి, ఉదయం పత్రికలు హైదరాబాద్ ఎడిషన్లనే ప్రతిరోజూ రంగుల ముద్రణను పరిమితం చేయగా, ఈనాడు పత్రిక విజయవాడ ఎడిషన్‌లో కూడా ప్రతిరోజూ రంగుల ముద్రణను ప్రవేశపెట్టింది. తిరుపతి, విశాఖపట్నం ఎడిషన్లలో కూడా రంగుల ముద్రణను ఈనాడు ప్రవేశపెట్టబోతున్నది.

ఈనాడు పత్రిక రంగుల యుద్ధంలో ప్రవేశించి ప్రతిరోజూ రంగుల బొమ్మల ముద్రించడంలో ఉగాదుం. ఆంధ్రజ్యోతి కూడా ప్రతిరోజూ రంగుల ముద్రణ ప్రారంభించాయి.

రంగుల ముద్రణ వల్ల సర్క్యులేషన్, అడ్వర్టయిజ్‌మెంటు ఆదాయం పెరుగుదల అంతగా పెరిగిందిలేదు, ఖర్చులు మాత్రం పెరిగాయి.

తెలుగు పత్రికా రంగంలో పెరిగిన పోటీవల్ల రంగుల ప్రవేశంతోపాటు కొత్త పీడ్లుకూడా పోటీచేయబడ్డాయి. ఆంధ్రప్రభ ప్రతివారం దినమూ ఆనుబంధాన్ని రెండురంగులో ముద్రిస్తున్నది.

తెలుగు దినపత్రికలకు శ్రీకారం చుట్టిన "ఆంధ్ర పత్రిక" ఆదివారం అనుబంధాన్ని రెండురంగులో ముద్రిస్తున్నది. "హరివిల్లు" "రంగులరాట్నం" అనుబంధాలు రంగులో వస్తున్నవి.

ప్రస్తుతం తెలుగు పత్రికల పరస్పర ప్రధాన రంగుల సంగ్రామం జరుగుతోంది. ఈయుద్ధంలో ఎవరు నెగ్గుతారనేది కాలం నిర్ణయించవలసిందే.

"హటావో" ఉద్యమం విరమణకై ఆరేటి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : గత ఐదేళ్ళల్లో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రభుత్వం రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు జరిపినందున "ఎన్. టి. ఆర్. హటావో" ఉద్యమాన్ని విరమించుకోవలసిందిగా రాష్ట్ర రోడ్ రవాణా శాఖ వైస్ చైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య కాంగ్రెస్ వారికి విజ్ఞప్తి చేశారు.

గత 35 సంవత్సరాలు కాంగ్రెస్ పాలనలో గద్దెక్కిన కాంగ్రెస్‌నాయకులు వినాయకులై ప్రజలను మరచి వారి ముఠాలను, బంధువులను కాపాడుకుంటూ పోయారని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అగాధం ఏర్పడిందని, కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు విరుగుపుట్టి 1983లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చారని ఆయన అన్నారు.

శ్రీ రామారావు రాష్ట్రంలోకోటికిపైగా పేదప్రజలుండాలని రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తూ, గత ఐదేళ్ళల్లో బలహీన వర్గాలకు 10 లక్షలు పక్కాగృహాలు నిర్మించారని, పేదలకు సంక్షేమకరమే తీర్పుదోషులు పక్షపాతచేస్తున్నారని తెలిపారు.

వ్యవసాయ కూలీలకు, వితంతువులకు ప్రభుత్వం పెన్షన్‌లు ఇస్తోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోగత 35ఏళ్ళు, కేంద్రంలో40సంవత్సరాలుగా అధికారంలోగల కాంగ్రెస్‌పార్టీ సాధించలేని ప్రజలకు అవసరమైన తిండి, బట్ట, నీడనుతెలుగు దేశం ప్రభుత్వం కల్పిస్తున్నందున ఎన్.టి.ఆర్. హటావో మానుకోవాలని శ్రీ కోటయ్య కాంగ్రెస్‌పార్టీ వారికి విజ్ఞప్తి చేశారు.

రాంభోట్లవారిపాలెం చోరీలో ముగ్గురు అరెస్ట్

దాచేపల్లి, ఏప్రిల్ 11 : గత వారాది రాంభోట్లవారి పాలెంలో జరిగిన చోరికి సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ గ్రామానికి చెందిన ఒక ఇంజనీర్ ఇంట్లో దొంగలు ఇనుప పెట్టెను పొలాలలోకి దీసుకు వెళ్ళి వగలగొట్టి రూ. 10వేల అస్తిని దోచుకున్నారు. దాచేపల్లి డి.ఎస్.పి. శ్రీ కె. చంద్రయ్యగౌడ్ పర్యవేక్షణలో సి.ఐ. శ్రీ యం. రవి, రేపల్లె సి. ఐ. శ్రీ కె. రామయ్యలు శుక్రవారంనాడు యండ్రగుంట్ల కోటి, పృథ్వీ పుల్లయ్య, బొడ్డు రాజులను నిర్దేశాలలో అరెస్ట్ చేసి వారి నుండి పెండి, బంగారు నగలను స్వాధీనపరచుకొని రిమాండ్‌కు పంపారు.

బాపట్ల యువజనకాంగ్రెస్ అధ్యక్షుడుగా బాషా ఎన్నిక

జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ఎండాకాలం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ చైర్మన్ శ్రీ నీలం సత్యనారాయణ కాంగ్రెస్‌వారి చలివేంద్రాన్ని ప్రారంభిస్తూ అన్నారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ యస్.హెచ్.ఎల్.బాషా, ఉపాధ్యక్షుడుగా శ్రీ డి. వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ కె. అంజనేయులు, కోశాధికారిగా శ్రీ జి. దిలీప్‌కుమార్ ఎన్నికైనారు. (నవా)

బలహీన వర్గాలపై "పాదుపు" కత్తెర వద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : రాష్ట్ర ప్రభుత్వం పొదుపుపేరిట బలహీన వర్గాలకు కల్పిస్తున్న ఆర్థికపరమైన ప్రయోజనాలను ఉపసంహరించుకున్న వాటిని పునరుద్ధరించాలని భారతీయ దళితజాతుల సంఘం రాష్ట్రశాఖ డిమాండ్ చేసింది.

దళిత జాతుల రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ సి. నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. పిల్లదేవ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. బి. కృష్ణారావు అధికారపత్రికావిలేకరులు సమావేశంలో దళితులకు గత ప్రభుత్వాలు కల్పించిన వివిధ సౌకర్యాలను రాష్ట్రప్రభుత్వం పొదుపు పేరిట ఉపసంహరించడం శోచనీయమని అన్నారు.

బలహీన వర్గాలవారికి ఇళ్ళస్థలాల పంపిణీకార్యక్రమాన్ని, ప్రైవేట్ విద్యా సంస్థలలో చదువుతున్న ఎస్.సి. ఎస్.టి విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు చెల్లింపు పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తిచేశారు.

దాదు జగ్‌జీవన్‌రామ్ సంక్షేమ సంస్థం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం జంట నగరాలలో 10ఎకరాలభూమిని కేటాయించాలని, ఏప్రిల్ 14వ తేదీన ఆయన జన్మదినం సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాసంస్థలకు సేవలు వినూత్న ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

వచ్చేనెల బారరీయ దళిత జాతుల సంఘం సమావేశాన్ని జంట నగరాలలో ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు.

సెనేట్ సభ్యులుగా కాలేజీ కరస్పాండెంట్

ఏలూరు, ఏప్రిల్ 11 : ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగా పి.సి.ఆర్. రెడ్డికాలేజి కరస్పాండెంట్ శ్రీ వి.వి.ఎస్. ప్రసాద్ నియమితులైనారు.

ఏలూరుకు త్రొత్త డి.ఎస్.పి.

శ్రీ కె.వి. కృష్ణరావు డి.ఎస్.పి.గా ఇక్కడ బదిలీ బాధ్యతలు స్వీకరించారు. (ఎ)

శిక్షణా తరగతులు

గుంటూరు, ఏప్రిల్ 11 : గుంటూరు టి.టి.సి.ఎస్. కళాశాలలో ఈ నెల25వ తేదీ నుండి విద్యార్థి వసతి పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలపై శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు వి.టి.వి.సి.నగర శాఖ అధ్యక్షులు శ్రీ టి. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

రు. 10 వేల అస్తి చోరీ

దాచేపల్లి, ఏప్రిల్ 11 : ఇక్కడకు సమీపంలోగల సూర్యాంక ఎయిరోస్పేస్ స్టేషన్‌లో దొంగలు పడి పైపులు, సోపానట్టు, సిమెంటుతెలో సుమారు మొత్తం రు. 10వేల విలువగల ఆస్తిని దోచుకొని పోయారు. దాచేపల్లి ఎస్.ఐ. శ్రీ షేక్ వినహస్సేన్ దర్యాప్తు చేస్తున్నారు. (నవా)

తాడేపల్లిగూడెం పురపాలకసంఘము వారి

ఆర్.ఓ.సి.నెం.ఎఫ్1-6800/87, తేది : 8-4.88

టెండరు నోటీసు

తాడేపల్లిగూడెం పురపాలకసంఘమునకు దిగువ సదహరించిన వివరముల ప్రకారం 1988-89 సంవత్సరమునకు కన్సర్వెన్సీ సామాగ్రి అర్హులతి మండలు, దానాలు వగైరా సరఫరాచేయుటకు మరియు ట్రాక్టరు రిపేరుచేయుటకు సీల్డ్‌వేసిన టెండర్లు 25-4.88వ తేదీ సోమవారం సాయంత్రము గం. 4-00 లకు స్వీకరించబడి అదేరోజు గం. 4-05 నిలకు తప్పకుండా హాజరయిన టెండరుదారుల సమక్షములో సరఫరా టెండర్లు తెరవబడును. గడువు ముగిసిన తరువాత వచ్చిన టెండర్లు ఏ విధముగాను స్వీకరించబడవు. దరావత్తు చెల్లించుటకు మరియు షెడ్యూలు ఖరీదు చెల్లించుటకు ఆఖరు తేది 23-4-88 శనివారం.

వ. నెం.	సరఫరా చేయవలసిన వస్తువు వివరము	దరావత్తు	షెడ్యూలు ఖరీదు
1.	ప్రజారోగ్యశాఖకు కన్సర్వెన్సీ సామాగ్రి సరఫరాచేయుటకు.	రు 1500/-	రు పై. 10.40
2.	సున్నపురాయి బట్టీయందు కార్బిన్ తయారు చేయబడిన తెల్లని పొడి రాతి సున్నం సరఫరాచేయుటకు.	500/-	10.40
3.	మున్సిపల్ ఆయుర్వేద డిస్పెన్సరీకు మరియు మాతాశిశుసంరక్షణ కేంద్రమునకు ఆర్డోవతి మందులు సరఫరా చేయుటకు,	400/-	10-40
4.	పురపాలకసంఘ పశువులకు పరిగడ్డి సరఫరాచేయుటకు.	1200/-	10-40
5.	పశువులకు ఉంపటలు, తెంగనిండి సరఫరాచేయుటకు.	1050/-	10-40
6.	ప్రజారోగ్యశాఖ వర్కర్లకు స్వచ్ఛమైన కొబ్బరినూనె మరియు బ్లీచింగ్ పౌడర్‌లను సరఫరాచేయుటకు.	2000/-	10-40
7.	ఎ. పి. డబ్ల్యు. 2446 నెంబరు గల ట్రాక్టరునకు రిపేర్లుచేయుటకు	400/-	10-40

దరావత్తు నిమిత్తము చెక్కులు అంగీకరించబడవు. డిమాండ్‌డ్రాఫ్టులు అంగీకరించబడును. రిపేరు చేయవలసిన ట్రాక్టరును ఆఫీసు పనిచేయు వేళలలో తనిఖీచేసుకొనవచ్చును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) యల్. వెంకటేశ్వరరావు,
కమిషనర్.

భూ సేకరణ ప్రకటన

కలెక్టరువారి కార్యాలయము, శ్రీకాకుళం

లేఖ సంఖ్య. 436/85/సాం. సం. (2)/ తేదీ. 15-3-1988

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923 వ సం. 38 వ చట్టము వలన సవరించబడిన 1894 సం॥పు భూ సేకరణ చట్టము 6వ సెక్షను క్రింద రూఢీ ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన సుమారు 0-94-5 హెక్టాలు విస్తీర్ణం గల మెట్ట/పల్లం భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీన వర్గముల వారికి ఇండ్ల స్థలములు కల్పించు నిమిత్తము అవసరమైనందున భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగాల క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు లావేరు మండల రెవిన్యూ అధికారి వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువులను జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1)/(2)వ ఉపవిభాగం క్రింద శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసును ప్రచురించిన తేదీ నుండి 15 రోజులుముగిసినమీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును లావేరు మండల రెవిన్యూ అధికారి వారి కార్యాలయములో ఉంచబడియున్నది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం మండలం : లావేరు గ్రామము : పోతయ్యవలస

సర్వే నెంబరు	విస్తీర్ణము హెక్టాలు	భూమియొక్క వర్గీకరణము	భూస్వామి లేక అనుభవదారుని పేరు	ఎక్విడిషను భూములపైగల వివరములు
1	2	3	4	5
51/3	0.43-5	మెట్ట	కుంపిల్లి అప్పినాయుడు మరియు సూర్యనాయుడు	నాలుగు చిన్న కొబ్బరి మొక్కలు
51/4ఏ	0.04-0	పల్లం	కుంపిల్లి లచ్చయ్య తండ్రి పాపయ్య	
51/5ఏ	0.05-0	"	కుంపిల్లి పోలీసు తండ్రి పాపయ్య	
51/6	0-18-0	"	కుంపిల్లి సత్యనారాయణ	
51/8	0-07-0	"	చింతలపల్లి అప్పలనర్సమ్మ భర్త రామస్వామి	
51/9	0-03-5	"	దీలో	
51/10	0-08-0	"	కుంపిల్లి పోలీసు తండ్రి పాపన్న	
51/7	0-05-5	"	కుంపిల్లి సూర్యనాయణ	
మొత్తం:	0-94--5			

(సం.) యస్. చెల్లప్ప,
కలెక్టరు, శ్రీకాకుళం.

తె. స. : Ro No. 1-139/SKL/Advt I/C1/87/
dt. 25-3-1988.

సమాజానికి మహిళా విశ్వవిద్యాలయం సేవలు

తిరుపతి, ఏప్రిల్ 11 : స్త్రీలకోసం గాని, సమాజంకోసంగాని మామూలు విశ్వవిద్యాలయాలు చేయని సేవలను మహిళా విశ్వవిద్యాలయాలు చేయాలని విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం ఉపాధ్యక్షులు ప్రొ॥ కె. సచ్చిదానంద మూర్తి కోరారు. అలా చేయబడుచేని తమ పనులగడను సార్థకత చేసుకోవాలనికూడా కోరారు.

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పట్టా ప్రదానోత్సవ ప్రసంగం చేస్తూ విశ్వవిద్యాలయాలలోను, కళాశాలలోను మహిళల అభ్యుదయానికి అభివృద్ధి కార్యక్రమాలు విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం చురుగా అమలుపరుస్తున్నదన్నారు. ఆరోగ్య ప్రణాళికలో మహిళలు-అభివృద్ధి అన్న అంశాలను చేర్చడం ముదావహమన్నారు. 1988-2000 కాలంలో మహిళల నిమిత్తం మానవ వనరుల శాఖ కొత్తపథకాన్ని రూపొందించింది. దానిని ప్రణాళికా సంఘానికి పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని అధ్యక్షులుగా మహిళల విషయమై ఒక జాతీయ సంఘాన్ని నియమించింది.

తమ ప్రసంగంలో ప్రొ॥. సచ్చిదానందమూర్తి మహిళలు-పని-పురుషులలో సరి సమాన హక్కులు అన్న అంశాలపై వివరించారు.

పతివ్రత-ఏకపత్నీవ్రతం విశిష్టతను వివరించారు. పతివ్రత అంటే దానిన కాదని, కేవలం కామక్రీడకు ఉపయోగించే భోగవస్తువుకాదని, కేవలం పతికి అంకితమైనదని, అతని క్షేమధారలో పాలుపంచుకుంటుందని ఆయన తెలియచెప్పారు.

పతివ్రత-ఏకపత్నీవ్రతం అంటే వేరే ఏమీలేదని, అది వివాహ వ్యవస్థకు సంబంధించినదని దంపతులు ఉభయులు జీవితాంతం పరస్పరం మానసికంగా, శారీరకంగా కలుసుకుంటూ ఉండాలని అన్నారు.

అవసరప్రాయమైన శ్రీ పుడుచ. సంబంధాల ద్వారా శైథిల్య వివాహ వ్యవస్థ స్థిరత్వాన్ని సమకూర్చుకున్నది. మార్క్సిస్టులుకూడా దీనిని గుర్తించారు.

కుటుంబ సమైక్యత, సమగ్రత విషయమై శ్రీ గోస్వామేద అతని సహచరులు, మరి కొందరుమంది నాయకులు చెప్పడం ఆశ్చర్యజనకం కానేరదు. దంపతులకు శరీరాలు వేరయినా ఆత్మ ఒక్కటేనన్నారు. కుటుంబ నియంత్రణ విషయం ప్రస్తావిస్తూ అందుగల సాధక బాధకాలు వివరించారు.

రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయం అధ్యక్షులుగా ఉన్నారు. 109 మందికి గవర్నర్ పట్టాలు ప్రదానంచేశారు. వారిలో బంగారు, వెండి పతకాలు మహిళాధరించారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షురాలు డా. కె. రాజ్యలక్ష్మి తన నివేదిక చదివారు. అయిదు సంవత్సరాలలో దాదాపుదోషాల విశ్వ విద్యాలయం అభివృద్ధి చెందినదని. (నవా)

చౌకడిపోలు ప్రస్తుత డీలర్లకే ఉంచాలి

ద్రాక్షారామ, ఏప్రిల్ 11. నిరుద్యోగులకే చౌకడిపోలు అని ప్రభుత్వం వారు ప్రస్తుతం ఉన్న చౌకడిపో డీలరు నుండి తీసుకొనే ప్రయత్నం ఏదయినా చేస్తుంటే, దానిని విరమించాలని రామచంద్రపురం రూరల్

పంచాయతీల కొత్త సర్పంచ్‌లు

రాచేపల్లిగూడెం మూలర్ మండలంలో ఆదుగాలను సర్పంచ్ శ్రీ అరపా కోటేశ్వరరావు

పెంటపాడు మండలంలోని పడమర విప్పర్రు సర్పంచ్ శ్రీ వసం అచ్యుత సత్యనారాయణమూర్తి (అచ్యుతం)

తాడేపల్లిగూడెం నగర సర్పంచ్‌గా ఎన్నికయిన ఇండి పెండెంట్ శ్రీ కంచర్ల రామకృష్ణ

తాడేపల్లిగూడెం మండలం పుల్లాయిగూడెం సర్పంచ్ శ్రీ ఎస్.ఎస్. రాఘవ రావు

శ్రీ మిరాడ్ ఖాజమ్ హుస్సేన్ ఉప సర్పంచ్ ప్రకాశరావు

పెంటపాడు మండలం దర్శిపర్రు సర్పంచ్ శ్రీ పాలూరి భాస్కరరావు

తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి సర్పంచ్ శ్రీ మాని హనుమంతరావు

పెమ్మిరెడ్డి రామకృష్ణ సర్పంచ్ అన్నాయిపేట

భూ సేకరణ ప్రకటన

కలెక్టరువారి కార్యాలయము, శ్రీకాకుళం

లేఖ సంఖ్య. 538/85/సాం. సం. (3)/ తేది. 16-3-1988

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923 వ సం. 38 వ చట్టము వలన సవరించబడిన 1894 సం॥పు భూ సేకరణ చట్టము 6వ సెక్షను క్రింద రూఢి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన నుమారు 0-19-5 హెక్టార్లు విస్తీర్ణం గల మెట్టు/పల్లం భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీన వర్గముల వారికి ఇండ్ల స్థలములు కల్పించు నిమిత్తము అవసరమైనందున భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగం క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు నీరంపేట మండల రెవిన్యూ అధికారి వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువులను జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1)/(2)వ ఉపవిభాగం క్రింద శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసు ప్రచురించిన తేదీ నుండి 15 రోజులుముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసినదని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును నీరంపేట మండల రెవిన్యూ అధికారి వారి కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం మండలం : నీరంపేట గ్రామము : నీరంపేట

సర్వే నెంబరు	విస్తీర్ణము హెక్టారు	భూమియొక్క వర్గీకరణము	భూస్వామి లేక అనుభవదారుని పేరు
1	2	3	4 5
22-1ఎ	0-19-5	సర్కారు పుంజ	తెనుం కృష్ణయ్య కుమారుడు చిన్నయ్య
మొత్తం :	0-19-5		

(సం.) యస్. చెల్లప్ప,
కలెక్టరు, శ్రీకాకుళం.

తె. న. Ro No. 1-139/SKL/Advt I/C1/87/
dt. 25-3-1988.

నెల్లూరు, ప్రకాశం వార్తా వాహిని

14న నెల్లూరు-మైపాడు ఉప్పు సత్యాగ్రహ యాత్ర

నెల్లూరు, ఏప్రిల్ 11 : భారత దేశ స్వాతంత్ర్య చరిత్రలో నెల్లూరు జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల పాత్రను, త్యాగాలను ఇప్పటి తరాలవారికి తెలియజేసే నిమిత్తం ఈ నెల 14వ తేదీ నెల్లూరునుండిమైపాడువరకు ఉప్పుసత్యాగ్రహ యాత్రను చేపట్టనున్నట్లు హోంశాఖ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రిశ్రీజలగంవెంగళరావు,మాజీమంత్రి శ్రీమందలివెంకటకృష్ణారావు,మాజీగవర్నర్ శ్రీబెజవాడగోపాలరెడ్డిఇతర స్వాతంత్ర్య సమర యోధులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటారు. నెల్లూరులో నూతనంగా కట్టిన ఇందిరా భవనంనుండి ఈ యాత్ర సాగుతుంది. యాత్ర ప్రారంభ సమయంలో కేంద్ర మంత్రి శ్రీవెంగళరావు జ్యోతి వెలిగిస్తారు. రాజీవ్ 25 కిలో మీటర్లు దూరం సాగే ఈ యాత్రలో దేశభక్తి గీతాలు ఆలపిస్తూ జ్యోతిని మైపాడు వరకు తీసికొని వెళ్తారు. 1930 ఉప్పు సత్యాగ్రహానికి దేశ వ్యాప్తంగా గాంధీజీ ఇచ్చిన పిలుపు మేరకు డా॥ బెజవాడ గోపాలరెడ్డి తన సహచరులతో సముద్రం ఒడ్డున ఉప్పు సత్యాగ్రహం జరిపారు. (నవా)

నరసాపురం మాధవాయిపాలెంలో ప్రాథమిక పాఠశాల

నరసాపురం, ఏప్రిల్ 11 : నరసాపురం మాధవాయిపాలెంలో సురపాంక సంఘ ప్రాథమిక పాఠశాలను పొన్నపల్లి రామాంజయ స్థలంలో నిర్మించిన కాటాను మెట్లలో ప్రారంభించారు.

2, 3 వార్డులకు చెందిన సభ్యులు శ్రీ బర్రె వెంకటేశ్వరరావు(బిట్టికానులు) శ్రీ వల్లభుని కుమారస్వామి పెట్లకు ప్రారంభోత్సవం చేశారు.

పారిశ్రామికవేత్త శ్రీబస్వాని సుబ్బారావు అధ్యక్షతను జరిగిన సభలో కమీషనరు శ్రీ డి. వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ దేవాంజయ స్థలము పాఠశాలకు అర్హత్రిపాతి పనికట్టై యివ్వడానికి కృషిచేసిన ధర్మకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి రు. 10 వేలు విరాళమిచ్చిన శ్రీ రెపకూరి బ్రహ్మానందంను సభకు హాజరయిన చైర్మన్, వైస్ చైర్మన్ పలువురు కౌన్సిలర్లు అభినందించారు.

పాఠశాలలకు పక్కా భవన నిర్మాణానికు కృషిచేయవలసిందిగా శ్రీ అనుం వెంకటస్వామి, శ్రీ ఈశ్వర్‌ప్రసాద్, శ్రీ కె. శ్యామయ్య, కమీషనరును కోరారు. (నవా)

అల్లూరులో పొగ నిషేధ దినోత్సవం

అల్లూరు, ఏప్రిల్ 11 : స్థానిక బ్రైట్స్ సాంస్కృతిక సంఘం "పొగ నిషేధ దినోత్సవాన్ని" గురువారం జరిపింది. ప్రతి సంవత్సరం చేసే విధంగా, సంఘ సభ్యులు గ్రామ వీధుల్లో వినాదాలిస్తూ ప్రచారం చేశారు. డా॥ పై..రామారామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మస్తాన్‌రెడ్డి, డా॥ విజయకుమార్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, పొగ పీల్చడంలో వున్న నష్టాల గురించి వివరించారు. సభలో సంఘ సభ్యులు వ్రాసిన "అక్షరమధనం" అనే కవితా సంపుటిని ఆవిష్కరించారు. (నవా)

వికలాంగుని గోడు

గూడూరు, ఏప్రిల్ 11 : దక్షిణి మండలంలోని దుగ్గదోలు గ్రామంలో అట్ల చెంచయ్య (30) అనే వికలాంగుడికి ఆర్థిక స్థోమత లేక కుటుంబాన్ని పోషించుకోలేక నానా అవస్థలు పడుతున్నాడు.

తల్లిని, తమ్ముడు, చెల్లెలులనుపోషించవలసిన బాధ్యత చెంచయ్యదే ఉంది.

ప్రభుత్వం ఋణ సహాయం అందిస్తే గొర్రెలు పెంచి జీవనం సాగిస్తానని అంటున్నాడు. తన తల్లి గ్రామ దేవత పూజారిణి కావడం వల్ల ఆ ఆదాయంతో కుటుంబం అతి కష్టంమీద జీవనం కొనసాగిస్తోందని, ప్రభుత్వ ఋణ సహాయం అందిస్తే వస్తులు లేకుండా జీవించగలనని వికలాంగుడు ఆ వికలాంగుడు వివరించాడు. (నవా)

వెంకటగిరి కళాశాల అధ్యాపకుల సర్వీసు ప్రభుత్వపరం చేయాలి

వెంకటగిరి, ఏప్రిల్ 11 : నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఎడ్యుకేషన్ సర్వీసు సొసైటి ఆధ్వర్యంలో దాతల ఔదార్య ప్రతిరూపంగా "విశ్వోదయ విద్యా గ్రీకకళాశాల" 1968లో స్థాపించబడింది.

ఎ.సి.టి.ఎ వారి కృషితో ప్రభుత్వం ఈ కళాశాలకు 1973-74 లో టీచింగ్ గ్రాంటును మంజూరు చేసింది

కళాశాల యాజమాన్యంలోసమర్థత లోపించి పుస్తకాలు ఏర్పడి 1977 నవంబరు 26వతేది ఈ కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేయబడింది. అయితే కళాశాల ప్రభుత్వపరమైంది కాని అధ్యాపకుల సర్వీసు ప్రభుత్వం పరం కాలేదు

ఈ విషయంలో విద్యాశాఖవారు పట్టు పట్టని వైఖరిలో వుండటం గమనార్హం.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకులకు కలుగచేయు వసతులు, రాయితీలు ఈ కళాశాల అధ్యాపకులకు సమకూర్చటం లేదు.

అధ్యాపకుల సర్వీసులు ప్రభుత్వపరం కానందున ఎన్నో అవాంఛనీయమైన సమస్యలు ఉత్పన్నమయినవని తెలుస్తోంది. కావున ప్రభుత్వం వెంటనే పైవిషయాన్ని పరిశీలించి కళాశాల అధ్యాపకుల సర్వీసులను ప్రభుత్వపరం చేయాలని వారుకోరుకున్నారు. (నవా)

హుజూర్‌నగర్ సమస్యల పరిష్కారం : శ్రీ కంచర్ల హామీ

హుజూర్‌నగర్, ఏప్రిల్ 11 : నూతన సర్పంచ్ పదవీ బాధ్యతలు స్వీకరించు సందర్భంగా గ్రామ పంచాయితీ అవరణలో శ్రీ కంచర్ల బ్రహ్మారెడ్డికి అభినందన సభ జరిగింది.

సభలో శాసనసభ్యులు శ్రీ అరిబండి లక్ష్మీనారాయణ,నూతన సభ్యులలోపాటు వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

పట్టణంలోని అన్ని వార్డులకు మంచి నీటిని అందించాలని, పంచాయితీ క్రింద వున్న అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం, డిగ్రీ కళాశాల ఏర్పాటు, శ్మశానం మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించాలని సభలో ప్రముఖులు ప్రసంగించారు.

రాజకీయాంతో ప్రమేయంలేకుండా గ్రామాభివృద్ధికి సేవ చేయగలనని సర్పంచ్ శ్రీ కంచర్ల బ్రహ్మారెడ్డి హామీ ఇచ్చారు.

సభలో శ్రీ కె.వి. రెడ్డి, జి. యోగానంద, జి. హనుమారెడ్డి, టి. రామారావు, ఎ. కోటేశ్వరరావు, శ్రీహరి, అర్జంకి కరణయ్య, కుందూరు సత్యనారాయణ రెడ్డి, వంకాయల వీరయ్య ప్రసంగించారు. (నవా)

హుజూర్‌నగర్ మండల కాంగ్రెస్ సమావేశం

హుజూర్‌నగర్ ఏప్రిల్ 11 : గ్రామ పంచాయితీ ఎన్నికలలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పోటీలో పాల్గొన్న నలుగురు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల కాంగ్రెస్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మండల కాంగ్రెస్ కార్యవర్గం, గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, సింగిల్ విండో అధ్యక్షులు, నూతనంగా ఎన్నికయిన గ్రామపంచాయితీ సర్పంచులు సమావేశం పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అడ్డుగుంటి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో పలువురు సభ్యులు, వెన్నుపోటు పొడిచి, పార్టీని అవమానించిన కార్యకర్తలను వెంటనేసస్పెండ్ చేయాలని డిమాండ్ చేసినందున లక్ష్మీనారాయణ సస్పెండ్‌లను ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

మండల కాంగ్రెస్ కమిటీకి మహిళా కార్యదర్శిగా శ్రీమతి ధారిణి పేరును సూచించగా సమావేశము ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. (నవా)

కుంకలమర్రు క్యారమ్స్ పోటీల ఫలితాలు

పెదపూడి, ఏప్రిల్ 11 : ప్రకాశం జిల్లా కారంచేడు మండలంలోని కుంకలమర్రు గ్రామంలో జరిగిన శ్రీ తాగర్లమూడి చౌదరమ్మ స్మారక రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలలో సింగిల్స్ విభాగంలో హైదరాబాదుకు చెందిన వజీర్ అహ్మద్‌కు ప్రథమ బహుమతి, విజయవాడకుచెందిన ఎం. వి. ఎస్. ఎం. డి.కి ద్వితీయ బహుమతి లభించాయి. సత్తెనపల్లికి చెందిన ఎస్. ఆంజనేయులుకు మూడవ బహుమతి,విజయవాడకు చెందిన షేక్‌ధాషాకు నాల్గవ బహుమతి లభించాయి.

డబుల్స్ పోటీలో ఎం. వి. ఎస్. ప్రసాద్, ఎస్. ఆర్. ప్రసాద్‌లు ఇంట ప్రథమ స్థానం, జి.ఎస్. ఆంజనేయులు ఎం. ఎస్. రహమాన్‌ల జంట ద్వితీయ స్థానం నెల్చుకున్నారు.

ఎ. శ్రీనివాసరావు (చిలకలూరిపేట), ఎం. చంద్రశేఖర్ (సత్తెనపల్లి), మురళి (చీరాల) లకు కన్సోలేషన్ బహుమతులు లభించాయి.

బహుమతి ప్రదానోత్సవసభకు కారంచేడు మండలాధ్యక్షుడు డాక్టర్ వై. వి. రాఘవయ్య అధ్యక్షత వహించారు. పెదపూడి మండలాధ్యక్షుడు శ్రీ గోరంట్ల వీరయ్యచౌదరి విజేతలకు బహుమతులు అందజేశారు.

పూడిపర్తిలో పోలీసు కాల్పులు

నెల్లూరు, ఏప్రిల్ 11 : నెల్లూరుజిల్లా వెంకటాచలం మండలంలోని పూడిపర్తి గ్రామంలో శుక్రవారంనాడు రెండు ప్రత్యర్థి వర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు గాలిలో కాల్పులు జరిపారని శనివారం తెలియవచ్చింది.

ఎన్నికయిన సర్పంచ్ వర్గానికి, ఓడిపోయిన వర్గానికి మధ్య జరిగిన ఆ ఘర్షణలో ఉభయ పక్షాలకు చెందిన 12 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా పోలీసులు 10 మందిని అరెస్టు చేశారు. గ్రామంలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

నెల్లూరు జిల్లాలో ఆరోగ్య మంత్రి పర్యటన

నెల్లూరు,ఏప్రిల్ 11. వైద్యఆరోగ్య శాఖ మంత్రి డా. డి వెంకటేశ్వరరావు ఈ నెల 18, 19 తేదీలలో నెల్లూరు వస్తారు. జిల్లాకు కొత్తగా మంజూరైన ఎనిమిది ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మంత్రి ప్రారంభిస్తారు. మంత్రి రాక సందర్భంగా జిల్లాలో అనేకమైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఏర్పాటు చేస్తున్నారు. (నవా)

నెల్లూరు జిల్లాలో మండలాభివృద్ధి అధికార్ల నియామకం

వెంకటగిరి, ఏప్రిల్ 11 : నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం శాశ్వతిక మండల అభివృద్ధి అధికారులుగా వ్యవహరిస్తున్న పదిహేడుమంది పంచాయితీ సమితుల మేనేజర్లను పూర్తికాల మండల అభివృద్ధి అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. (నవా)

చీరాల పాఠశాల వార్షికోత్సవం

చీరాల, ఏప్రిల్ 11: నేటి విద్యార్థులే విద్యార్థులు మందే భావిభారత పౌరులు మలచబడతారని కనుక నవయుగ నిర్మాణం పాఠశాలల సార్థకతపైనే ఆధారపడి ఉన్నదని స్థానిక స్పెషల్ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాల వార్షికోత్సవములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఉప విద్యాశాఖాధికారి శ్రీ పురి వీరయ్య అన్నారు.

సభకు స్థానిక మునిసిపల్ చైర్మన్ శ్రీ తిరువీధుల దశరథరామయ్య అధ్యక్షత వహించారు. పదవీ విరమణ చేయనున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యాజం ప్రకాశరావుని సన్మానించారు. సేవలను పదవుడు ప్రశంశించారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. శ్రీహరి, పేరెంట్స్ యూనిట్ పెద్ద శ్రీ చింతా పెద్దబ్బాయి, శ్రీ జి. కృపారావు ప్రభృతులు ప్రసంగించారు. ఈ స్కూలు హైస్కూలుగా అప్‌గ్రేడ్ కావాలనే తన వాంఛ నెరవేరగలదనే ఆశాభావాన్ని శ్రీ ప్రకాశరావు వ్యక్త పరిచారు. (నవా)

కోవూరు మండలంలో పాఠశాల భవనాలు

నెల్లూరు, ఏప్రిల్ 11 : కోవూరు మండలంలోని నందలగుంట, పడుగుపాడు, చంద్రమోహనగర్, వేగూరులోని రామపురం, పాటూరులోని గిరిజన కాలని, జమ్మిపాలెంలోని గిరిజన కాలనీలలో పాఠశాలలు ప్రస్తుతం ఒక్కొక్క గదిలో నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం ఈ పాఠశాలలకు అదనంగా ఒక్కొక్కదానికి నలభై వేల రూపాయలతో గదులు నిర్మించేందుకు నిధులు మంజూరుచేసిందని మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు పిచ్చిరమణయ్య నేడిక్కడ తెలిపాడు. (నవా)

కబడ్డీ పోటీలకు జయమ్మ ఎన్నిక

కందుకూరు, ఏప్రిల్ 11: మేనెలలో మహారాష్ట్రలో జరుగబోవు జాతీయ కబడ్డీ పోటీలకు ప్రకాశంజిల్లా పొన్నలూరు హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న కుమారి వి. జయమ్మ ఎన్నికయినట్లు ఆమెకు ప్రత్యేక శిక్షణ యిస్తున్న పొన్నలూరు హైస్కూలు డ్రిల్లు టీచరు శ్రీ యం.వి. నరసయ్య తెలియజేశారు. (నవా)

పోతిరెడ్డిపాలెం సర్పంచ్ ఎన్నికపై దావా

నెల్లూరు, ఏప్రిల్ 11: కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయిన యస్. వీరరాఘవరెడ్డి ఎన్నిక చెల్లదంటూ ఓడిపోయిన ప్రత్యర్థి డి. వెంకటసుబ్బయ్య కోవూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ప్రత్యర్థి రాఘవరెడ్డి ఎన్నికలో అక్రమాలు పాల్పడ్డారని, దొంగఓట్లు వేయించుకున్నాడని తను తిరిగి లెక్కింపు కోరినప్పటికి ఎన్నికాధికారి తిరస్కరించారని వెంకటసుబ్బయ్య తన పిటిషన్‌లో ఆరోపించారు. (నవా)

నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమం సత్తా నడక

వెంకటగిరి, ఏప్రిల్ 11 : గూడూరు మండలం తిప్పరప్పాడు దగ్గర ఏర్పేడు - చెన్నూరు రోడ్డుపై రు 14 లక్షల వ్యయంతో కలుపువాగుపై వంతెన నిర్మాణానికి గత సంవత్సరం మార్చిలో నాటి రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి శంఖుస్థాపన చేశారు. కాని యింతవరకు నిర్మాణ కార్యక్రమం మొదలు కాలేదు.

శ్రీనివాసులురెడ్డి మంత్రివర్గం నుంగి తొలగింపబడిన తరువాత నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కుంటుపడిందని విన వస్తున్నది. నిధుల కొరత కారణంగా కూడా పనులు సక్రమంగా జరుగడం లేదని తెలుస్తున్నది. (నవా)

బీమవరంలో యువకుని హత్య

ఇంకొల్లు, ఏప్రిల్ 11 : ఇంకొల్లు మండలంలోని బీమవరంలో జరుగుతున్న నరసింహారావు (26)కు ఒక యువతితో అక్రమ సంబంధం వున్నదట. ఆమె ప్రతిరోజూ గ్రామం వదిలి పెట్టి వేరే చోటుకుపోయి కావురం పెడదామని బలవంతం పెట్టసాగిందట.

దానికి నరసింహారావు పెడచెవిన పెట్టగా ప్రియురాలు పురుగుమందు తాగి చనిపోవుటకు నిర్ణయించుకున్నదట. దానితో కుటుంబ గౌరవం మంటకలవలేక నరసింహారావు పురుగుమందు త్రాగి పొలము వద్ద మరణించాడని మృతుని స్నేహితుల వల్ల తెలియవచ్చింది. (నవా)

లక్కవరంలో వయోజన విద్యా కేంద్రం

కావలి, ఏప్రిల్ 11 : మర్రిచెట్టుపాలెం మండలంలోని లక్కవరం గ్రామంలో వయోజనవిద్యా కేంద్రమునకు శ్రీ యనమండ్ల కృష్ణమూర్తి జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం జరిపారు. కావలి కళాశాల ప్రోగ్రాం అధికారి శ్రీ సత్యానందం అధ్యక్షతను జరిగిన సభలో గ్రామ సర్పంచ్ శ్రీ మంగెన వెంకటనరసింహారావు, శ్రీ కె. వి. సుబ్బారావు వయోజన విద్యా ప్రోత్సాహ అవసరము ఇందుకు ప్రభుత్వము అందించుచున్న సహాయ సహకారములను వివరించారు. శ్రీ బి. రవిప్రసాద్ ఈ కేంద్ర కార్యకర్తగానూ, శ్రీ జి. రామ్ కుమార్ సహాయకునిగానూ నియమించారు. శ్రీ రవిప్రసాద్ వందన సమర్పణ చేశారు. (నవా)

పాకలగ్రామంలో స్టేట్‌బాంక్ రుణాలు

కందుకూరు, ఏప్రిల్ 11 : కందుకూరు డివిజనులోని కొంగరాయకొండ మండలానికి చెందిన పాకలం గ్రామంలో స్టేటుబ్యాంకు ద్వారా యిప్పటి వరకూ వివిధ పథకాలక్రింద ఋణాలుగా రు64 లక్షం మేర ఇచ్చినట్టు గ్రామ మేనేజరు శ్రీ అబ్దుల్‌రసూల్ తెలిపారు.

ఈ బ్యాంకు శాఖలో డిపాజిట్లుగా రు63,26,000 వరకు సేకరించబడినవని ఆయన చెప్పారు. 1987-88కి సమగ్రగ్రామీణాభివృద్ధి పథకం క్రింద వివిధ ఉపాధి పథకాలకు రు 2 లక్షలు మేర బలహీన వర్గాల వారికి ఋణాలుగా ఇచ్చినట్టు,1986-87కి సె.కు ప్రత్యేక కార్యాచరణ పథకం క్రింద వివిధ ఉపాధిపథకాలకు రు 2లక్షం 47 వేల మేరకు ఋణాలు ఇచ్చినట్టు శ్రీ రసూల్ తెలిపారు. (నవా)

మండలాల ఉపాధ్యక్షులు

తూర్పు గోదావరి జిల్లాలోని పామర్రు మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ నేమాని సూర్యప్రకాశరావు

పామర్రుకోట మండలం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన మాదవపట్నం సర్పంచ్ శ్రీ పిల్లి సత్యనారాయణమూర్తి (సత్తిబాబు)

కొమ్మూరు మండలం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ వడిమి వెంకట్రావు

రాజర్ల మండలం ఉపాధ్యక్షుడు శ్రీ పురి వెంకట రత్నం

భూ సేకరణ ప్రకటన

కలెక్టరువారి కార్యాలయము, శ్రీకాకుళం

లేఖ సంఖ్య. 1258/87/సాం సం. (1)/ తేది 20-3-1988

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

1923 వ సం. 38 వ చట్టము వలన సవరించబడిన 1894 సం॥పు భూ సేకరణ చట్టము 6వ సెక్షను క్రింద రూఢి ప్రకటన.

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన నుమారు 1-00-5 హెక్టార్లు విస్తీర్ణం గల మెట్టు/పల్లం భూమి ప్రజాహిత కార్యాలకు అంటే బలహీన వర్గముల వారికి ఇండ్ల స్థలములు కల్పించు నిమిత్తము అవసరమైనందున భూసేకరణ చట్టంలోని 3, 7 విభాగం క్రింద కలెక్టరు వారి కర్తవ్యాలను నిర్వర్తించేందుకు సంతబొమ్మాళి మండల రెవిన్యూ అధికారి వారిని నియమిస్తూ ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువులను జారీ చేయవలసినదిగా ఆదేశించడమైనది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 6వ విభాగం క్రింద ఇందుమూలంగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17వ విభాగపు (1)/(2)వ ఉపవిభాగం క్రింద శ్రీకాకుళం జిల్లా కలెక్టరు వారు ఆ చట్టంలోని 9వ విభాగపు (1)వ ఉప విభాగములో తెలియచేసిన నోటీసు ప్రచురించిన తేదీ నుండి 15 రోజులుముగిసిన మీదట తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకోవలసినదని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును సంతబొమ్మాళి మండల రెవిన్యూ అధికారి వారి కార్యాలయములో ఉంచడమయినది. దానిని కార్యాలయ పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం మండలం : సంతబొమ్మాళి గ్రామము : భావనపాడు

సర్వే నెంబరు	విస్తీర్ణము హెక్టారు	భూమియొక్క వర్గీకరణము	భూస్వామి లేక అనుభవదారుని పేరు
1	2	3	4 5
33-1	0-09-0	"	కారాడ దానమ్మ భర్త లేటు మందోడు
33-3	0-06-5	"	నిర్లి తవిటమ్మ భర్త పోతన్న
33-4	0-06-0	"	కారాడ లక్ష్మమ్మ భర్త రామయ్య
33-5	0-09-0	"	కారాడ జంగమయ్య తండ్రి లేటు గురన్న
33-6	0-11-0	"	కారాడ జోగుడు తండ్రి లేటు అప్పన్న
33-7	0-18-0	"	కారాడ చంద్రమ్మ భర్త లేటు వెంకటస్వామి కారాడ బాలకృష్ణ తండ్రి వెంకటస్వామి
33-8	0-14-0	"	కారాడ చంద్రమ్మ భర్త లేటు వెంకటస్వామి కారాడ విశ్వనాదం తండ్రి లేటు పాంధినాయుడు కారాడ రామారావు తండ్రి లేటు చంద్రయ్య
62_14	0-03-0	"	బుద్ధ రామారావు తండ్రి రాజులు
62-15	0-01-5	మానవరి	కప్పు నారాయణమ్మ భర్త యర్రం నాయుడు
62-16	0-05-0	పల్లం	బుద్ధ రామారావు తండ్రి రాజులు
60-16	0-03-5	మెట్టు	కప్పు నీలయ్య తండ్రి రాజులు
60-17	0-06-5	"	బుద్ధ రాజమ్మ భర్త గడ్డెన్న
60-18	0-02-5	"	బుద్ధ కోటేశు తండ్రి రాయి
60-19	0-03-0	"	బుద్ధ శ్రీరాములు తండ్రి నాయుడు
60-20	0-02-0		
మొత్తం :	1-00-5		

(సం.) యస్. చెల్లప్ప,
కలెక్టరు, శ్రీకాకుళం.

తె. న. Ro No. 1-139/SKL/Advt I/C1/87/
dt. 25-3-1988.

మద్రాసు మార్కెట్ :

వేరుశనగనూనె ధర తగ్గుదల

మద్రాసు, ఏప్రిల్ 11 : సోమవారం దక్షిణ, ఉత్తర ఆర్కాట్ మార్కెట్లకు వేరుశనగపప్పు ఎక్కువగానే 1200 బస్తాలు వచ్చింది. మంగళవారం సప్లయ్‌తగ్గి, బుధవారం నుండి పెరిగింది. శుక్రవారం 1400 బస్తాలు వచ్చింది. పరిణామం సోమవారం కంటే పప్పు కిలో రు. 730 పలికిన ధర శుక్రవారం రు. 700 పడిపోయింది.

సోమవారం వేరుశనగ నూనెధర పన్నులోగుజో క్వింటాల్ రు. 2075 పలికింది. ఈధర క్రమంగాతగ్గుతూ శుక్రవారానికి రు. 2025 నుంచి రు. 2000కు పడిపోయింది. ఇందుకు కారణం ఎస్. టి. సి. పామోలిన్ ఆయిల్ విక్రయిస్తూ వుండటం, రబీ వేరుశనగకాయలు మార్కెట్‌కు రావడం.

అమరందర సోమవారం క్వింటాల్ రు. 1550 (పన్నుగాక) పలికింది. శనివారం నాటికి ఈ ధర రు. 1830కి తగ్గింది. నువ్వులనూనె ధర మాత్రం రు. 2220 నుండి రు. 2225 కు కొద్దిగా పెరిగింది.

కొబ్బరినూనె 16 కె.జి.ల డబ్బా ధర (పన్నులోసహా) రు. 587 నుండి రు. 615కు పెరిగింది.

మద్రాసు మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 11: గతవారం మార్కెట్ ధరలు యీ విధంగా ఉన్నాయి :—

నియ్యం, నెల్లూరు	
(క్వింటాల్) (పాతవి)	రూ. 520
(కొత్తవి)	రూ. 415
ఆంధ్రమసూరి (పాతవి)	రు. 560-580
పప్పు (పాతవి)	460
కొత్తవి	రూ. 390
తెల్ల మసూరి (కొత్తవి)	రూ. 500-520
(పాతవి)	రూ. 610
మాడలు	రూ. 230-275
చిల్లర (కె. జి.)	రూ. 5-50-6-50
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)	
పప్పు	రూ. 365-375
మాడలు	235-290
చిల్లర కె.జి. రు.	4.75-6.40
మరక ధాన్యాలు:	
పప్పు క్వింటా	రూ. 232
జొన్న క్వింటా	రూ. 210
రాగి క్వింటా	రూ. 240
శనగలు	రూ. 520-530
శనగపప్పు	రూ. 600-605
చిల్లరధర కిలో	రూ. 6.40-7.20
బఠాని	రూ. 540-560
తుండులు క్వింటా	రూ. 760-780
కందిపప్పు	రూ. 1005-1300
చిల్లరధర కె.జి.	రూ. 12.50-13.50
మినుము	రూ. 513-540
మినపప్పు	రూ. 700-740
చిల్లరధర కిలో	రూ. 7.70
పెసలు	రూ. 810-810
పెసరపప్పు క్వింటా	రూ. 1,050-12,00
చిల్లర కేజి	రూ. 11.00-12.00
మిరప (రాంనాడ్) (పాతవి)	క్వింటా 1000-1200
(కొత్తవి)	రూ. 1200-1400
గుంటూరు (పాతవి)	రూ. 1100-1150
(కొత్తవి)	రూ. 1400-1500
నాగపూర్ (కొత్తవి)	రూ. 1300-1350
చిల్లరధర (కె.జి.)	రూ. 14.00-16.00
దనియాలు :	
గుంటకల్లు (కొత్తవి)	రూ. 1050
రాజస్థాన్ గ్రీన్ (కొత్తవి)	రూ. 1100
రాజస్థాన్ దాదామి	రూ. 1000
డిల్క్స్	రూ. 1,000-1,050
చిల్లరధర కె.జి.	రు. 15.00-17.00
వెల్లుల్లి క్విం (మరోపెద్దవి)	రు. 800-900
(పెద్దవి)	రూ. 750-780
మధ్యరకం	రూ. 650-670
చిల్లరధర కిలో	రూ. 10.00-13.00
చింతపండు క్విం.	
రు. 1985 మొదటిరకం	రూ. 550-575
రెండవ రకం	475-500
1987 స్పెషల్	900-950
మొదటి రకం	850-875
రెండవ రకం	రూ. 800-825
1988 మొదటి రకం	రూ. 1200-1250
రెండవ రకం	రూ. 900-1000
చిల్లరధర కె.జి.	రూ. 9.00-14.00
బెల్లం క్విం.	
(ప్రత్యేక శ్రేష్ఠం)	రూ. 500-525
మొదటి రకం	రూ. 450-470
రెండవ రకం	రూ. 425-440
దళసరి రకం	రూ. 375
చిల్లరధర కె.జి.	రూ. 5.50-6.00
గోధుమ రంగు పంచదార	
(కొత్తది)	రూ. 400-410
తుంకుల్లు క్విం (పాతవి)	రూ. 700-750
కొత్తవి	రు. 875-900
చిల్లరధర కిలో	రూ. 10.00-11.00
పసుపు	
సేలం	రూ. 1500-1550
ఈరోడ్	రూ. 1450
చిల్లరధర కె.జి.	రూ. 18.00-19.00

హంతకునికి జీవిత ఖైదు

పిఠాపురం, ఏప్రిల్ 11 : గత సంవత్సరం మిథునరిలో గంపేపల్లి మండలంలోని మూరి గ్రామంలో కట్టుకున్న భార్యనే నరకరాలు దురదృష్టవశాత్తు తన్నుకుంటుందనే పరికి పంపిన బయ్యి అమ్ములు(40)కు జీవితఖైదు విధించారని జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ చంద్రశేఖరరెడ్డి తీర్పు కారాగారశిక్ష విధించారని జగ్గంపేట ఎస్.ఐ. శ్రీ కె. సీతారామస్వామి తెలిపారు. (నవా)

చీరకాలి స్త్రీ మృతి

బంగారెడ్డిగూడెం, ఏప్రిల్ 11 : ఇక్కడి 2వ వార్డులోని శ్రీ కొండా సుబ్బారావు భార్య దొంతంశెట్టి (40)కి వంటచేస్తుండగా చీర అంటుకొని ఒళ్ళు కాలింది. ఇక్కడి ప్రభుత్వఆసుపత్రిలో చేర్చగా అప్పటికే మృతి చెందింది. ఆనిఎస్. ఐ. శ్రీ వి. కృష్ణమూర్తి తెలిపారు. సి. ఐ. శ్రీ టి. వి. డి. కుమార్ ఆధ్వర్యంలో శ్రీ మూర్తి దర్యాప్తు చేస్తున్నారు. (నవా)

మే 1 నుంచి కొత్త రైళ్ళు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : మే 1వ తేదీనుండి దక్షిణమధ్యరైల్వే రాష్ట్రంలో పెక్కు కొత్త రైళ్ళను ప్రవేశపెడుతుంది.

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం.ఎ చెరియన్ సోమవారంనాడు విలేకరులకు స్థానికయం తెలియజేశారు.

సికింద్రాబాద్-సిరిపూర్ కాగజ్‌నగర్‌కు మధ్య భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను నిజామాబాద్-పర్భాని మధ్య ప్యాసెంజర్ రైలును ప్రవేశపెడుతారని, హైదరాబాద్-మద్రాసుమధ్య తిరిగే చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌ను వారానికి 5రోజులకాగా రోజూ నడుపుతారని ఆయన వివరించారు.

విశాఖపట్టణం, న్యూఢిల్లీల మధ్య వారానికి నాలుగు రోజులపాటు తిరిగేందుకు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెడుతున్నారని, జనతా ఎక్స్‌ప్రెస్ స్థానంలో దానర్‌కు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభిస్తున్నారని యింకపల్లి రాయలసీమ వాసులకు ప్రయోజనం కలుగుతుందని ఆయన చెప్పారు.

జమ్ముతావి- కన్యాకుమారిల మధ్య నడిపేందుకు హిమసాగర్ ఎక్స్‌ప్రెస్‌ను వుపయోగిస్తున్నారని తొందలు. కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఇకనుండి వారానికి మూడు రోజులు నడుపుతారని ఆయన తెలిపారు.

నేడు టి.వి.లో

అమర్ ఎలక్ట్రానిక్స్, గుంటూరు

హైదరాబాద్

12-4-1988

ఉదయం :

7-30 ఉదయం ప్రసారాలు
9-00 స్కూల్స్

మధ్యాహ్నం :

12-45 యు.జి.సి.
4-00 యు.జి.సి.

సాయంత్రం :

6-00 యువతకి
6-25 వయోజనవిద్య
6-35 లలితసంగీతం : పి.పి. శంకరరావు, లక్ష్మీనారాయణ
6-45 వ్యవసాయదాడులకు
7-00 సీరియల్
7-30 తెలుగులో వార్తలు
7-45 పి.ఆర్. రాజుతో ఇంటర్వ్యూ
8-15 శ్రీలంక
8-40 హిందీలో వార్తలు
9-00 కమ్రుకష్ సీరియల్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 సంసద్ సమాచార్
10-00 జాతీయ సంగీత కార్యక్రమం
10-30 పార్లమెంటు వార్తలు
10-49 ది టర్న్ ఫ్రాన్స్ ఆంగ్లసీరియల్
11-29 సుప్రభాతమూహారం

మద్రాసు మార్కెట్

బంగారం, వెండి ధరలు

మద్రాస్, ఏప్రిల్ 11 :

వెండి (కిలో)	6220-00
బంగారం 10 గ్రాములు	3220-00

ఉర్దూను గుర్తించాలి: జానీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : ఉర్దూ భాషమాట్లాడే ప్రాంతాలలో తెలుగుభాషతో పాటు ఉర్దూను అధికార భాషగా అమలు జరపాలని నిజాం రాష్ట్ర అధికారభాష చట్టంలో సవరణ చేయాలని కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ మహమ్మద్ జానీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జనాభాలో 10శాతం దైనందినపనులు నిర్వహించే ప్రాంతాలలో పరిపాలనలో ఉర్దూ భాషను వినియోగించాలని ప్రభుత్వం 1977లో జారీచేసిన జి.ఓ నెం. 472ను తు.చ తప్పక అమలు జరపాలని శ్రీజానీ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు.

తెలుగుయేతర భాషలలో వచ్చిన ఉత్తరాలను తిప్పి పంపాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు 2వ తేదీనుండి అమలులోకి వచ్చిందని అయన చెప్పారు. గవర్నర్ శాసనసభలో చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ఇటీవల ముఖ్యమంత్రి వాడిన రాష్ట్రంలో ఉర్దూ భాషకు అధికారభాష హోదా ఇవ్వడానికి హామీఇచ్చారని. ఈహామీకి, ప్రభుత్వం మొన్న జారీచేసిన జి. ఓ. కు పొంతన సరిగా లేదని అయన విమర్శించారు.

హైదరాబాద్‌లో 50శాతంపైగా జనం ఉర్దూ మాట్లాడేవారని, తెలంగాణా జిల్లాలోను, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలోను విజయవాడ నగరంలోను 10 శాతం ఉర్దూ మాట్లాడేవారు ఉన్నారని అందువల్ల వారికి మినహాయింపు ఇవ్వవలసిన అవసరం ఉందని శ్రీ జానీ చెప్పారు.

ఈ సమస్యనుగురించి చర్చించడానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీ జానీ ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

పస్పోర్టులు

రాష్ట్రంలో వెయ్యికోట్ల రూపాయల పైగా పస్పోర్టులు ఉన్నాయని, అవన్నీ దుర్వినియోగం అవుతున్నాయని అయన ఆందోళన వ్యక్తం చేశారు.

1956 రాష్ట్రం ఏర్పడ్డ దట్టానికి 1986లో ప్రభుత్వం చేసిన సవరణ వల్ల తెలంగాణా ప్రాంతంలోని 210 సంస్థలకు చెందిన ఆస్తులు ఆంధ్రప్రదేశ్ పస్పోర్టు అథారిటీలో తండోపతండాలు అయన చెప్పారు. ప్రభుత్వం అనాలోచితంగా చేసిన ఈసవరణ వల్ల ప్రభుత్వానికే నష్టం వచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచనచేసి చట్టాన్ని రద్దు చేయాలని అయన కోరారు.

రాష్ట్రంలోని మరియు మరమ్మత్తులకు ప్రభుత్వం నిధులనుండి ముఖ్యమంత్రి రు 20 లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించగా దానిని వ్యతిరేకిస్తూ కొందరు కోర్టు నుండి స్టే తెచ్చారని అయన చెబుతూ ముస్లిమేతర స్మశానాలకు కూడా చేయవలసిన అవసరం ఉందని అయన కోరారు.

పస్పోర్టు ఆఫీసులోని 290సంస్థల ద్వారా సుమారు రు 10కోట్ల నిధుల ఉన్నప్పటికీ జిల్లాలో పస్పోర్టు కార్యాలయాలు నిర్వహించేందుకు సరియైన భవనాలు లేకపోవడం వలన అవసరం ఉందని శ్రీ జానీ చెప్పారు.

పంజాబ్ గ్రామాలనుంచి వలస

జలంధర్, ఏప్రిల్ 11 : ఉగ్రవాదులకు రక్షణపరి పంజాబ్‌లోని గ్రామీణ ప్రాంతాల నుండి ఈఏడాది సమీపంలో వున్న పారిశ్రామిక పట్టణాలకు దాదాపు వెయ్యికుటుంబాల వలస వెళ్ళాయి.

పంజాబ్‌లోను, చెలరేగుతున్న పారిశ్రామిక పట్టణాలు ఈ వలస వెళ్ళిన కుటుంబాల పునరావాస కేంద్రాలతో నిండి పోయాయి.

భర్గోవి, కల్సాండి, పఠాన్‌పూర్ గ్రామాలకు చెందిన 25 కుటుంబాలవారు పారిశ్రామిక ప్రాంతానికి వలస వెళ్ళారని పేర్కొనబడింది.

గురుదాస్‌పూర్ జిల్లాలోని పఠాన్‌కోట్ సబ్ డివిజను నుండి గురుదాస్‌పూర్ రాష్ట్రీయ సురక్షసమితి నిర్వహించిన గృహనిర్మాణ కాంపుకి చెందిన సహాయ శిబిరాలకు సుమారు 500 కుటుంబాలు తరలించబడినాయని అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

దేవేంద్రగౌడ్ ప్రమాణ స్వీకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11: రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులుగా శ్రీ తూళ్ల దేవేంద్రగౌడ్ సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు.

రంగారెడ్డి జిల్లా ప్రజాపరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో జిల్లా కలెక్టరు శ్రీ సుధీర్ శ్రీ దేవేంద్రగౌడ్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పి. ఇంద్రారెడ్డి, కె. జానారెడ్డి, రాజేశం గౌడ్, డా॥ అల్లూరి రాజకుమార్, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు రఘుమారెడ్డి, కరీదూర్ రహ్మాన్, హుడా అధ్యక్షుడు శ్రీ తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ సాలూరెడ్డి, ఎమ్మెల్యేలు డా॥ ఎస్. జనార్దనరెడ్డి, శ్రీ సురేంద్రరెడ్డి, శ్రీ హరీశ్వరరెడ్డి, శ్రీ చంద్రశేఖర్, శ్రీ సత్యనారాయణరావు, వలువురు మండల అధ్యక్షులు. కె.దే పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విద్యాశాఖమంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలలో పెక్కు అవకతవకలు జరిగాయని, అటువంటి జరగడానికి అవకాశంలేకుండా చూడవలసిన బాధ్యత జి. ప్ర. వ. అధ్యక్షుడు శ్రీ దేవేంద్రగౌడ్‌పైన వున్నదని అన్నారు.

రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను నూతన అధ్యక్షుడు శ్రీ గౌడ్ చేపట్టాలని, జిల్లాను ప్రగతి పథంలో పరుగు పెట్టాలని అయన అన్నారు.

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు పార్టీ కార్యకర్తలు అందరు కృషి శ్రీ దేవేంద్ర గౌడ్ విజయానికి దోహదం చేయాలని అయన అన్నారు.

రోడ్లు, భవనాల శాఖామంత్రి శ్రీ కె. జానారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లా అన్ని రకాల అభివృద్ధికి శ్రీ గౌడ్ కృషిచేయాలని అన్నారు.

జిల్లా అభివృద్ధికి ప్రభుత్వపరంగా వ్యక్తిగతంగా తన సహాయ సహకారాలు వుంటాయని అయన అన్నారు.

నల్గొండ లోక్‌సభ సభ్యుడు శ్రీ రఘుమారెడ్డి, హుడా అధ్యక్షుడు శ్రీ తీగల కృష్ణారెడ్డి ప్రసంగించారు.

జి.ప్ర.వ.అధ్యక్షుడు శ్రీ దేవేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఈ అధ్యక్షపదవిని పదవిగా కాకుండా బాధ్యతగా చేపడతానని అన్నాడు.

రంగారెడ్డిజిల్లా ప్రజాపరిషత్ కు మార్చి 6వ తేదీన జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున శ్రీ దేవేంద్ర గౌడ్ ఎన్నికయ్యారు. ఎస్సీలైన అయిదు వారాలకు అయన పదవీబాధ్యతలు స్వీకరించారు.

చిలకలూరిపేట చెర్మెన్‌పై విచారణ

చిలూరలూరిపేట, ఏప్రిల్ 11 : స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ మాటేటి వేంకటేశ్వర్లుపై వచ్చిన అధికార దుర్వినియోగం ఆరోపణలపై మున్సిపల్ రీజనల్ డైరెక్టరేట్ శ్రీ పి. యస్. రాజశేఖరన్ విచారణ జరిపారు.

చైర్మన్‌పై మొత్తం 29 ఆరోపణలు చేసిన దాదాపుదిమంది తెలుగుదేశం కౌన్సిలర్లలో ఎనిమిదిమంది కౌన్సిలర్ల వద్దనుండి వివరాలను సమోదు చేసుకున్నారు.

పట్టణంలోని గాంధిపేట, సుబ్బయ్యతోట, మద్దినగర్ ప్రాంతాలలో మరమట్టలు చేసినట్లు రికార్డులో చూపుతున్నదానిపుంను, రోడ్లను అయిన స్వయంగా పరిశీలించారు.

ఈవిచారణకు సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నని శ్రీ రాజశేఖర్ తెలిపారు.

తెలుగుదేశం కౌన్సిలర్లు చైర్మన్‌పై 29 అంశాల అవినీతి ఆరోపణలతో మున్సిపల్‌శాఖ మంత్రి శ్రీ వి. వి. మోహన్‌రెడ్డికి విన్నవించినఅనంతరం ఈదర్యాప్తు జరిగినట్లు తెలిసింది.

గత నెల 23న మున్సిపల్ కార్యాలయంపై విజిలెన్స్. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడిచేసి 11 ఫైళ్ళను,28 రిజిస్టర్‌లను స్వాధీనం చేసుకోవడం వలన ఆరోపణలకు సంబంధించి మరికొన్ని అంశాలను పరిశీలించడానికి శ్రీ రాజశేఖరన్‌కు అవకాశం లభించలేదని తెలిసింది. తనకు అవసరమైన పూర్తి సమాచారం కోసం ప్రభుత్వం ఆయా అధికారుల వద్ద నుండి తెప్పించుకొని పరిశీలించగలని శ్రీ రాజశేఖరన్ చెప్పినట్లు తెలిసింది. కాగా ఇదేవిషయమై అధికారులు పూర్తి స్థాయి విచారణ కొరకు త్వరలో చిలకలూరిపేటకు రానున్నట్లు తెలిసింది. (నవా)

హోంగార్డులకు ప్రశంస

గుంటూరు, ఏప్రిల్ 11 : మైనా యుద్ధం, రుపాలు, తదితర ప్రకృతి వైపరీత్యాలలో హోం గార్డులు అత్యంత త్యాగనిరతితో అందించిన సేవలు మరువరానివని జిల్లా కలెక్టర్ జన్నూర్ హుస్సేన్ అన్నారు.

గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో శనివారం రాత్రి వైభవోపేతంగా జరిగిన హోం గార్డుల సంస్థ పదిరోజుల పేరు కలకు కలెక్టర్ అధ్యక్షత వహించారు.

1963లో హోం గార్డుల సంస్థ స్వచ్ఛందంగా ఏర్పడిందని, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు తదితరులు అనాడు బచ్చికంగా సేవలందించారని, ఇప్పుడు హోం గార్డులు సోరీసులు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని కలెక్టర్ జన్నూర్ హుస్సేన్ అన్నారు.

తక్కువ వేతనాలతో పనిచేస్తున్న హోం గార్డులకు హోంగార్డు హోం స్థావరం కృషి చేయగలనని హామీ ఇచ్చారు.

ఈ సభలో డి. ఐ. జి. ఎస్. అర్. సుకుమార్ ప్రసంగిస్తూ హోంగార్డులు చేస్తున్న సేవలను ప్రస్తుతించారు.

ఈ సభలో కమాండర్ శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, ఎస్.పి. శ్రీ బల్విందర్‌సింగ్, శ్రీ జి. పీటర్‌పాల్, తదితరులు పాల్గొన్నారు. కుమారి సలిని బృందం స్వాగత నృత్యం చేశారు.

డి.ఐ.జి. సరీసుడి శ్రీమతి భానుమతి సుకుమార్ శ్రీదేవి నివేదనం, ఉత్తమ సేవలందించిన వారికి బహుమతులందించారు.

అంతకు ముందు పట్టణ వీధుల్లో కవాతు జరిపారు. (వి)

విశాఖ క్రికెట్‌లో కపిల్, గవాస్కర్

విశాఖపట్నం, ఏప్రిల్ 11 : ఒకవైపు విశాఖలోనూ, రాష్ట్రంలోనూ క్రికెట్‌రంగంలో పెరుగుతూవెళ్ళిన ప్రసిద్ధ క్రీడాకారుడు శ్రీ కపిలదేవ్ శ్రీధర్ వజోయార్థం విశాఖపట్నంలో ఏప్రిల్ 13న ఏర్పాటుచేసిన "బెనిఫిట్ క్రికెట్ మ్యాచ్"లో శ్రీ కపిల్‌దేవ్, శ్రీ సునీల్ గవాస్కర్‌లోపాటు భారతదేశంలో ప్రసిద్ధక్రికెట్ అటగాళ్ళంతా పాల్గొనున్నారు. ఒకటీముకి కపిల్, రెండవ టీముకి గవాస్కర్ నాయకత్వం వహిస్తారు. ఈవిషయాన్ని విశాఖ (అర్బన్ జిల్లా) పోలీస్ సూపరింటెండెంటు శ్రీ వి.కె. మహంతి తెలియచేశారు. పత్రికా విలేకర్లతో ప్రసంగిస్తూ, ఒకనాడు దేశానికి పేటుతెచ్చిన వృద్ధ క్రీడాకారులకి సహాయపడడం మన కర్తవ్యం అని అన్నారు.

ఈ "బెనిఫిట్ క్రికెట్‌మ్యాచ్"ద్వారా రూ 10 లక్షలు వసూలు చేయడానికి నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో రూ7లక్షల వరకు ఖర్చు అవుతుందని, శ్రీశ్రీధర్‌కి రూ 2లక్షలు, జిల్లా క్రికెట్ ఎసోసియేషన్‌కి రు 1లక్ష విరాళంగా ఈయడానికి నిర్వాహకులు నిర్ణయించారు. టిక్కెట్లధర (ఒక రోజు మ్యాచ్), బాల్కనీ రూ200లు, ఫైర్ మొదటి వరుస రూ. 125లు. రెండవ వరుస రూ. 100 లు, థైర్ మూడవ వరుస రూ. 75 లు, గేలరీ (కవర్డు) రూ 50 లు. గెలరీ(అన్‌కవర్డు) రు. 25 లు.

గవాస్కర్ టీమ్ సభ్యులు : వెంగ్‌సర్కార్, రవిశాస్త్రి, శ్రీకాంత్, మొహిందర్, అజరుద్దీన్, సిద్దూ, నరిందర్ హిర్వాని, మనిందర్‌సింగ్, మదన్‌లాల్, రోజర్ బిన్నీ, చేతన్ శర్మ, కిరన్‌మోరే.

కపిల్‌దేవ్ టీమ్ సభ్యులు : చంద్రకాంత్‌పండిట్, రాజన్, సందీప్‌శర్మ, అజయ్‌శర్మ, శివలాల్‌యాదవ్, రవ్వల్‌జిత్‌సింగ్, అబ్దుల్‌అజీమ్, ఎం.ఎస్.కుమార్, ఆర్. కృష్ణమోహన్, కె. వి. జి. కాంతరాజు, వి. శ్రీరాం.

మ్యాచ్ స్థానిక ఇందిరాగాంధి మునిసిపల్ స్టేడియంలో ఏప్రిల్ 13న జరుగుతుంది.

డెవిస్‌కప్ పోటీల్లో సెమీఫైనల్స్‌కు చేరిన యుగోస్లేవియా

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 11 : డేవిస్ కప్ ప్రపంచ పోటీల్లో యుగోస్లేవియా ఇటలీని 4-1 స్కోరుతో ఓడించి సెమీఫైనల్స్‌కు చేరింది.

క్వార్టర్‌ఫైనల్స్‌లో యుగోస్లేవియా. ఇటలీల మధ్య జరిగిన సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ స్నేహపూర్వకమైనది.

అంతకుముందు యుగోస్లేవియాకు చెందిన బ్రునోఒరేసర్, ఇటలీ అటగాడు ఫ్రాంక్‌స్కోకాన్‌సెలోట్టిని క్వార్టర్ ఫైనల్‌లో 3-1 స్కోరుతో ఓడించాడు.

రెండు సింగిల్ మ్యాచ్‌లలోను గార్ మెక్సీలో స్విట్జర్‌లాండ్‌ను ఓడించాడు.

నియెనార్‌డోంపల్లె క్లాడియోమెజ్జాద్రిని 6-3,2-6,5-7,6-4,6-3 స్కోరుతో ఓడించాడు. ఈవారాంతపు పోటీ నాలుగు గంటలపేపు అత్యంత ఉత్కంఠతలో జరిగింది.

అంతకుముందు అతని జట్టులోని జార్జియానోరోలాండ్ ప్లాడర్‌ను 4-6, 3-6, 6-4, 6-4 6-2 స్కోరుతో ఓడించాడు.

పత్రికా సంస్థల్లో జాతీయస్థాయి క్రీడలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 11 : వార్తా పత్రికలు, వార్తాసంస్థలలో పని చేసే సిబ్బంది మధ్య జాతీయ స్థాయిలో క్రీడల పోటీలు జరగాలని రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి అభిలషించారు.

జంటనగరాలలోని వార్తా పత్రికలు వార్తాసంస్థలు, ఆకాశవాణి, దూరదర్శన్‌లలో పని చేసే సిబ్బంది మధ్య "ఫ్రెండ్షిప్" పెంపొందించేందుకు క్రికెట్ పోటీలను గవర్నర్ సోమవారం లాల్ బహదూర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ 11 మంది 17 వరకు జరిగే ఈ క్రికెట్ పోటీలో 13 జట్లు పాల్గొంటున్నాయి. రమ్మీ అడ్డం పెసీ వారు ఈ పోటీలలోని విశేషాలను బహుమతులు అందజేస్తారు.

ఈ పోటీలకై ఏర్పాటైన వంటిన్ని గూర్చి గవర్నర్ ప్రస్తావిస్తూ, యిందుకు కార్యవర్గంగా ఒకసంఘం వుండాలన్నారు.

ఈ క్రీడలో పాల్గొంటున్న క్రీడాకారులకు గవర్నర్ అభినందనలు తెలిపారు.

రెడ్‌క్రాస్ సొసైటీ తరపున శ్రీమతి గీతారెడ్డి విజేతలకు 10 వేల రూపాయల బహుమతులను ప్రకటించారు.

ఫ్యాప్సిలిస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ వి. శేషగిరిరావు స్వాగతం చెప్పారు.

సేల్స్ మేనేజర్ శ్రీ షకీర్‌హుసేన్ వందనసమర్పణ చేశారు.

14న రాజీవ్ జపాన్ పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 : జపాన్ బయల్దేరుతున్నారు. ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పర్యటనలో ఈ 14న జపాన్ బయల్దేరి వెళ్తున్నారు.

ప్రాంతీయ భాషల్లో బోధన అవసరమే

రాజానగరం, ఏప్రిల్ 11 : విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్న ఈ రోజుల్లో అయా ప్రాంతీయ భాషల్లో విద్యా బోధన జరగడం మంచిదేనని ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

దివాన్ చెరువు గ్రామంలో చైతన్య భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, పాఠశాల ఉపాధ్యాయుల బృందం సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో శ్రీ వావిలాల మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. ఆంగ్లభాష బోధనవల్ల విద్యార్థులు తమ అనుమానాలను వ్యక్తీకరించలేకపోతున్నారని, పరీక్షల సమయంలో ఇటీవల పెచ్చుపెరిగిన అవకతవకల పట్ల అయన ఆందోళన వ్యక్తపరిచారు.

సమావేశానికి స్థానిక మాజీ శాసన సభ్యుడు శ్రీ వర్రె పద్మరాజు అధ్యక్షత వహించారు. శ్రీ రామపులు, శ్రీ రెడ్డి, శ్రీ సి.వి.వి.అర్.కె. శర్మ ప్రసంగించారు.

చిలకలూరిపేట మండల ఉపాధ్యాయ సమావేశం

చిలకలూరిపేటఏప్రిల్ 11 : నాదెండ్ల మండలంలోని ప్రాథమిక పాఠశాలలో తెలుగు పండిట్‌గా పనిచేస్తున్న ఒక మహిళ అదే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ నాగేశ్వరరావు తన విధి నిర్వహణకు అటంకం కలిగిస్తున్నారని కరపత్రాలు వేయటమే కాక, నరసరావుపేట ఆర్.డి.వో. కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేయటం గర్హనీయమని. ఆమెపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిలకలూరిపేట మండల శాఖ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.

స్థానిక ఆర్.వి.యస్. హైస్కూలులో జరిగిన సర్వసభ్య సమావేశంలో మరికొన్ని తీర్మానాలను ఆమోదించారు.

సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీ డి. హనుమంతరావు, ఉపాధ్యాయ నాయకులు శ్రీ యస్. వహీద్, శ్రీ పై. జయరావులు ప్రసంగించారు. అనంతరం నూతన కార్యవర్గం అధ్యక్షులుగా శ్రీ కె.జాషువా, ఉపాధ్యక్షులుగా శ్రీ పి. హనుమంతరావులను ఎన్నుకొన్నారు.

బొప్పూడిలో నాటికల పోటీ

చిలకలూరిపేట, ఏప్రిల్ 11 : చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలోని సాంస్కృతికసంస్థ "శాంతి నికేతన్" ఆధ్వర్యంలో జూన్ మొదటి వారంలో అఖిల భారత స్థాయి నాటికల పోటీలను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు శ్రీ ఆరెకట్ల శివరాం తెలిపారు.

ఉత్తమ ప్రదర్శనకు ఎంపికైన నాటికకు రు. 2 వేలు, ద్వితీయ ప్రదర్శనకు రు. 1500, ప్రదర్శనకు ఎంపిక చేసిన ప్రతి నాటికకు రు. 500 నగదు, ఉత్తమ నటులకి శాశ్వత మెమెంటోలు అందజేస్తారు.

పోటీలో పాల్గొనదలచిన వారు ఈ నెల 25లోగా అడ్రస్సు శివరాం, అధ్యక్షులు, శాంతి నికేతన్, బొప్పూడి, చిలకలూరిపేట మండలం, గుంటూరు జిల్లా అనే చిరునామాను సంప్రదించాలని ఆయన కోరారు. (నవా)

ఎగ్జిబిషన్

విజయవాడ-ఏప్రిల్ 15 వరకు

ప్రదర్శనకు వచ్చిన వారికి ఉచితంగా కొడుకే మీ వంటింటికోసం. మన్నికైన ఇనుపతో నిండిన ఇనిరేస్టమెంటు. ఆయుర్వేద మందుల రుచులకి కూడా బాగా తీసుకొని వస్తుంది.

లక్ష్మీ ఏజన్సీస్

స్టాల్ నెం: 707, 708

ప్రదర